
నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 289 • పేజీలు : 12 • గురువారం 11 జూలై 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati




## ఎపిలో 70 వేల కోట్ల పెట్టుబడులు

◆ బీపీసీఎల్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ

◆ ఎపిలో పెట్టుబడులకు విన్‌ఫాస్ట్ కంపెనీ ఆసక్తి

అమరావతి,జూలై 10 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు వియత్నాంకు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ విన్ ఫాస్ట్ ఆసక్తి చూపిస్తోంది. ఆ కంపెనీ ప్రతినిధి బృందం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. విన్ ఫాస్ట్ సీఈవో ఫామ్ మిగతా 7లో

## మోదీతో చర్చలు చారిత్రాత్మకం



**నరేంద్ర మోదీ పర్యటన ఓ 'గేమ్ ఛేంజర్' : రష్యా**

న్యూఢిల్లీ, జూలై 10 : భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల మాస్కో పర్యటన, పుతిన్‌తో జరిగిన చర్చలు చరిత్రాత్మకమని రష్యా పేర్కొంది. ఈ మిగతా 7లో



## ఎపి అన్నివిధాల దివాళ..!

◆ అప్పులు, ఆదాయాలపై అధికారులతో ఆరా..

◆ మొత్తం రూ.14 లక్షలు కోట్ల అప్పులు ఉండొచ్చని అంచనా..

◆ శ్వేతపత్రం విడుదలకు సిఎం కసరత్తు

◆ ఓటాన్ అకౌంట్ ద్వారా గట్టెక్కేందుకు యత్నం

◆ తాత్కాలిక బడ్జెట్ కోసం ఈ సమావేశాల్లో ఆర్డినెన్స్ తీసుకొచ్చే అవకాశం

◆ ఈ నెల 22వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

◆ రాష్ట్రానికి వస్తున్న ఆదాయాలు.. కేంద్రం నుంచి రాబట్టాల్సిన నిధులపై చంద్రబాబు ఫోకస్

◆ పెండింగ్ బిల్లులు ఎంత ఉన్నాయనే అంశంపైనా సీఎం చర్చ

**ఆర్థిక శాఖపై సీఎం చంద్రబాబు నాయుడు దృష్టి**

అమరావతి,జూలై 10 (ఆంధ్రపత్రిక): ఆర్థిక శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. ఈ క్రమంలోనే ఆర్థిక శాఖపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చించారు. రాష్ట్రానికి ఉన్న అప్పుల లెక్కలపై చంద్రబాబు ఆరా తీశారు. ఇప్పటికి అన్ని రకాల అప్పులు కలిపి మొత్తంగా రూ.14 లక్షలు కోట్లు ఉండొచ్చని ఆర్థిక శాఖ అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. కాగా పెండింగ్ బిల్లులు ఎంత మొత్తంలో ఉన్నాయనే అంశంపై చంద్రబాబు సమీక్షించనున్నారు. పెండింగ్ బిల్లుల వివరాలు కోరుతూ ఇప్పటికే మిగతా 7లో

## విడాకులు ఇచ్చినా భరణం ఇవ్వాల్సిందే

- ముస్లిం మహిళ కేసులో సుప్రీం కీలక తీర్పు



న్యూఢిల్లీ, జూలై 10 : ముస్లిం మహిళలకు భరణం ఇచ్చే విషయంలో బుధవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. విడాకుల తర్వాత వారు కూడా భరణానికి అర్హులని స్పష్టం చేసింది. 125 సీఆర్‌పీసీ ప్రకారం విడాకులు తీసుకున్న తన భార్యకు భరణం చెల్లించాలంటూ ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ ఓ ముస్లిం మిగతా 7లో

## బిజెపి నేతలెక్కడ..?

- ఇవేనా స్మార్ట్ సిటీలు..

అఖిలేష్ యాదవ్ సెటైర్లు



లక్నో,జూలై 10 : కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై సమాజ్‌వాద్ పార్టీ చీఫ్, ఎంపీ అఖిలేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. యూపీలోని పలు పట్టణాలను స్మార్ట్ సిటీలు చేస్తామని బీజేపీ నేతలు గొప్పగా చెప్పుకున్నారు. కానీ, అవే మిగతా 7లో

## కేజ్రీవాల్‌కు దక్కని ఊరట..

- కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా



న్యూఢిల్లీ, జూలై 10 : ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. మద్యం పాలసీ కుంభకోణం కేసులో కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఢిల్లీ హైకోర్టు బుధవారం మిగతా 7లో

## కరువా ఉగ్రదాడి..

◆ 2 గంటలు..5189 రౌండ్ల కాల్పులు..

◆ సైన్యం ప్రతిఘటనతో ఉగ్రవాదులు పరార్!



న్యూఢిల్లీ, జూలై 10 : జమ్మూ-కశ్మీర్లో సైనిక వాహనంపై ఉగ్రవాదులు మెరుపుదాడికి పాల్పడిన ఘటనలో బదుగురు జవాన్లు అమరులైన సంగతి తెలిసిందే. అయితే, మిగతా 7లో

## ఆగస్టు 15 నాటికి మోరంపూడి ఫ్లైఓవర్ పూర్తి

- నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపి పురందేశ్వరి
- వంతెన నిర్మాణంపై మార్గాని భరత్ అబద్ధపు ప్రచారం..



రాజమండ్రి,జూలై 10 (ఆంధ్రపత్రిక): తూర్పు గోదావరి జిల్లా మోరంపూడి ఫ్లైవోవర్ వంతెన నిర్మాణ పనులను ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, మాజీ ఎంపీ మాగంటి మురళీమోహన్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు బుధవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా మిగతా 7లో

## అండగా ఉంటాం..

◆ దయనీయంగా ఎపి మత్స్యశాఖ..

◆ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి



విజయనగరం,జూలై 10 (ఆంధ్రపత్రిక): మత్స్యశాఖ దుస్థితి చూస్తే చాలా బాధగా అనిపించిందని వ్యవసాయశాఖ మంత్రి మిగతా 7లో

## పోలవరం ప్రాజెక్టుకు భారీగా వరద



- గోదావరిలో పెరుగుతున్న వరద ప్రవాహం
- ఇప్పటి వరకూ 2.4060 టీఎంసీల నీరు విడుదల

అమరావతి, జూలై 10 (ఆంధ్రపత్రిక): ఏపీ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టులోకి వరద ఉధృతి పెరుగుతోంది. గోదా వరిలో వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు వద్దకు భారీగా నీరు వచ్చి చేరుతోంది. స్పిల్ వేపైకి భారీగా నీరు వస్తుండటంతో మిగతా 7లో

## ఆహార సరఫరాకు టెండర్లు..!

◆ అన్న క్యాంటీన్ల ప్రారంభానికి ముహూర్తం ఖరారు..

◆ ఆగస్టు 15న 183 క్యాంటీన్లను తెరిచే అవకాశం

◆ 22 లోగా టెండర్లు దాఖలు చేయాల్సి ఉంటుంది..

◆ అధికారికంగా ఉత్తర్వులు ఇవ్వబోతున్న కూటమి సర్కార్

◆ నెలాఖరులోకా 'అన్న క్యాంటీన్లు' కాంట్రాక్టులకు అప్పగింత



అమరావతి, జూలై 10 (ఆంధ్రపత్రిక): ఏపీలో పేదలకు నామమాత్రపు ధరకు మూడు పూటలా కడుపు నింపేందుకు అన్న క్యాంటీన్లు సిద్ధమవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో మూతపడ్డ అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించేందుకు కూటమి సర్కార్ శరవేగంగా ఏర్పాట్లు మిగతా 7లో

## సమగ్ర విచారణ జరపాలి



◆ ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో గంజాయి కలకలం

◆ సమస్యను పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తు కాపాడతాం..

◆ మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం

అమరావతి,జూలై 10 (ఆంధ్రపత్రిక): ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో గంజాయి కలకలంపై మంత్రి లోకేశ్ ఆగ్రహం మిగతా 7లో

## ఎన్టీఆర్ హయాంలో సాగునీటికి అత్యంత ప్రాధాన్యం



◆ జగన్ హయాంలో నీటిపారుదల శాఖ 20 ఏళ్లు వెనక్కి..

◆ వ్యవసాయం,రైతులను కాపాడుకోవడం మా ప్రభుత్వ లక్ష్యం

◆ ప్రకాశం బ్యారేజ్ నుంచి కృష్ణా పశ్చిమడెల్టాకు సాగునీరు విడుదల

◆ చింతలపూడి ప్రాజెక్టును వైకాపా నాయకులు వల్ల నిర్లక్ష్యం

◆ వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంతో పులిచింతల ఎండిపోయింది..

◆ ఎపి నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి, జూలై 10 (ఆంధ్రపత్రిక): వ్యవసాయం, రైతులను కాపాడుకోవడం తమ ప్రభుత్వ లక్ష్యమని ఏపీ మంత్రి నిమ్మల రామానా యుడు తెలిపారు. బుధవారం ఆయన ప్రకాశం బ్యారేజ్ నుంచి కృష్ణా పశ్చిమ డెల్టాకు సాగు, తాగునీటిని విడుదల చేశారు. గుంటూరు జిల్లా మిగతా 7లో



## కొత్త పాలకమండళ్లను నియమిస్తాం

◆ త్వరలోనే సీఎం చంద్రబాబు దేవాదాయశాఖపై సమీక్ష

◆ హిందూ ధర్మంలో ప్రతి ఒక్కరినీ గౌరవించడం మన సంప్రదాయం

◆ ఆలయాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం తగిన చర్యలు

◆ దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి

అమరావతి, జూలై 10 (ఆంధ్రపత్రిక): రాష్ట్రంలోని ఎనిమిది ప్రధాన దేవాలయాల్లో సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఇతర మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# భారత్ -రష్యా బంధాలు

భారత ప్రధాని నరేంద్రమోదీ తాజా రష్యా పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. సార్వత్రిక ఎన్నికలు ముగిసి, విజయం సాధించి, అధికారం చేపట్టాక చేపట్టిన విదేశీ పర్యటనలలో రష్యా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆ దేశ అధ్యక్షుడుగా పుతిన్‌ను రష్యా ప్రజలు ఇటీవలే మరోమారు ఎంపిక చేసుకున్నారు. కొన్ని దశాబ్దాల నుంచి పుతిన్ ఆ దేశంలో తిరుగులేని నాయకుడుగా విరాజిల్లుతున్నారు.గత పదేళ్లుగా భారత ప్రధాని నరేంద్రమోదీ కూడా ఎదురులేని నాయకుడుగా విహరిస్తున్నారు.ఇద్దరూ నియంతృత్వ ధోరణులతో నడుస్తారనే విమర్శలు కొందరి నుంచి వస్తున్నా,ప్రజాభిమానాన్ని చూరగొనడంలో, జాతీయ భావాలను రగిలించడంలో ఇద్దరూ ప్రభావశీలురుగా పేరు తెచ్చుకున్నారు. భారత్ – అమెరికా మధ్య బంధాలు మరింత బలపడుతున్న నేపథ్యంలో, భారత్–చైనా సంబంధాలు తగ్గుముఖం పడుతున్న తరుణంలో, రష్యా–భారత్ బంధాలు మరింత గట్టిపడడం ఆశావహ పరిణామం. ఇరుదేశాల బంధాలు ఈనాటివి కావు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కాలం నుంచి ఆరోగ్యకరమైన అనుబంధం కొనసాగుతూనే వుంది. పుతిన్ వ్యవహారశైలి వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు వస్తున్నాయి,మళ్ళీ సమసిపోతున్నాయి. ప్రపంచ దేశాల పయనాన్ని,అవసరాలను దృష్టిలో పెట్టుకుంటే రష్యా–భారత్ మధ్య బంధాలు దెబ్బతినకుండా ఉండడం ముఖ్యం. ఇంకోపక్క చైనాతో రష్యా అంటకాగుతోంది.అలా తన వైపు తిప్పుకొనే వల చైనా ఎప్పుడో వేసింది. ముఖ్యంగా చైనా,రష్యా,పాకిస్తాన్ మధ్య అవకాశవాద, ఆర్థిక అనుబంధాలు పెరుగుతూనే వున్నాయి. ఆ మూడు దేశాలకు అమెరికాతో దూరం పెరుగుతూనే వుంది. ఈ క్రమంలో భారత్ విదేశాంగ విధానం వివేకంగానే సాగుతోంది. "రష్యాతో భారత్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ, భారత్‌తో తమ వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతుంది" అని అమెరికా తాజాగా ప్రకటించింది. ఆ దేశానికి భారత్ తో వున్న అవసరాల దృష్ట్యా వేరు వ్యాఖ్య చేసే అవకాశం లేదు. అట్లే భారత్‌కు కూడా అమెరికాతో చాలా అవసరాలు వున్నాయి. అమెరికా–చైనా శతృత్వం,చైనా –రష్యా మిత్రత్వం మనసులో పెట్టుకొని రష్యాతో భారత్ సరియైన అడుగులే వేస్తోంది. ఉక్రెయిన్–రష్యా మధ్య యుద్ధ వాతావరణం సమసిపోలేదు, ఉక్రెయిన్ ఇంకా సంక్షోభంలోనే వుంది. ఇటువంటి సందర్భంలో భారత ప్రధాని మాస్కోను సందర్శించడాన్ని ప్రపంచం ఆసక్తిగానే చూస్తోంది. తనకు ఎటువంటి అభ్యంతరం లేదని పైకి అమెరికా చెబుతున్నప్పటికీ భారత్–రష్యా బంధాల పట్ల లోలోపల ఆందోళన చెందుతోంది. శాంతి కాముకమైన దేశంగా పేరుతెచ్చుకున్న భారత్ పట్ల అమెరికాకు ప్రత్యేక గౌరవం కూడా వుంది.ఇది ఇలా ఉంచగా, నరేంద్రమోదీ రెండు రోజుల మాస్కో పర్యటన పట్ల రష్యా చాలా సంతోషంగా వుంది. దీనిని 'గేమ్ ఛేంజర్ 'అభివర్ణిస్తోంది. పుతిన్ – మోదీ మధ్య జరిగిన చర్చలు చరిత్రాత్మకమని రష్యా ప్రకటించింది. రష్యా సైన్యంలో వున్న భారతీయులను వెనక్కు రప్పించడంతో పాటు పలు కీలకమైన అంశాలపై రెండు దేశాలు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ద్వైపాక్షిక బంధాలలో వాణిజ్య బంధం కూడా ముఖ్యమైనది. రెండు దేశాల మధ్య వాణిజ్యం మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్థానిక కరెన్సీలో చెల్లింపులుపై కూడా రెండు దేశాలు ఒక అవగాహనకు వచ్చినట్లు భావించాలి. రక్షణ పరంగా మనం బలోపేతమై స్వయంసమృద్ధి సాధించేంత వరకూ మనం ఆధారపడాల్సిన దేశాలలో రష్యా ప్రధానమైనది. వాణిజ్యంతో పాటు భద్రత, వ్యవసాయం, సాంకేతికత మొదలైన రంగాల్లో కూడా రెండు దేశాల మధ్య పరస్పర సహకారం మరింత పెరగాలి. రష్యా అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ అఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్ 'ను భారత ప్రధాని నరేంద్రమోదీకి అందించడం నూటికి నూరు శాతం మనదేశానికి దక్కిన ఘన గౌరవం. ఈ అవార్డును అందుకున్న తొలి భారతీయ అగ్రనేత నరేంద్రమోదీ కావడం విశేషం.మోదీ వ్యవహారశైలి మిగిలిన ప్రధానమంత్రుల కంటే భిన్నంగా వుంటుంది. విదేశాలకు వెళ్ళినప్పుడు ఆ దేశాధినేతలను పేరుతో సంబోధించడంతో పాటు ఆలింగనం చేసుకుంటూ ఆశ్చర్యపరుస్తూ వుంటారు. రష్యా పర్యటనలో మోదీ, పుతిన్ ఒకరినొకరు ఆలింగనం చేసుకోవడం అమెరికాకు ఎలా ఉన్నప్పటికీ, ఉక్రెయిన్ మండిపడుతోంది. రష్యాలో మోదీ పర్యటిస్తున్న సమయంలోనే ఉక్రెయిన్ పై రష్యా క్షిపణుల వర్షం కురిపించింది. దేశాల ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాన్ని నరేంద్రమోదీ గట్టిగా మద్దతు తెలిపినప్పటికీ, యుద్ధంతో కాక దౌత్యంతో శాంతిని స్థాపించాలని ప్రకటించినప్పటికీ, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ శాంతి ప్రయత్నాల పట్ల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రష్యా, భారత్ భేటీ పట్ల అసంతృప్తి పడుతున్నారు.మిగిలిన దేశాలతో సంబంధాలు ఎలా ఉన్నప్పటికీ, ఉండనున్నప్పటికీ భారత్ – రష్యా బంధాలు పదిలంగా ఉండడం, బలోపేతం కావడం చారిత్రక అవసరం.

(ఆధ్యాత్మిక చింతన)

## కష్టే ఫలి అన్నదే ఆదర్శ సూత్రం!



సోమరితనం మనిషిని మరింత నాశనం చేస్తుంది. ఎదుటి వారిని చూసి ఏడవడం కాదు. ఆ విధంగా పైకి ఎదగడానికి కష్టపడి పని చేయాలి. అటువంటి ఆలోచన మనసులో బలంగా ఉండాలి. మంచి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. అంతే తప్ప కష్టపడడానికి సిగ్గుపడితే జీవితం నాశనం అవుతుంది. సోమరితనం మనిషిని మరింత చెడ్డ వ్యక్తిగా మారుస్తుంది. జీవితంలొ గొప్ప వ్యక్తిగా ఎదగడానికి కృషి చేయాలి. అలాగే సంతోషంగా ఉండేవాడిలో కక్షలు, కార్పణ్యాలు కనిపించవు. ఇతర ఏ పట్టింపులూ ఉండవు. డబ్బుతో అధికారంతో ప్రమేయం ఉండదు. నిజానికి వారికి శత్రువులే ఉండరు. కొందరు ఎన్ని కష్టాలనైనా అవలీలగా భరిస్తారు. అనారోగ్యం సంసార బాధ్యతలు ఒంటరితనం లాంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూనే ఉల్లాసంగా కనిపిస్తారు. మంచి అలవాట్లు జీవనశైలి సైతం సంతోషాన్నిస్తాయి. భూటాన్ రాజ్యం ధనిక దేశం కాదు. కానీ, అక్కడి ప్రజలు ఎప్పుడూ ఆనందంగా ఉంటారట. చాలావరకు వారంతా వజ్రయాన బౌద్ధులు. తొలి శతాబ్దంలో భారతదేశం నుంచి భూటాన్ వెళ్ళిన బౌద్ధ సన్యాసి పద్మసంభవుడు వారికి గురువు. ఆనందంగా జీవించడంలో దైవత్వం ఇమిడి ఉందని ఆయన చెప్పిన సూత్రాన్ని అక్కడి ప్రజలు ఇప్పటికీ నమ్ముతారు. అలాంటి జీవన విధానాలనే పాటిస్తారు. ఆనంద స్థితిని అందుకోవడం కష్టతరం కాదని బుద్ధుడి తొలి శిష్యుల్లో ఒకడైన ఆనందుడు రాసిన దమ్మమార్గం చెబుతోంది. ఆనందం అంతరాంతరాళాల్లోంచి ఉబికి వచ్చేది. అనుభవానికి మరే ఇతర లౌకిక ఊరటకు సంబంధం లేదు. అదొక మధురానుభూతి.

# సినిమాలలో వాడుకభాష ప్రవేశపెట్టిన సముద్రాల రాఘవాచార్య



"కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్" అన్న పాట తెలుగుభాష తెలిసిన వారందర్నీ ఆనందపరుస్తుంది.1953లో విడుదలైన 'దేవదాసు' చిత్రంలోని ఆ పాట ఇప్పటికీ శ్రోతల్ని ఆనందంలో ముంచుతూ ఉంటుంది.'లవకుశ' చిత్రంలోని "వినుడు వినుడు రామాయణ గాథ, వినుడీ మనసారా" అనే చిన్నపాట రామాయణం ఔన్నత్యంను వివరిస్తుంది. నర్తనశాల లోని "జననీ, శివకామినీ – జయ శుభ కారిణీ" అనే భక్తిగీతం పరవశుల్ని చేస్తుంది. ఇలా సాంఘిక, పౌరాణిక గీతాలు రాయాలంటే ఎంతో పాండిత్యం, ప్రతిభ వుండి తీరాలి. అలాంటివి సమకూర్చుకున్న సాహిత్య ప్రతిభాశాలి సముద్రాల. పాటలు రాయటానికే సముద్రాల పరిమిత మయ్యారనుకుంటే పొరపాటే. సంస్కృత సమాస భరితమైన డైలాగులు రాయటంలో కూడా ఆయన దిట్ట. 'శ్రీ కృష్ణ పాండవీయం' చిత్రంలో సుయోధన పాత్రధారి నందమూరి తారక రామారావు నోటి నుంచి వెలువడిన "దిగ్దిశాంత విశ్రాంత యశోరాజితమై, నవఖండ భూమండల పరివ్యాప్తమై, దశాక్షౌహిణీ సేనవాహినీ పరిరహితమై, శాత్రవ భయంకరమైన, ఈ కురు మహా సామ్రాజ్యమును శాశించు రారాజును నేను" డైలాగులు కూడా సముద్రాల రాసినవే! 1902 జూలై 9న సముద్రాల రాఘవాచార్య జన్మించారు. గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా పెదపులివర్రు వీరి జన్మస్థలం. తల్లి లక్ష్మీ తాయారు, తండ్రి శేషాచార్యులు. ప్రాథమిక చదువు పెదపులివర్రులో ముగిసింది. ప్రాథమికోన్నత విద్య రేపల్లెలో కొనసాగింది. హైస్కూలు విద్యార్థిగా కొనసాగే రోజుల్లో సముద్రాల కవిత్వం చెప్పటం ప్రారంభించారు. పండిత వంశంలో జన్మించటం అందుకు మూలం వీరి తాత. తండ్రి కూడా పండితులే ! ఇంకో విషయం వీరి తనయుడు కూడా పండింతుడే. మంచి రచయిత కూడా. కొడుకు పేరు రామానుజా చారి. తాత, తండ్రి, తను, తన తనయుడు ఇలా నాల్గు తరాలు పండితులుగా కొనసాగిన వంశవృక్షం సముద్రాల వారిది. తండ్రిని సీనియర్ సముద్రాల అని, తనయుణ్ణి జూనియర్ సముద్రాలని పిలవటం చిత్రసీమలో అలవాటయిపోయింది. జూనియర్ సముద్రాల కూడా తండ్రి బాటలో నడిచి, సినీ రచయితగా స్థిరపడిపోయారు. 'మాయా లోకం' అనే చిత్రానికి పాటలు రాయటంతో జూనియర్ సినీ రచనా ప్రక్రియ మొదలైంది. తెలుగులో ముందుండటానికి వంశీకులు కారణం కావచ్చు. ఇంగ్లీషు సబ్జెక్టులో కూడా సముద్రాల ఫస్టు మార్కులు సంపాయించుకొనేవారు. అందువల్ల ఉపాధ్యాయులంతా అతన్ని అభిమానించేవారు. ఆ అభిమానం వారికి మరో బాధ్యతను అప్పగించింది. పాఠశాలలోని వ్యాయామసంఘం కార్యదర్శిగా నియమించారు ఉపాధ్యాయులు. నిజం చెప్పాలంటే సముద్రాలకు ఆటల పట్ల ఆసక్తి లేదు. అసలు క్రీడాస్థలంలో అడుగు కూడా పెట్టలేదు. విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచి, వారిని సన్మార్గంలో నడిపిస్తాడనే సదుద్దేశ్యంతో ఉపాధ్యాయ వర్గం సముద్రాలకు ఆ పదవి కట్టబెట్టారు. యస్.యస్.యల్.సి.తో సముద్రాల చదువు ముగిసింది. వారిది పండిత గృహం కావటం వల్ల ఇంటిలోనే తెలుగు, సంస్కృతం గ్రంథాలుండేవి. విద్యార్థి దశలోనే వాటిని క్షుణ్ణంగా చదవటంతో, చదువు ముగిసిన అనంతరం పుస్తకపఠనం పట్ల ఆసక్తి పెరిగింది. అందుబాటులో వున్న గ్రంథాలయాలన్నింటికీ వెళ్ళి, అక్కడి పుస్తకాలు చదవటం దినచర్యగా మారింది. ఆ దశలో గుంటూరు జిల్లా గ్రంథాలయంలో కూడా వెళ్ళటం ప్రారంభించారు. ఆ గ్రంథాలయంలోని పుస్తకాలన్నింటినీ బట్టీపట్టారు. ఆయన చదవని గ్రంథం కాని, పఠించని పురాణం గాని, కంఠస్థం చేయని కావ్యం గాని లేవు. అందుకే ఆయనే ఒక గ్రంథాలయంగా, ఆయనే ఒక నిఘంటువుగా కీర్తింపబడ్డారు. సాంఘిక, జానపద, చారిత్రాత్మక, పౌరాణిక ఇతివృత్తాలన్నీ ఆయన కలంకు దాసోహమనటానికి ముఖ్యకారణం ఆ రోజుల్లో ఆయన కొనసాగించిన పుస్తక పఠనమే. సముద్రాల ఖాళీగా ఉండే రోజుల్లో తెనాలిలోని ఒక స్టేషనరీ షాపు యజమానితో పరిచయం ఏర్పడింది. ఆ షాపులో సాహితీ సమావేశాలు తరచుగా జరుగుతుండేవి. సముద్రాల వాటిలో పాల్గొంటుండేవారు. షాపు యజమాని వ్యాపారం కన్నా, సాహిత్య సమావేశాలకు ఎక్కువ ప్రాధాన్యత నివ్వటంతో నష్టం వచ్చి మూతపడింది. అటు తర్వాత ఆయనే విజయవాడ వచ్చి 1924లో "ఫ్రెండ్స్ అండ్ కో" సంస్థను స్థాపించాడు. ఆయన పేరు గూడవల్లి రామబ్రహ్మం. వారి పరిచయం పాత్రికేయుల వైపు సముద్రాలను నడిపించింది. విజయవాడ నుంచి వెలువడే ప్రజామిత్రలో కొంతకాలం పనిచేశారు. కొన్ని కారణాల వల్ల అది మూతపడింది. తర్వాత ఇద్దరూ మద్రాసుకు మకాం మార్చారు. విజయవాడలో మూతపడిన ప్రజామిత్రను రాజకీయ వారపత్రికగా మార్చారు. బి.యన్.కె. ప్రెస్లో ముద్రించేవారు. ఆ ప్రెస్ యజమాని బి. నాగిరెడ్డితో పరిచయం పెరిగింది. ఆ పరిచయం రాఘవాభార్యను సినీరంగంలో ప్రవేశింపచేసి 'కనకతార' చిత్రానికి పద్యాలు, పాటలు, మాటలు రాసే అవకాశం సముద్రాలకు కల్పించింది. ఆయన రచన చేసిన మొదటి చిత్రమే ప్రజాభిమానం చూరగొనటంతో సముద్రాలకు మంచి గుర్తింపు వచ్చింది. అటు తర్వాత రోహిణీ సంస్థ నిర్మించిన 'గృహలక్ష్మి' చిత్రానికి రచన చేశారు సముద్రాల. ఈ చిత్ర రచనలో సముద్రాల చూపించిన నైపుణ్యం బి.యన్. రెడ్డికి బాగా నచ్చింది.వాహినీ సంస్థలో చేరి 'వందేమాతరం, సుమంగళి, దేవత, పోతన, వేమన, స్వర్గసీమ' చిత్రాలకు సముద్రాల రచనలు చేశారు. 1950లో కొందరు మిత్రులతో కలిసి వినోద ఫిక్చర్స్ స్థాపించారు.'స్త్రీ సాహసం, శాంతి, దేవదాసు' చిత్రాలకు రచనతో పాటు నిర్మాణ భాగస్తునిగా కొనసాగారు."త్యాగయ్య, బాలరాజు, విప్రనారాయణ, పాండవ వనవాసం, నర్తనశాల, వీరాభిమన్యు, శ్రీకృష్ణ పాండవీయం, శ్రీరామపట్టాభిషేకం, సతీ సుమతి" లాంటివి ఆణిముత్యాలనవచ్చు. సముద్రాలు కేవలం రచయితగానే సరిపెట్టుకోలేదు. అశ్వరాజ్ ప్రొడక్షన్స్ నిర్మించిన 'వినాయక చవితి' ఘంటసాల నిర్మించిన 'భక్త రఘునాథ్, బభృవాహన' చిత్రాలకు దర్శకత్వం కూడా వహించారు. సముద్రాల రచనలు చేసిన చిత్రాలు వందల సంఖ్యలో వుండటమే వారి రచనా వ్యాసంగంలోని ప్రతిభకు ప్రత్యక్ష తార్కాణం. ఇతివృత్తం సాంఘికం కావచ్చు, జానపదం కావచ్చు, చారిత్రాత్మకం కావచ్చు, పౌరాణికం కావచ్చు అందుకనువైన భాషను ఉపయోగించటంలో సముద్రాల సిద్ధహస్తులు. ఇంకో విషయం కూడా ఇక్కడ చెప్పుకోవాలి. పలురకాల పాత్రలుంటాయి. క్రోధం, ఆవేశం, ఉక్రోషం, హాస్యం, లాలిత్యం, జాలి, దయ వ్యక్తం చేసే పాత్రలకు తన కలం ద్వారా సంభాషణలు విడుదల చేసి, ఆ రసాలను ప్రజలకు అందించిన ఘనుడు సముద్రాల. ప్రత్యేకంగా చెప్పుకోవలసిన విషయం ఒకటుంది. పౌరాణిక చిత్రాల్లోనే కాదు, ఆనాటి సాంఘిక చిత్రాల్లో కూడా గ్రాంథిక భాషలోనే వుండటం గమనార్హం. ఆనవాయితీగా వస్తున్న విధానం కూడా దానికి స్వస్తి చెప్పారు సముద్రాల. పౌరాణిక చిత్రాల్లో కూడా వాడుక భాషను ప్రవేశపెట్టిన ఘనుడు సముద్రాల. ఆయన మధ్యలో ఈ పద్ధతి ప్రారంభించలేదు. మొదటి చిత్రం కనకతార నుంచి కూడా వాడుకభాషనే ఉపయోగించి, కొన్ని విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. అయినా లెక్కచేయకుండా వాడుకభాషనే ఉపయోగించటం కొనసాగించారు. విమర్శలు చేసినవారికి సమాధానంగా "కూర్చుండుడు–దయసేయుడు" అని రాయటం కన్నా వాడుకభాషలో "కూర్చొనండి, దయచేయండి" అని రాయటం వల్ల ఉచ్చరించే వారికే కాదు, వినేవారికి కూడా వినసొంపుగా ఉంటుందని నిర్మాతలకు వివరించి చెప్పి, అలాగే రచనలు కొనసాగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. సినిమాల్లో వాడుకభాష ప్రవేశపెట్టిన గొప్ప భాషాభిమాని సముద్రాల రాఘవాచారి. చివరి చిత్రం యన్.టి.ఆర్ దర్శకత్వం వహించిన 'శ్రీరామ పట్టాభిషేకం'. 1968 మార్చి 16న సీనియర్ సముద్రాల స్వర్గస్తులయ్యారు. – దాసరి ఆళ్వారస్వామి

# పాత తరం మహా నటుడు సిఎస్ఆర్

**జూలై 11 అభినవ శకుని జయంతి**

సి.ఎస్.ఆర్‌గా సుపరిచితులై, సి.ఎస్.ఆర్ అంజనేయులు అని పిలువబడే చిలకాలపుడి సీతా రామ అంజనేయులు ఒక ప్రసిద్ధ పాత తరం తెలుగు థియేటర్ రంగస్థల, సినిమాల నటుడు. రంగస్థల నాటక రచనలు మరియు పౌరాణిక పాత్రలను పోషించడం ద్వారా ఆయన బాగా పేరు పొందిన ఆ నాటి ప్రసిద్ధ కళాకారులలో ఒకడు. అనేక రంగస్థల నాటకాల్లో నటించాడు. 175 కి పైగా సినిమాల్లో ప్రధాన పాత్రలు మరియు పౌరాణిక పాత్రలను పోషించాడు. ఆయన ఆనాటి ప్రధాన నటులలో ఒకరు. ఎన్.టి.ఆర్ మరియు ఎ.ఎన్.ఆర్ వంటి నటుల ప్రవేశానికి ముందు, 1930ల చివరలో అంజనేయులు ఒక ప్రధాన నటుడు. సి.ఎస్.ఆర్‌గా ప్రసిద్ది చెందిన చిలకాలపుడి సీతారామ అంజనేయులు (11 జూలై 1907–8 అక్టోబర్ 1963) 1907 జూలై 11 న ఆంధ్రప్రదేశ్ లోని మచిలిపట్నం సమీపంలోని చిలకాలపుడి వద్ద తెలుగు ఆయన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. తండ్రి లక్ష్మీ నరసింహ మూర్తి రెవెన్యూ విభాగంలో పని చేసేవాడు. గుంటూరు జిల్లా పొన్నూరులో పాఠశాల చివరి అధ్యయనాల తరువాత, ఆయన కొంతకాలం సహకార పర్యవేక్షకుడిగా పనిచేశాడు. తదుపరి చదువులకు బదులుగా, నాటక రంగంలోకి ప్రవేశించడానికి ఎంచు కున్నాడు. బాల్యం నుండే నాటకం పట్ల ఆయనకు ఆసక్తి మెండుగా ఉండేది. చాలా తక్కువ వ్యవధిలో, నటన మరియు నాటక రంగంలో అగణిత ఖ్యాతిని పొందాడు. పాడటం ఆయనకు దేవుడిచ్చిన వరం. కవితలు చాలా బాగా రాసే వాడు. తక్కువ సమయంలో, ఆయన స్థానం నరసింహారావు , డివి సుబ్బారావు , పారుపల్లి, తదితరులతో పోల్చదగిన స్థితికి చేరుకున్నాడు. ఆయన పనిచేసిన చాలా సినిమాలు తెలుగులో ఉన్నాయి. "భక్త కుచేల" వంటి కొన్ని సినిమాలు మలయాళం లేదా ఇతర భాషలలో ఉన్నాయి. ఆయన 1932 లో "రామ పాదుకా పట్టాభిషేకం" చిత్రంతో సినీ పరిశ్రమలోకి ప్రవేశించాడు. ఆయన శ్రీ కృష్ణ తులాభారం లో కృష్ణునిగా, రామదాసులో భక్త రామదాసుగా, తుకారంలో భక్త తుకారంగా గుర్తింపు పొందాడు. ఆయన సహజ గాయకుడు, ముఖ్యంగా కవితలలో దిట్ట. అంటరానితనంపై పతిత పావనా అనే నాటకానికి ఆయన దర్శకత్వం వహించాడు. తన తుకారాం నాటకాన్ని ఆడటం ద్వారా విరాళాల ద్వారా సేకరించిన 10,000 రూపాయల డబ్బును సుభాస్ చంద్ర బోస్ సంబంధిత భారత జాతీయ సైన్యానికి అంద జేశాడు. ఆయనకు ఇద్దరు చెల్లెళ్ళు మరియు ఇద్దరు తమ్ముళ్ళు ఉండగా, ఒక సోదరుడు, నాగేశ్వర రావు సహా సినిమాలకు అసిస్టెంట్ దర్శకుడు (సువర్ణ సుందరి, గుణ సుందరి, మాయా బజార్) మరో సోదరుడు సి. వెంకట రత్నం (సివి రత్నం అని పిలుస్తారు) భరణి పిక్చర్స్ మరియు స్టూడియోస్‌తో ఉన్నారు. నటి భానుమతి రామకృష్ణ నిర్మించిన అన్ని చిత్రాలకు ప్రొడక్షన్ మేనేజర్‌గా ఉన్నారు. 1932 రామ పాదుకా పట్టాభిషేకం, 1936 ద్రౌపది వస్త్రాపహరణం, 1938తుక్కారాం, 1939 జయప్రద, 1941 తల్లి ప్రేమ, కృష్ణ మాయ, 1942 సుమతి, 1945 మాయా లోకం, 1947 రత్నమాల, 1949 జీవితం, 1950 పరమా నందయ్య శిష్యుల కథ, 1951 పాతాళ భైరవి, 1952 పెళ్ళి చేసి చూడు, 1953 చండి రాణి, దేవదాసు, 1954 కన్యాదానం, చక్రపాణి, 1955 కన్యాసుల్కం రామప్పపంతులు, రోజులు మారాయి, జమీందార్, 1956 భలే రాముడు, చిరం జీవులు, 1957 భాగ్య రేఖ, మాయా బజార్,



సువర్ణ సుందరి, 1958 అప్పు చేసి పప్పు కూడు, రామదాసు, 1959 ఇల్లరికం, 1960 అన్నపూర్ణ, మహాకవి కాళిదాసు, 1961 జగదేక వీరుని కథ, భక్త కుచేల, కుచేలన్ మలయాళ సినిమా, 1962 చిట్టి తమ్ముడు, అనార్కలి, 1964బొబ్బిలి యుద్ధం, చిత్రాలలో ప్రదర్శిత విభిన్న పాత్రల పోషణలో లీనమై, చేసిన కృషికి ప్రశంసా పాత్రుడు అయినాడు. ఆయన పరిశ్రమలో మూడు దశాబ్దాలు పని చేశాడు. శ్రీకృష్ణ, రామదాసు, సారంగాధర, భవని శంకర, తుకారాం, సత్య వంత వంటి పౌరాణిక మరియు చారిత్రక పాత్రలను పోషించి, నటనా కౌశలాన్ని ప్రదర్శించాడు. 1937 లో సూపర్ హిట్ అయిన భక్త రామదాసులో ఆయన నటన ప్రశంసలు అందుకుంది. 1950వ దశకంలో, సిఎస్ఆర్ "పాతాళ భైరవి" చిత్ర రాజంలోలో ఉజ్జయిని రాజుగా కనిపించాడు. ఈ చిత్రం బ్లాక్ బస్టర్. భారత దేశపు మొదటి అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పాతాళ భైరవిని ప్రదర్శించారు. దర్శకుడు పి.పుల్లయ్య మొదటి విజయ వంతమ్కెన చిత్రాల్లో ఒకటిగా 1953 చిత్రం దేవదాసులో, భార్యగా మహానటి సావిత్రితో కలిసి వితంతు ముసలి భర్తగా జమీందార్ పాత్రను పోషించా డు. శకుని పాత్రలో మహా భారతం, మాయా బజార్‌లోన భూతోన భవిష్యతిగా నటించాడు. పాతాళ భైరవి మొదటి అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రదర్శించారు. ఆయన చిత్రం "చిట్టి తమ్ముడు" 1962లో అతని కళ్ళ ముందు విడుదలైన చివరి చిత్రం, కానీ "బొబ్బిల్లి యుద్ధం" అతని చివరి చిత్రం, ఆయన మరణం తరువాత 1964లో విడుదలైంది. సిఎస్ఆర్ అక్టోబర్ 8, 1963 న 56 సంవత్సరాల వయస్సులో మరణించాడు, పరిశ్రమపై తన ముద్రలను శాశ్వతంగా వదిలి వెళ్ళాడు.

– రామ కిష్టయ్య సంగన భట్ల

# విష్ణుమూర్తి ఎన్ని సార్లు మోహినీ అవతారం తీసుకున్నారో తెలుసా?

విష్ణుమూర్తి ఎన్ని సార్లు మోహినీ అవతారం తీసుకున్నారో తెలుసా? శక్తిరూపం తీసుకోవడం విష్ణుమూర్తికి ఎంత ఇష్టమో ఏమోకానీ మన పురాణాలలో విష్ణుమూర్తి యొక్క మోహినీ అవతారాలు పలుసందర్భాల్లో కనబడుతుంది. నారాయణ–నారాయణి రెండు రూపాలలో కనబడుతున్న ఒకే పరబ్రహ్మం అని ఎన్నోసార్లు చెప్పుకున్నాము. ఇప్పుడు వివిధ పురాణాలలో (పద్మపురాణం, భాగవతం, బ్రహ్మాండ పురాణం, లింగ పురాణం, గణేశపురాణం, స్కాందం) ఆయన తన నారాయణి స్వరూపమైన మోహిని అవతారాలు ఎక్కడ తీసుకున్నారో చూద్దాము. 1.మొట్టమొదట మోహినీ అవతారం ప్రస్తావన క్షీరసాగర మధనం అనంతరం దైత్యగణ మోసాన్ని నివారించడానికి దేవతలకు న్యాయం చెయ్యడానికి స్వామి ఒకే సమయంలో ఆ మందర పర్వతాన్ని మోస్తున్న కూర్మంగా, ఆ మధన ఫలితాన్ని అనుగ్రహిస్తున్న ధన్వంతరిగా, దేవతలకు అమృతం పంచుతున్న మోహినిగా నాటక రచనచేసారు. శిష్ట రక్షణ, దుష్ట శిక్షణ మోహినిగా నిలబడి రాక్షసులను మరులు గొలుపుతూ దేవతలకు ఆ ఫలాలను అందించారు. 2. ఈశ్వరుడు ఆ సాగరమధన సమయంలో వచ్చిన విషాన్ని తన గరళంలో దాచుకుని లోకాలను రక్షించిన తరువాత దేవతలందరూ స్వామి యొక్క మోహినీ అందచందాలను పొగిడితే తన బావగారి వైకుంఠంకు వెళ్లి తనకు ఆ అవతార దర్శనాన్ని ఇమ్మని అడుగగా శివునికోసం మరల మరొక్కసారి మోహిని అవతారం తీసుకుని పార్వతీదేవి మరొకరూపం ఆయనకు దర్శింపచే సారు. 3. ఒకానొక సమయంలో ఋషులు అహం కారంతో తాము ధర్మాన్ని అనుష్టిసున్న కారణంగా దేవతలకు హవిస్సులు అవసరంలేదు, తాము అరిష ద్వర్గాలను జయించాము కాబట్టి తామే స్వతంత్రు లమని ప్రకటించుకుని అనుష్టానాలు మానేస్తే వారికి సత్యం బోధపరచడానికి శివుడు సుందరుని రూపంలో ఋషిపత్నుల ముందు, అదే సమయానికి విష్ణువు మోహినీ అవతారంలో ఋషులముందు నడయాడి వారిని మోహంలోముంచి తద్వారా తమ తప్పులు తెలుసుకునేలా చేసి మరల ధర్మానుష్టానం చేసే విధంగా బోధించి వచ్చారు. చిదంబరంలో నటరాజేశ్వరుని చరితం దీనికి అనుసంధానించి చెబుతారు. 4.ఒకసారి భాస్మాసురునికి ఎవరి తలపైన చేయిపెడితే వారు భస్మం అవుతారన్న విపరీతమైన వరాన్ని అనుగ్రహించిన శివుని వెంటాడుతాడు ఆ రాక్షసుడు. తానిచ్చిన వరం మర్యాద నిలపాలి కావున లీలావినోదంగా శివుడు అతడినుండి పారిపోతున్నట్టు నటించగా తనకు అభేదమైన విష్ణువు ఆ మూర? అసురుని మోహింపచెయ్యడానికి మోహిని అవతారం స్వీకరించి అతడి తలమీదే అతని చెయ్యి పెట్టుకుని భస్మమైపోయేట్టుచేస్తాడు. 5.అంతగా ప్రాచుర్యం పొందని మరొక కథ గణేశపురాణంలో ఉంది. సూర్యుని అనుగ్రహంతో విరోచనుడు అజేయమైన ఒక మాయాకిరీటం సంపాదిస్తాడు. దానివలన అతడు లోకకంటకునిగా మారి స్వర్గాన్ని ఆక్రమించి అల్లకల్లోలం సృష్టించగా మోహినీ అవతారంలో అతడిని మోహంలో ముంచి ఆ కిరీటం వదులుకునేలా ప్రేరేపించి సుదర్శనానికి బలిస్తాడు ఆ స్థితికారకుడు. 6.ఇరావంతుడు (తమిళం లో అరవన్) అని అర్జునుని కుమారుని దగ్గర మూడు అజేయమైన బాణాలద్వారా ఎవరినైనా ఓడించగలిగిన శక్తి సాధిస్తే అతడి బ్రహ్మచర్యాన్ని, విపరీతంగా పెరిగిన తేజస్సును ఓజస్సుగా నీరు కార్చడానికి శ్రీకృష్ణుడు తన ఒకా నొక అంశగా మోహినిని సృష్టించి తద్వారా అతడిని అచిరకాలంలో నిరోధిస్తాడు అని స్థలపురాణం. లిఇక హర మోహినీ కలయికతో హరిహర పుత్రుడు (ధర్మశాస్త) ఉద్భవించారని కొన్ని పురాణాలు ఘోషిస్తే, కొన్ని తమిళ పురాణాలలో అక్కడ అయ్యనార్ అవతరించా రని, అగ్ని పురాణం ప్రకారం హనుమంతుడు ఉద్భవించారని, లింగ పురాణం ప్రకారం ఉమయంగనగా విష్ణువు శివుని పుత్రుడైన స్కంధునికి పుట్టుక కలిగించినట్టు చెబుతాయి. కొన్ని కథలు కల్పభేదాలుగా కనిపిస్తాయి. విధినిర్వహణ చేస్తున్నా ఒకొక్క కార్యాన్ని చక్కబెట్టడానికి కొన్ని శక్తుల కలయిక చెయ్యాలి కాబట్టి ఇటువంటి లీలలు చేస్తారు. నమ్మినవాడికి నమ్మినంత మహాదేవా! వీటిని గుర్తుచేస్తూ మన కలియుగ నాయకుడైన వేంకటేశుని బ్రహ్మోత్సవాలలో 5 వ రోజున మోహినీ అవతారంలో మనల్ని అనుగ్రహిస్తూ ఉంటారు.



–సేనాధిపత్యం రమేష్

# ఉచిత ఇసుక పేదలపాలిట వరం

## ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోంది
## సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు, జూలై, 10 (ఆంధ్రపత్రిక) :** ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పాలసీ రాష్ట్ర ప్రజల పాలిట వరమని రాష్ట్ర సమాచార, గృహనిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పంపిణీపై ప్రజల అవగాహనకు ఇసుకతో నిండిన ట్రాక్టర్ ను బుధవారం మంత్రి కొలుసు పార్థసారధి డ్రైవ్ చేస్తూ నూజివీడు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నుండి చిన్న గాంధీ బొమ్మ సెంటర్ వరకు పట్టణంలోని ప్రధాన వీధులలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ప్రజలందరి శ్రేయస్సే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పంపిణీతో రాష్ట్రంలో నిర్మాణ రంగం అభివృద్ధిపదాన పయనిస్తున్నదన్నారు. నిర్మాణ రంగ కూలీలకు చక్కని ఉపాధి లభిస్తున్నదని ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే 5 సంతకాలతో రాష్ట్ర ఉజ్జ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 16 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ పై మొదటి సంతకం చేశారన్నారు. డిగ్రీ చదువే కాదు యువతకు వారు ఎంచుకున్న రంగంలో నైపుణ్యాన్ని కల్పించడం ద్వారా మెరుగైన ఉద్యోగకావకాశాలు పెంపొందించేందుకు స్కిల్ డెవలప్మెంట్ పై రెండవ సంతకం చేసారని, స్కిల్ డెవలప్మెంట్ కు కుటుంబాన్ని యూనిట్గా తీసుకోవడం జరుగుతుందన్నారు. పేదవారి పాలిట శాపంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుపై మూడవ సంతకం చేశారన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో తొలగించి అందిస్తున్నామన్నారు. సామజిక పెన్షన్లు 4 వేల రూపాయలు పెంచుతూ, గత మూడు నెలల పెంచిన సొమ్మును అందిస్తూ సంతకం చేశారన్నారు. పేదల ఆకలి తీర్చే అన్నా కాంటిన్ల పునరుద్ధరణపై ముఖ్యమంత్రి 5వ సంతకం చేశారన్నారు. ఉచిత ఇసుక విధానం పై ట్రాక్టర్లతో భారీ ర్యాలీతో ట్రాక్టర్ నడిపిన మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడమే కాకుండా ఇవ్వని వాగ్దానాలు సహితం నెరవేర్చడం తో ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ఉచిత ఇసుక విధానం పై అన్ని వర్గాల ప్రజలు తమ హర్షాన్ని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని మంత్రివర్యులు అన్నారు గతప్రభుత్వము ఇసుకవిధానం పై తీసుకొన్న నిర్ణయంపై భవనిర్మాణ కార్మికులు పేద ప్రజలు ఎన్నో కష్ట నష్టాలు ఇబ్బందులకు గురైనట్లు గుర్తించిన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఈ ఉచిత ఇసుక ఉదానం తీసుకొచ్చారని ఈ విధానం పై అన్ని వర్గాల ప్రజలందరూ ఎంతో ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని మంత్రి తెలిపారు ఈ ఉచిత ఇసుక విధానాన్ని ప్రతి పేదవాడికి తెలియజేయాలని ప్రతి ఇంటి ముంగిటికి చేరవేయవలసిన బాధ్యత మన కార్య కర్తలు నాయకుల పై ఉందని అన్నారు ఈ విధానంపై ప్రజలకు అవగాహన చైతన్యం తీసుకొని రావాలని నాయకులకు మంత్రివర్యులు పిలుపునిచ్చారు నాణ్యమైన ఉచిత ఇసుక అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు ఈ ఉచిత ఇసుకవిధానంలో ఎలాంటి అవకతవకలు లేకుండా నిరంతరం కలెక్టర్ మరియు అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతుందని తెలిపారు. ఇసుక రవాణా లో ఎటువంటి అవకతవకలు జరిగిన నా దృష్టికి తీసుకొని వస్తే వెంటనే కఠిన చర్యలు ఉంటాయని తెలియజేసారు అంతే కాకుండా పేదవాడికి అన్ని విధాలుగా అండ దండలుగా ఉంటామని తెలియజేసారు గత గత ప్రభుత్వంలో ఇసుక దందా పెద్ద ఎత్తున జరిగిందని ఎద్దేవా చేశారు గత ప్రభుత్వ విధానం పై భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతూ దుర్భర జీవితం గడిపారని ఇకనుండి వాళ్ళ జీవితంలో వెలుగులు నింపిన ప్రభుత్వం మా ప్రభుత్వం అన్నారు నూజివీడు పట్టణాన్ని ఒక మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానాని హామీ ఇస్తున్నా అలాగే నూజివీడు లో ఒక సుందరమైన పార్కును నిర్మాస్తానని తెలిపారు నూజివీడు మామిడికి మరలా పూర్వ వైభవం తీసుకొచ్చి నూజివీడు పట్టణ ప్రగతిని ప్రపంచ పటంలో నిలబడతానాని తెలిపారు నూజివీడు నియోజకవర్గ ప్రజలకు ఒక పెద్దపలేరులా పనిచేస్థానని అన్నారు మాది చేతల ప్రభుత్వం అని మా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మా లోకేష్ బాబు మా కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పధంలో నడుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు నాయకులకు నాకు ఇంతటి విజయం చేకూర్చిన ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం వందనం తెలియజేస్తున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# ఎన్నికల హామీలు అందించటంతో ప్రజల్లో వెల్లివిరుస్తున్న ఆనందం!!

## జగనన్న కాలనీ భూముల కొనుగోలుపై దర్యాప్తు



**విజయవాడ, జూలై, 10 (ఆంధ్రపత్రిక) :** ఎన్నికల ముందు కూటమి నుండి కురిపించిన హామీలు ముఖ్యంగా వృద్ధాప్య సామాజిక పెన్షన్లు పెంచిన వాటితో పాటు మూడు నేలల బకాయిలు, ఉద్యోగులకు జీతాలు,రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు మొదటి తేదీన అందించటంతో ఆయావర్గాలు ఆనందోత్సాహంతో ఉన్నాయి. ఇలా మొదటి తేదీన జీతం, పెన్షన్ అందుకుని నాలుగున్నర ఏళ్ళ దాటిందని ఉద్యోగులు, పెన్షనర్లు పేర్కొన్నారు. అటుపాలన గాడి తప్పకుండాను,ఇటు సంక్షేమ కార్యక్రమాలకు అడ్డంకులు రాకుండా రెండు విధాలా చూడగలిగే ప్రజ్ఞా పాటవాలు కలిగిన “సవ్యసాచి” ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలకూడా గడవక ముందే– గడచిన ఐదు ఏళ్లలో గాడి తప్పిన పరిపాలనను చక్కదిద్దే పనిలో వెంటనే నిమగ్నం అయిందని ఆ వర్గాలు తెలుపుతున్నాయి. ఇప్పటికే సామాన్యుడికి అందనంత రేటు పెరిగిన ఇసుక వలన సామాన్యులు గృహనిర్మాణం చెయ్యటం కష్టంగా మారింది. అయితే ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం టన్ను ఇసుక కేవలం 88 సీనరేజి గా నిర్ణయించి (ట్రాన్స్పోర్ట్ అదనం) నిర్ణయించటంతో గృహనిర్మాణ పనులు పెరిగి నిర్మాణ రంగ కార్మికులకు పనులు విరివిగా దొరికే అవకాశాలు పెరుగుతాయి. ఇప్పటివరకూ టన్ను ఇసుక వేలల్లో కి చేరటంతో నిర్మాణరంగం దారుణంగా దెబ్బతిని కార్మికులకు ఉపాదికి విఘాతం కలిగింపై. పైగా అడ్డు అదుపు లేకుండా ఇసుకను ఇసుకాసురులు యంత్రాలతో పాతాళం అంత లోతు తీసి ఎక్కడికక్కడా ఎడా పెడ అక్రమంగా అధిక ధరలకు అమ్మకాలు జరిపిన విషయంతో రాష్ట్రంలో ఐదు ఏళ్లుగా నిర్మాణరంగం కుదేలయ్యింది. పైగా నదీ స్వరూపం మారిపోయింది. ప్రస్తుతం ప్రభుత్వం ఇసుకపాలసీ పై తీసుకున్న నిర్ణయంతో ఈరంగం తిరిగి పుంజుకుంటున్నది. దీనికి ట్రాన్స్పోర్ట్ చార్జీలు వాసులు చేస్తే తప్పుపట్టే వారిని ఏమి అనాలో తెలియటంలేదని కూటమి ప్రతినిధి ఒకరు ఆగ్రహించారు. కాగా వై ఎస్సార్ సిపి ప్రభుత్వం షుమారు 51,000 కోట్ల వ్యయంతో 30 లక్షలమందికి జగనన్న కాలనీలపేరుతో స్వంత ఇంటిపథకం కోసం సెంటు స్థలం ఇచ్చేందుకు గాను అడ్డదిడ్డంగా కొన్న భూములు వలన మళ్ళీ పేదలు ఊరికి దూరంగా నెట్టి వేయబడటం, ఇలా చాలీ చాలని స్థలంలో పైగా కొన్ని చోట్ల లోతట్టు, మరికొన్ని చోట్ల స్మశానాశాలా ప్రక్కన, కొన్ని వరద కరకట్ల లోపల నివాసయోగ్యంగాని స్థలాలు ఇవ్వటం జరిగింది. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం స్లమ్స్ ని నిర్మూలన చేసే కృషి చేస్తుంటే తిరిగి ఇలా సెంటు భూమి ఇచ్చి తిరిగి ఆ గృహాలు ఇచ్చి స్లమ్స్ గా మార్చటం, వూరికి దూరంగా కొని వారిని సామాజక బహిష్కరణ చేసినట్లుగా ఉందని, ఇది దారుణమని అప్పట్లోనే టీడీపీ, జనసేన, ఇతర వామపక్షాల ప్రజాప్రతినిధులు ఆందోళన చెందటం జరిగింది కూడా. పైగా అప్పటి ప్రభుత్వంలొ వున్న వారు అనేకులు తక్కువ రేటుకు పొలాలు కొనుగోలు చేసి ప్రభుత్వం నుండి ఎక్కువ రేటు పొంది వందల, వేల కోట్లు అక్రమంగా ఆర్జించారని ఆనాటి ప్రతిపక్షాలు, ఆరోపించటం కూడా జరిగింది కూడా. ఉదాహరణకు వారు రైతులతో సంప్రదింపులు జరిపి రైతులకి మాట్లాడిన మొత్తం కాక లక్షల్లో మార్జిన్ పెట్టుకుని ప్రభుత్వ ఖజానానికి వందల కోట్లు గండిపెట్టారని కూడా ఆరోపణలున్నాయి. అయితే ప్రభుత్వం రైతులనుండి కొనుగోలుచేసిన పొలాలకు అసలు ఏమాత్రం ఆదాయపు పన్నులేని మొత్తాన్ని నేరుగా రైతుల బాంక్ అకౌంట్లలో వెయ్యటంతో రైతుకు మాట్లాడిన మొత్తం ఉంచి మిగిలిన భారీ మొత్తాలు అకౌంట్ లొ పడిన తరువాత డ్రా చెయ్యటం జరిగిందన్న విషయము ఆరాతీస్తే వాస్తవం వెలుగు చూస్తుంది. ఇది ఈ కుంభకోణంపై దర్యాప్తు కు ప్రధాన ఆధారం అని అధికారులు అంటున్నారు. రైతును ఇంతపెద్ద మొత్తం ఎవరికి డ్రా చేసి ఇచ్చారనే దిశలో విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పేర్కొంటున్నారు. లేదా భూమి అమ్మిన రైతులు ఒకేసారి ఇంతంత మొత్తాన్ని డ్రా చేసి ఏమి చేశారో చెప్పాలన్న దిశలో విచారణ చేస్తే వివరాలు తప్పక చెప్పాల్సి వస్తుందని కూడా అంటున్నారు. ఇంకా ప్రభుత్వం రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులు ,గంజాయి, మాదక ద్రవ్యాల విచ్చలవిడి సరఫరా,నాటి ప్రతిపక్షాలకార్యకర్తలపై దాడులు ,నేతలపైన , వారి ఆస్తులపై దాడులు, దౌర్జన్యాలపై విచారణ తదితర అంశాలతో ప్రభుత్వం ఒక వైపు ఊపిరి సలపనంత పనిలొ ఉంటే – మరో వైపు స్థంభించిన పాలనను, అభివృద్ధి కార్యక్రమాలను గాడినపెట్టటం, అప్పుల ఊబినుండి రాష్ట్రాన్ని ఒడ్డెక్కించటం, సంక్షేమ కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగించటం లాంటి పనులతో రాష్ట్ర ప్రభుత్వముపై రెండు గురుతర భాధ్యతలున్నాయి. ఈ రెండు సమాంతరంగా తీసుకు వెళ్ళగలిగే పరిపాలన దక్షత కలిగిన “సవ్యసాచి “ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తో పాటు ఉప్స ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్, ఇతర సమర్ధులైన మంత్రులపై ఉందని కూటమి నేతలు పేర్కొన్నున్నారు.



# సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలి

## సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు




**విజయవాడ, జూలై, 10 (ఆంధ్రపత్రిక) :** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఎన్టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, జగ్గయ్యపేట మండల కార్యదర్శి నాగమణి తదితరులు జూలై 9వ తేదీన అల్ట్రాటెక్ (జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామం) బాధితుల్ని పరామర్శించారు. ఇద్దరు చనిపోయారు. ముగ్గురి పరిస్థితి సీరియస్గా ఉంది. పది మందికి తీవ్ర గాయాలయ్యాయి. యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిం చింది. తక్షణ ఉపశమన చర్యలు కలెక్టర్ చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యం పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నదని జరిగిన పరిణామాలు విదితం చేస్తున్నాయి. ఈ సందర్భంగా పరిస్థితి ఈ క్రింది విధంగా వుండడాన్ని ప్రతినిధివర్గం గమనించింది. బూదవాడ, జగ్గయ్యపేట అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంపై పరిసర గ్రామాలకు ఏ సంక్షేమ కార్యక్రమాలు కంపెనీ చేపట్టడం లేదు. హాస్పిటల్, స్కూలు లేదు. కార్మికుల పిల్లలకు ఉన్నా కూడా ఎక్కువ ఫీజులు. గ్రామంలో కంపెనీ హాస్పిటల్, స్కూలు ప్రజలకోసం ఉచితంగా నిర్వహించాలి. గ్రామ ప్రజలకు త్రాగునీరు శుద్ధి చేసినవి ఏర్పాటు చేయాలి. గ్రామం మీద దుమ్ము, ధూళి వస్తున్నది. రాత్రిపూట కంపెనీ దూళి వదులుతున్నది. దానివల్ల ఊపిరితిత్తులు, కిడ్నీ వాధ్యులు, క్యాన్సర్ బారిన పడుతున్నారు. గ్రామ ప్రజలకు ఉపాధి, ఉద్యోగాలు ఇవ్వాలి. మహిళలకు ఫ్యాక్టరీలో పనులు ఇవ్వాలి. గ్రామంలో రోడ్లు నిర్మించాలి. గ్రామానికి సిఎస్ఆర్ నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేయాలి. కార్మికులకు వేతనాలు నామమాత్రంగా ఉన్నాయి. రూ.12,000లు మాత్రమే ఇస్తున్నారు. గతంలో ప్రమాదాలు జరిగినవారికి పరిహారం ఇవ్వలేదు. ఇచ్చినట్లు రికార్డులో చూపారు. ముందునుండీ ప్రమాదం జరిగే పరిస్థితి ఉందని కార్మికులు, స్టాఫ్ చెప్పినా యాజమాన్యం పట్టించుకోలేదు. దానివల్ల ఘోర ప్రమాదం జరిగింది. ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై హత్యానేరం మోపి అరెస్టు చేయాలి. కఠినంగా శిక్షించాలి. నామమాత్రం కేసులు పెట్టారు. విచారణ రిపోర్టు బహిర్గతం చేయాలి.

కార్మికులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు యాజమాన్యానికి కొమ్ముకాసి కార్మికులపై పాశవిక దాడిచేశారు. మహిళలను మగపోలీసులు కొట్టారు. తలు పులు మూసి బంధించి కార్మికులను, ప్రజలను కొట్టారు. పోలీసు అధికారులపై చర్య తీసుకోవాలి. ఇప్పుడు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలి. దానికి జిల్లా యంత్రాంగం బాధ్యత తీసుకోవాలి. కార్మికులకు యూనియన్ చేయాలి. పెట్టుకోవడానికి యాజమాన్యం అనుమతించడం లేదు. గతంలో అధికారులు హామీ ఇచ్చినా యాజమాన్యం పెట్టనివ్వలేదు. కార్మిక మంత్రి కార్మిక శాఖ అటువైపు తిరిగి చూడదు .యాజమాన్యంతోపాటు ప్రభుత్వం కూడా పరిహారం ఇస్తుందని సిఎం చెప్పిన మాట కూడా నిలబెట్టుకోవాలి. విటిపిఎస్ ప్రమాదంపై రెగ్యులర్గా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇద్దరు ప్రమాదాల్లో ఆసుపత్రిల్లో ఉన్నారు. అందులో ఒక కాంట్రాక్టు కార్మికుడికి సీరియస్గా ఉన్నది. గాయపడినవారికి రూ.25 లక్షలు పరిహారం ఇవ్వాలి. సంవత్సరం క్రితం ఇద్దరు మరణించారు. యాజమాన్యం ప్రమాదాలకు బాధ్యత వహించాలి. సెక్యూరిటీ ఆడిట్ చేయాలి.

# భవన నిర్మాణ కార్మికుల ముఖాల్లో చిరునవ్వులు పూయించిన చంద్రబాబు

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్, కార్మికులు





**విజయవాడ, జూలై, 10 (ఆంధ్రపత్రిక) :** ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసి రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు ముఖాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిరునవ్వులు పూయించారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉచిత ఇసుక విధానాన్ని ప్రారంభించినందుకు గాను బుధవారం ఉదయం తూర్పు నియోజక వర్గ పరిధిలోని 10వ డివిజన్ బెజవాడ నజీర్ ఆధ్వర్యంలో వాసవి కాలనీ అభ్యుదయ కాలేజ్ రోడ్డులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసే కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై భవన నిర్మాణ కార్మికులతో కలిసి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కార్పొరేటర్ దేవినేని అపర్ణతో కలిసి కాలనీలో పర్యటించి స్థానికంగా సైడ్ డ్రైన్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు చిత్రపటానికి భవన నిర్మాణ కార్మికులు పాలాభిషేకం చేయడం కాదని, ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసి చంద్రబాబునాయుడే రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులపై పాలు పోశారని చెప్పారు. ఒక్క భవన నిర్మాణ కార్మికులపైనే కాదని ఆ రంగంపై ఆధార పడిన ఎన్నో లక్షల కుటుంబాల వారిపై చంద్రబాబు పాలు పోశారన్నారు. జగన్మోహన్రెడ్డి మొదటిగా కడుపుకొట్టింది భవన నిర్మాణ కార్మికులదేనన్నారు. జగన్మోహన్రెడ్డి పాలనలో ఇసుక లభించకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు జీవనోపాధి చాలా కష్టంగా మారిందన్నారు. పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్ళి అక్కడి రోడ్లపై రాత్రి వేళ పడుకుని పగటివేళ పనులు చేసుకుంటూ జీవనం సాగించారని చెప్పారు. చంద్రబాబు నాయుడు పాలనలో తాపీ మేస్త్రీగా ఉండి రోజుకు రూ.2 వేలు సంపాదించమే కాకుండా మరో పది మందికి పనికల్పించిన వారు సైతం జగన్ పాలనలో పనులు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఆడవారు ఇళ్ళల్లో పనులు చేసి అక్కడ ఇచ్చిన సద్ది అన్నం తీసుకువచ్చి పిల్లలు, కుటుంబ సభ్యుల కడుపునింపుకుంటున్నామనితెలంఓ మంది మహిళలు తనతో చెప్పారని అలాంటి మాటలు విని చలించిపోయాని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. అలాంటి దుర్భరమైన పరిస్థితుల నుంచి భవన నిర్మాణ కార్మికులు చంద్రబాబునాయుడు విముక్తి కల్పించారన్నారు. ఇసుకను ఉచితంగా అందించడంతో ఇక భవన నిర్మాణ కార్మికులకు చేతి నిండా పని ఉంటుందన్నారు. భవన నిర్మాణ కార్మికుల ముఖంలో చిరునవ్వులు కనిపిస్తున్నాయనిచెప్పారు. కార్పోరేటర్ దేవినేని అపర్ణ మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి పాలన చాలా ఘోరంగా జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు పాలన కోసం రాష్ట్ర ప్రజలందరూ ఎదురు చూశారని చెప్పారు. అమరావతిలో నిర్మాణాలు కూడా వేగంగా జరుగుతున్నాయన్నారు. గద్దె రామమోహన్ను తూర్పు నియోజకవర్గానికి మూడో సారి ఎమ్మెల్యేగా గెలిపించుకున్నామని, నియోజక వర్గంలో కూడా అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మనమందరం అండగా ఉందామన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం శ్రీనివాస్, పొలగాని జగన్మోహనరావు, పింకి హర్విందర్ సింగ్, కుల్దీప్ కౌర్, మన్నే జయప్రకాష్, యార్లగడ్డ రంగారావు, చలసాని వాసు, వి.రామారావు తదితరులు ఉన్నారు.

# మార్కెట్ సీఎంఎఫ్ ఫోన్ 1 ప్రో 2 బడ్స్ విడుదల




**విజయవాడ, జూలై, 10 (ఆంధ్రపత్రిక) :** సీఎంఎస్ ఫోన్ 1 భారతదేశమ మొదటి మీడియా టెక్ డైమెన్సీట్ 73005 జీ ప్రాసెసర్ తో వేగవంతమైన, నమ్మకమ్మన సమర్ధవంతమైన శక్తి కోసం శ్రేణిలో గొప్ప సామర్థ్యాన్ని అందిస్తోంది. 5000 ఎఃఎహెఐ బ్యాటరీతో, యూజర్స్ సింగిల్ ఛార్జీపై రెండు రోజుల వరకు ఆనందిం చవచ్చు. 16GB ర్యామ్,శక్తివంతమైన కెమేరా వ్యవస్థలో ఖచ్చితమైన బొకెహ్ ప్రభావాలు కోసం వత్యేకమైన పోర్ట్ రైట్ సెన్సర్ సోనీ 50ఎంపి రియర్ కెమేరా 16ఎంపి ఫ్రంట్ కెమెరా తో పాటు సీఎంఎఫ్ వాచ్ ప్రో మార్చుదగిన డికెల్ డిజైన్ లో విలక్షణమైన స్టైలిష్ స్మార్ట్ వాచ్ .32 అమోలెడ్ అత్యధిక రెల్యూషన్ ను ఎల్లప్పుడూ ప్రదర్శిస్తుంది మరియు 100కి పైగా వాన్ పేసెస్ ను కోరుకున్న ఆప్షన్స్ లో లభిస్తుంది. ఇరవై నాలుగు గంటల ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తుంది, బ్లూటూత్ కాల్స్. 11 రోజుల వరకు బ్యాటరీ పని చేయడం గమనార్హం.

**సీఎంఎఫ్ బడ్స్ ప్రో 2**

సీఎంఎఫ్ బడ్స్ ప్రొ 2 డ్యూయల్ డ్రైవర్స్ ఎల్ డాక్ టెజీ హెచ్ ఆడియో వైర్ లెస్ ధృవికరణ, 50 డిబి స్మార్ట్ సిఎన్ సి మరియు కస్టమైజబుల్ స్మార్ట్ డయల్ తో మెరుగైన ఆడియో అనుభవం కోసం డిజైన్ చేయబడింది.

## ‘లైఫ్ కంటిన్యుటీ’ ఆప్షన్ అందుబాటులోకి తెచ్చిన
# ఐసీఐసీఐ ప్రూ ఐప్రొటెక్ట్ స్మార్ట్

**విజయవాడ, జూలై, 10 (ఆంధ్రపత్రిక) :** అత్యధికంగా అమ్ముడవుతున్న ఐసీఐసీఐ ప్రూ ఐప్రొటెక్ట్ స్మార్ట్ పాలసీలో ‘లైఫ్ కంటిన్యుటీ’ ఆప్షన్ను ఆఫర్ చేస్తోం ది. క్లెయిమ్ మొత్తాన్ని పాలసీదారు కుటుంబం నెలవారీ ఆదాయం రూపంలో పొందేందుకు ఇది ఉపయోగపడుతుంది. ఒక్కసారిగా పెద్ద మొత్తం వస్తే దాన్ని ఎలా నిర్వహించుకోవాలనేది అంతగా తెలియని కుటుంబాల కోసం ఇది ఉపయోగకరంగా ఉంటుంది. క్రిటికల్ ఇల్నెస్ అనేది తప్పకుండా తీసుకోతగిన మరో విలువైన యాడ్ ఆన్ బెనిఫిట్ కాగలదు. అదనంగా నామమాత్రపు ప్రీమియంతో ఐప్రొటెక్ట్ స్మార్ట్ అనేది క్రిటికల్ ఇల్నెస్ ప్రయోజనాలను కల్పిస్తుంది. క్యాన్సర్, కిడ్నీలు దెబ్బతినడం, ల్యుకేమియా, పార్కిన్సన్స్ మొదలైన 34 రకాల సమస్యలకు ఇది కవరేజి ఇస్తుంది. రుగ్మత నిర్ధారణ అయినంతనే క్రిటికల్ ఇల్నెస్ రైడర్ కింద క్లెయిమ్ మొత్తం చెల్లించబడుతుంది. దీనితో వైద్య చికిత్సకు అవసరమయ్యే నిధులు సత్వరం అందుబాటులో ఉండగలవు.

ఆంధ్రపత్రిక
జిల్లాలకు విలేఖరులు కావలెను
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన
ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914
గుంటూరు, బాపట్ల, ఒంగోలు జిల్లాలోని
నియోజకవర్గాలకు
మరియు మండలాల వారిగా
విలేఖర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9849998069, 8639287624

## అభివృద్ధి పనులపై
# ప్రత్యేక దృష్టి సారించాలి

**– జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**మచిలీపట్నం జూలై 10, ఆంధ్రపత్రిక:** జిల్లా అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మతో కలిసి మచిలీపట్నం పోర్టు అభివృద్ధి, జల్ జీవన్ మిషన్ పనులు, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల వినియోగం, మచిలీపట్నంలో డ్రైనేజీ, పారిశుద్ధ్య పనులు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన సమయానికి అప్పగించిన పనులను పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా జిల్లాకు తలమానికమైన మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రతివారం పురోగతి పనుల వివరాలను తెలియజేయాలని సూచించారు. పోర్టు నిర్మాణానికి సంబంధించిన భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి నీటి సరఫరాకు సంబంధించిన పైప్ లైన్ నిర్మాణ పనుల పురోగతిపై ఆయన ఆరా తీస్తూ పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. ప్రకాశం బ్యారేజ్ దిగువన ప్రతిపాదించిన రెండు



బ్యారేజ్ ల నిర్మాణాల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మచిలీపట్నం నగరంలో డ్రైనేజీ, పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, నగరం పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్కు సూచించారు. తొలిత పోర్టు సంబంధిత అధికారులు పోర్టు నిర్మాణ ప్రదేశంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు. పోర్టు ప్రాజెక్ట్ మొత్తం 16 బెర్తుల నిర్మాణం చేపట్టవలసి ఉండగా, తొలి దశలో నాలుగు బెర్తులను పూర్తి చేసే క్రమంలో సౌత్ బ్రేక్ వాటర్ నిర్మాణం రెండు కిలోమీటర్లు, నార్త్ బ్రేక్ వాటర్ నిర్మాణం 250 మీటర్లు, డ్రెడ్జింగ్, రోడ్డు రైలు మార్గం, కాంపౌండ్ వాల్, పోర్టు కార్యకలాపాల ప్రధాన భవనాల నిర్మాణాల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, బందరు ఆర్డీవో ఎం వాణి, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, డిపిఓ నాగేశ్వరరావు నాయక్, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి టి శివప్రసాద్, మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ తులసీదాస్, రైట్స్ టీం లీడర్ విశ్వనాథం, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ తేజేశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

---

### ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికి తాగునీరు
# ఇదే ప్రభుత్వ ధ్యేయం

**కాగిత కృష్ణ ప్రసాద్..**



**పెడన, జూలై10 (ఆంధ్రపత్రిక) :** పట్టిసీమ లిఫ్ట్ నుంచి వచ్చిన నీటిని బుధవారం నాడు విజయవాడ ప్రకాశం బ్యారేజ్ వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి కృష్ణాజిల్లా సాగు త్రాగు నీటి అవసరాలకు నీరు విడుదల చేసే కార్యక్రమంలో పాల్గొన్న పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్. ఈ కార్యక్రమంలో కాగిత మాట్లాడుతూ గత ప్రభుత్వం సాగు త్రాగు నీటి విషయంలో నిర్లక్ష్యం వహించిందని, గత ప్రభుత్వ పాలనలో ఇరిగేషన్ ను 20 సంవత్సరాలు వెనక్కి నెట్టేసారని, ఇసుక మీద నలభై వేల కోట్లు ఎలా కొట్టేయొచ్చు భూములు మైన్స్ ఎలా లోబరుచుకోవచ్చు అనేదానిపైనే వైసిపి దృష్టి పెట్టింది అని విమర్శించారు. ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికి తాగునీరు, కొత్త ఆయకట్టుకు కూడా సాగునీరు ఇచ్చి మా ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర , నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి , ఎంపీ కేశినేని చిన్ని , ఎమ్మెల్యేలు బోండ ఉమ, మండలి బుద్ధ ప్రసాద్, ఎమ్మెల్సీ అశోక్ బాబు మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

### సీఐటియు డిమాండ్స్ డే సందర్బంగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట
# స్కీమ్ వర్కర్లు, కార్మికులు ధర్నా



**ఎ. కొండూరు, జూలై 10 (ఆంధ్రపత్రిక):** స్కీమ్ వర్కర్స్ సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటి యు డిమాండ్స్ డే సందర్భంగా ఎ. కొండూరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట స్కీమ్ వర్కర్లు కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి ఎ. కొండూరు మండల సిఐటియు కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు మాట్లాడుతూ కార్మికులుకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలని, అసంఘటీత కార్మికులు కు సమగ్ర చట్టం చేయాలని మండలంలో స్కీమ్ వర్కర్స్ని రాజకీయ వేధింపులుకు గురి చేసి తొలిగించ రాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల తహాశీల్దార్ షేక్ రియాజ్ హుస్సేన్ కు. అందజేశారు. ఈ ధర్నాలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎం. పద్మ, దుర్గ, వీరమ్మ, విఓఎ నాయకులు ఆళ్ళ ఉమాదేవి, పి.శ్రావణి, లక్ష్మి, వెంకటరమణ,విజయలక్ష్మి, వెంకా యమ్మ, కె.దుర్గ, గోపి, అంగన్వాడీ, విఓఏ ఆశా, స్వీపర్లు,మధ్యాహ్నం భోజనం,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

---

# హెల్మెట్తో ప్రాణాలకు రక్షణ

**భవానీపురం ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వరరావు**



**విజయవాడ పశ్చిమ, జూలై 10, (ఆంధ్రపత్రిక):** హెల్మెట్తో ప్రాణాలకు రక్షణ లభిస్తుందని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించటం ద్వారా తమ నిండు ప్రాణాలను కాపాడుకోవాలని భవానీపురం సెక్టార్ ట్రాఫిక్ సిఐ బి. వెంకటేశ్వరరావు తెలిపారు. హెల్మెట్ ధారణపై ఓ నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని బలితీసుకొంటుందని, ఆ నిర్లక్ష్యం ఓ కుటుంబాన్ని వీధి పాలు చేస్తోందని, అందుకే ప్రతి ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ (శిరస్త్రాణం) ధరించాలన్నారు. గొల్లపూడిలోని పోసాని నరసింహారావు చౌదరి జిల్లా ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిఐ బి. వెంకటేశ్వరరావు (బి.వి. రావు) మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు పోకుండా ఉండాలంటే అందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పిలుపు నిచ్చారు. ఓ ప్రమాదం జరిగిన సంఘటనలో పొరపాటుగా ఆ వ్యక్తి మృత్యువాత పడితే అప్పటి వరకూ ఎంతో ఆనందంగా వున్న ఆ కుటుంబ సభ్యులు మనోవేదన వర్ణనాతీతమన్నారు. రోడ్డు ప్రమాదానికి కారణం ఎక్కువ శాతం మానవ తప్పిదాలేనన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఎక్కువగా ప్రమాదాలు నివారించొచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధారణ విషయంలో అశ్రద్ధగా ఉండొద్దని సిఐ బి.వి. రావు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో భవానీపురం ఏరియా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. వేంకటేశ్వరరావుతో పాటుగా స్కూల్ హెడ్మాస్టర్ ఎల్. నాగలక్ష్మి , కమలేశ్వరరావు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

---

### మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ను కలిసిన
# వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి

**మైలవరం, జూలై 10 (ఆంధ్రపత్రిక):** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం తాడేపల్లిలోని వైయస్ జగన్ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురి మధ్య ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించిన అంశాలు, పార్టీ తాజా పరిస్థితి, రాబోయే రోజులలో పార్టీ అనుసరించాల్సిన వ్యవహారాలు, వ్యూహాలు తదితర అంశాలపై కొద్దిసేపు చర్చించుకున్నారు. అనంతరం మైలవరం నియోజకవర్గం లో పార్టీని పూర్తిస్థాయిలో పటిష్ట పరచాలని, పూర్వ వైభవం తీసుకురావాలని జగన్ మోహన్ రెడ్డి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డికి సూచించారు.



---

# ట్రిపుల్ ఐటీ ప్రాథమిక అభ్యర్థుల జాబితా విడుదల

**నూజివీడు,జూలై 10 (ఆంధ్రపత్రిక):** 2024-25 విద్యా సంవత్సరంకు సంబంధించి ఆర్జీయూకేటీ పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, మరియు ఒంగోలు క్యాంపస్ లో ప్రవేశాలకు సంబంధించి సాధారణ జాబితా అభ్యర్థుల ఎంపిక బుధవారం ఉదయం 11 గంటలకు ఆర్జీయూకేటీ ఛాన్స లర్ ఆచార్య కే.సి.రెడ్డి విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఆర్జీయూకేటీ రిజిస్టార్ ఆచార్య గోపాల రాజు, ఆర్జీయూకేటీ అడ్మిషన్స్ కన్వీనర్ ఆచార్య అమరేంద్ర కుమార్, నాలుగు క్యాంపస్ ల డైరెక్టర్లు మరియు ఆర్జీయూకేటీ ఇతర అధికారులు పాల్గొట్టారని ఈ సందర్భంగా నూజివీడు ఆర్జీయూకేటీ కార్యాలయవర్గం వారు సూచించారు.

---

# ట్రాన్స్ పార్మర్ ఆయిల్ పడి వ్యక్తికీ గాయాలు

**నూజివీడు,జూలై 10 (ఆంధ్రపత్రిక):** నూజివీడు పట్టణంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం తో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు. స్థానిక అప్సర థియేటర్ వద్ద ఉన్న హెవీ ట్రాన్స్ పార్మర్ నిర్వహణ లోపంతో ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలిన ట్రాన్స్ పార్మర్. రోడ్డుపై అది అయిదారు మీటర్ల దూరంతో వేరే జిమ్మిన ఆయిల్. అదే సమయంలో అటువైపుగా వెళుతున్న ఒక యువకుడి పై ఆయిల్ పడటంతో తీవ్ర గాయాలు. బాధితుని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించిన స్థానికులు

---

# కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

**స్కీం వర్కర్స్కి అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలి**




**మైలవరం, జూలై 10 (ఆంధ్రపత్రిక):** కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని స్కీం వర్కర్లకు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా బుధవారం సిఐటియు కార్యాలయం నుండి పంచాయతీ కార్యాలయం వరకు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయిస్తున్నాయని కనీస వేతన చట్టాన్ని అమలు చేయడం లేదని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత 44 లేబర్ చట్టాలను రద్దుచేసిందని నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకు వచ్చిందని ఈ చట్టాల వల్ల కార్మికులకు తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు. కనీస వేతనం నెలకు 26,000 చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పార్ట్ టైం, గెస్ట్ తదితర కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రెగ్యులర్ చేయాలని కాంట్రాక్టర్ మారిన కార్మికులను తొలగించరాదని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షురాలు ఆర్ వి పుష్పకుమారి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ శారద, ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు పి జ్యోతి, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కార్యదర్శి శేషమ్మ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు వీరమ్మ, పద్మ, సరోజినీ, బాయమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

---

### బయోమెట్రిక్ ద్వారానే
# ఎరువులను విక్రయించండి



**ఆగిరిపల్లి ,జులై 10 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండల వ్యవసాయ అధికారి పలగాని చెన్నారావు ఆధ్వర్యంలో ఎరువులు, పురుగుమందులు, విత్తనాల డీలర్స్ కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావు మాట్లాడుతూ ఎరువులను డీలర్లు అందరూ ఈ పాస్ మిషన్ ద్వారా బయోమెట్రిక్ విధానంలోనే ఎరువులు విక్రయించాలని, డీలర్లు అందరూ అధికృత డిస్ట్రిబ్యూటర్ ద్వారా మాత్రమే స్టాక్ ను పొంది రైతులకు విక్రయించాలని, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు నిర్వహణ సక్రమంగా ఉండాలని, ఎరువులు పురుగు మందులు కొన్న ప్రతి ఒక్క రైతుకు బిల్లు ఇవ్వాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయించాలని, విత్తన డీలర్లు కూడా ఇదేవిధంగా మైంటైన్ చేయాలని, మంచి కంపెనీవి విత్తనాలనే అమ్మాలని,అని సూచిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే రైతులకు కూడా తాము కొన్న పురుగు మందులు గాని, ఎరువులకు గాని విత్తనాల గాని ఖచ్చితంగా బిల్లు అడిగి తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎరువులు, పురుగుమందులు, విత్తనాల డీలర్లు పాల్గొన్నారు.

---

### తాసీల్దార్కు వినతి పత్రం సమర్పించిన
# రైతు సంఘం నాయకులు



**బంటుమిల్లి, జూలై 10 (ఆంధ్రపత్రిక):** బంటుమిల్లి మండల రైతు సంఘం ఆధ్వర్యంలో బంటుమిల్లి మండల తాసిల్దార్ వై .రవికుమార్కి రైతు సంఘంతరపున అర్జీ ఇవ్వటం జరిగింది. విషయములు ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రకటించిన రైతు పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు రైతులకు, కౌలు రైతులకు ఇవ్వాలని, రైతు సేవా కేంద్రాల ద్వారా నాణ్యమైన కాంప్లెక్స్ ఎరువులు, ఎరువులు ఇవ్వాలని, జింక్ సల్ఫేట్, టార్పాలిన్లు 50 శాతం సబ్సిడీపై రైతులకు, కౌలు రైతులకు ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు పైన పేర్కొన్నరైతాంగ సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, రైతుసంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్దన్ రావు రైతులు గౌరిశెట్టి వెంకటేశ్వరరావు, వెంట్రపాటిశ్యామసుందర్, గౌరి శెట్టి నారాయణరావు, ప్రసాద్ నాగిశెట్టి వెంకన్న బాబు, జెన్యావుల కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

---

### కాగిత కృష్ణ ప్రసాద్ పిఏ( పర్సనల్ అసిస్టెంట్)గా
# మూర్తి నియామకం పట్ల ఎస్.ఎస్.ఆర్. హర్షం

**బంటుమిల్లి, జూలై10 ఆంధ్రపత్రిక:** పెడన నియోజక వర్గం శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రభుత్వ వ్యక్తిగత సహాయకుడిగా ఎ.ఎస్ ఆర్ సి.మూర్తి నియమితులు కావడం పట్ల కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు హర్షం ప్రకటించారు. ప్రస్తుత ఎం. ఎల్. ఎ. కాగిత కృష్ణ ప్రసాద్ తండ్రి గారైన మాజీ శాసన సభ్యులు దివంగత కాగిత వెంకట్రావ్కి కూడా మూర్తి పి. ఏ.గా పనిచేశారని ఎస్. ఎస్.ఆర్. పేర్కొన్నారు. ఈ నియోజక వర్గం పట్ల మూర్తికి మంచి అవగాహన వుందన్నారు. ఈ నియోజక వర్గంలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి, నియోజక వర్గం అభివృద్ధికి పి.ఎ. మూర్తి శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్కు మంచి సలహాలు ఇవ్వాలని, పేద వర్గాలకు మేలు చేయాలని., శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్కు మంచి పేరు వచ్చే విధంగా పి. ఏ.మూర్తి కృషి చేయాలని ఆంజనేయులు సూచించారు.



---

### ద్విచక్ర వాహనదారులు
# హెల్మెట్ ధరించకపోతే శిక్షార్హులు



**బంటుమిల్లి, జూలై 10 (ఆంధ్రపత్రిక):** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించకపోతే శిక్షార్హులు అని బంటుమిల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్ మరియు మండల న్యాయ సేవా సాధికార కమిటీ చైర్మన్ ఎం భాస్కరరావు అన్నారు. బుధవారం రోడ్డు ప్రమాదాల నివారణ అంశంపై మండల న్యాయ సేవా సాధికారక కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ ఎం భాస్కర్ రావు తో పాటు బంటుమిల్లి కోర్టు బంటుమిల్లి బార్ అసోసియేషన్ సభ్యులు, మండల తాసిల్దార్ వై రవికుమార్, పోలీస్ శాఖ వారితో కలిసి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కోర్టు వద్ద నుండి బంటుమిల్లి అంబేద్కర్ సెంటర్ వరకు ఈ ర్యాలీ చేస్తూ రోడ్డు ప్రమాద నివారణలపై ప్రజలకు అవగాహన కల్పించేలా నినాదాలు చేశారు. హెల్మెట్ పెట్టుకోకపోతే శిక్ష అర్హులు అవుతారని నినాదించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో మెజిస్ట్రేట్ భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి ఏటా 40% రోడ్డు ప్రమాద ఘటనాల్లో తలకు గాయమై మరణాలు జరుగుతున్నాయి అన్నారు. అందుకు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వంటి వాటికి వాహనదారలు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనాలపై రోడ్డుపై వచ్చేటప్పుడు వారి కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు. అలాగే తహసిల్దార్ వై రవికుమార్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు యాళ్ళ సోమశేఖర్ (శ్యాంబాబు), పళ్లెం వీర వెంకటేశ్వరరావు, ఆర్ ఐ శేఖర్, ఏఎస్ఐ చందన మురళి మరియు కోర్టు, రెవెన్యూ, పోలీస్ శాఖల సిబ్బంది ఉన్నారు.

---

### నిరుపేద విద్యార్థినిలకు
# ల్యాప్ ట్యాబ్లు పంపిణీ

**ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు**



**తిరువూరు, జూలై 10( ఆంధ్రపత్రిక):** బీటెక్ చదువుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన 17 మంది విద్యార్థినీలకు బుధవారం తిరువూరు పట్టణంలోని దారా పూర్ణయ్య టౌన్ షిప్ లోని తన స్వగృహం వద్ద ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ల్యాప్ ట్యాబ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో తిరువూరు నియోజవర్గ వ్యాప్తంగా పదో తరగతిలో లో 500 మార్కులు సాధించిన విద్యార్థులకు రూ 10,000ల చొప్పున ప్రోత్సాహక బహుమతి అందజేసినట్లు ఆయన తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్లో అధిక మార్కులు సాధించి బీటెక్ చదువుతున్న విద్యార్థినీలకు ప్రోత్సహించడం కోసం ల్యాబ్ ట్యాప్లో అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. చదువే కుటుంబాన్ని పేదరికం నుండి బయటపడేస్తుంది అనే నినాదంతో చదువుకుంటున్న యువతకు భవిష్యత్తులో కూడా ఎల్లవేళలా రాజకీయాలకు అతీతంగా విద్యార్థులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పేదరికంలో ఉన్న తమని ప్రోత్సహించి భరోసా కల్పించి తమకు ల్యాబ్ ట్యాప్లో అందజేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు విద్యార్థినిలు ధన్యవాదాలు తెలియజేశారు.

---

# మండల తహసిల్దార్కు వినతి పత్రం



**ఆగిరిపల్లి, జూలై 10 ఆంధ్రపత్రిక :** ఆగిరిపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద మండల సిఐటియు నాయకులైన రాజులపాటి చంటి, సత్తు కోటేశ్వరరావు, ముత్యాల నరేష్ ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ ఆశ వర్కర్లు తమ కోరికల మేరకు నిరసన తెలియజేసి, వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్తు కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు, అంగన్వాడీ వర్కర్లకు పని భారం తగ్గించాలని, ఉద్యోగ భద్రత కనిపించాలని, జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరమని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఎస్ సునీత, సిహెచ్ నీలాంబరి,అంగన్వాడీ వర్కర్స్ నాయకురాలు సిహెచ్ పుల్లమ్మ, జి సూర్యకళ మొదలగు వారు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో కాంస్య పథకం సాధించిన సెయింట్ ఆన్స్ విద్యార్థి



**వేటపాలెం, జూలై 10 (ఆంధ్రపత్రిక):** ఇటీవల తమిళనాడు రాష్ట్రం సేలంలోని మహాత్మా గాంధీ స్టేడియంలో జరిగిన 3వ జాతీయస్థాయి సీనియర్ ఫిమేల్ క్యాటగిరిలో జరిగిన క్యెరుగి పోటీలలో సెంటెన్స్ విద్యార్థిని కాంస్య పథకం సాధించినట్లు కళాశాల సెక్రెటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాం డెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రకటనలో తెలిపారు. బుధవారం జరిగిన ప్రశంసా కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ తమ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో సైబర్ సెక్యూరిటీ బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న పండరబోయిన భానురేఖ జాతీయస్థాయిలో పతాకాన్ని సాధించడం ఎంతో సంతోషదాయకమన్నారు. గతంలో ఇదే విద్యార్థి జెఎన్టియుకె తరఫున అమృత్ సర్ లోని గురునానక్ దేవ్ యూనివర్సిటీలో జరిగిన అంతర్ విశ్వవిద్యాలయాల తైక్వాండో పోటీలలో పాల్గొని ప్రశంసలు పొందిందన్నారు. తమ సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లో విద్యార్థులకు విద్యతో పాటు వివిధ క్రీడల్లో ఆసక్తి గల వారిని ప్రోత్సహిస్తుంటారన్నారు. కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి డాక్టర్ ఎం రమేష్, అక్రిడేషన్ డైరెక్టర్ డాక్టర్ సి సుబ్బారావు, వివిధ విభాగాధిపతులు, పిడీ అన్నం శ్రీనివాసరావు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి

## గ్రామ వార్డ్ సచివాలయం శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి వినతి



**గుంటూరు : జులై 10( ఆంధ్రపత్రిక ):** వెలగపూడి లోని స్టేట్ సెక్రటేరియట్ నందు గ్రామ వార్డ్ సచివాలయం శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి నీ మంత్రి కార్యాలయం నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వార్డ్ సచివాలయం శానిటేషన్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు అసోసియేషన్ 166/2020 రాష్ట్ర నాయకులు కలిసి పితాని ప్రసాద్ ఆధ్వర్యంలో వార్డ్ సచివాలయం ఎన్విరా న్మెంట్ కార్యదర్శులు సమస్యలు కూలంకుషంగా వివరించి వీలు అయినంత త్వరగా పరిష్కరించాలి మరి ముఖ్యంగా మహిళా ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు ఎదుర్కుంటున్న సమస్యలు ప్రత్యేక చొరవతో పరిగణన లోకి తీసుకొని న్యాయం చేయాలని కోరటం జరిగింది. విపులంగా మంత్రికి వివరిస్తూ మరి ముఖ్యంగా GO no 423 రద్దు చేయాలి అని,పని వేళలు అందరూ ప్రభుత్వ ఉద్యో గులు, అందరూ గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగులు మాదిరి గా ఉదయం 10.30 నుండి సాయత్రం 5 గంటలు వరకు ఏర్పా టు చేయాలి అని, మునిసిపాలిటీ సానిటరీ మేస్త్రీ చేసే విధులు నుండి ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు ను విముక్తి కలిగించాలి అని, నిరక్షరాస్యులు చేయగల లేదా 7 వ తరగతి అర్హత తో గల మునిసిపాలిటీ సానిటరీ మేస్త్రీ చేయాల్సిన విధులు నుండి ఎన్విరాన్మెంట్ కార్యదర్శుల ను తొలిగించి డిగ్రీ అర్హతగా ఆ పై అర్హతగా ఉన్న వివిధ రకాల బాధ్యతలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫారెస్ట్ ఎన్విరాన్మెంట్ శాఖ, మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ, ఫుడ్ కంట్రోల్ ,వాతావరణ శాఖ, మున్సిపల్ శాఖ లు తో పాటుగా ఇంకా విద్య అర్హత ఆధారంగా చేసుకొని అవకాశం అన్న అన్ని డిపార్ట్మెంట్ లు లోకి డిగ్రీ ఆ పై అర్హత గా గల విధులు తో కూడిన జాబ్ చార్ట్ ఏర్పాటు చేయాలి అని, 5 ఏళ్లుగా సర్వీస్ పూర్తి చేసినవారికి లైన్ డిపార్ట్మెంట్ లలో తో పాటు మిగతా అవకాశం అన్న అర్హత తగిన విధంగా మిగతా డిపార్ట్మెంట్ లలో కి తీసుకోవాలి అని కోరటం జరిగింది. మరి ముఖ్యంగా వెంటనే 7 వ తరగతి అర్హత గల మున్సిపల్ సానిటరీ మేస్త్రీ చేసే విధులు ఉన్నత విద్య అర్హత గల వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు ద్వారా చేయిస్తు న్నారు కనుక వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు ను మునిసిపల్ సానిటరీ మేస్త్రీ విధులు నుండి విముక్తి కలిగించి నియామకం నిబంధనలు అనుగుణముగా గౌరవ ప్రదమైన విధులు అప్పగించాలి అని కోరటం జరిగింది, వీటిపై మంత్రి అన్ని సానుకూలం గా విని అర్థం చేసుకొని బదులు ఇస్తూ ఈ వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు సమస్య ఇప్పటికే నా దగ్గర ఉంది అని, ఈ సమస్య ను పాలసీ విషయంగా పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వము తో చర్చించి న్యాయం జరిగేలా చూస్తాను నీ తెలియ జేయటం జరిగింది. అదే విధంగా అన్ని విషయాలు గౌరవ మంత్రి వర్యులు స్వయంగా నోట్ చేసుకుని మి రిప్రెజెంటేషన్ ను ప్రభుత్వ ము పరిగణనలోకి తీసుకుంటుంది అని,మహిళా ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు ఎంత మంది ఉన్నారు అనే విషయం ప్రత్యేకంగా నోట్ చేసుకుని పరిగణన లోకి తీసుకుంటామని తెలియ జేశారు. ఈ కార్యక్రమము లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వార్డ్ సచివాలయం సానిటషన్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శుల రాష్ట్ర నాయకులు చింతల రాజ్ కుమార్, కె బుల్లియ్య, బెజ్జం దుర్గారావు, బిక్షాలు, శాలిని, బండారు శ్రీనివాస్, అయ్యన్న పాత్రుడు ఇతర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ప్లాట్‌ఫామ్ 65లో ప్రత్యేక రాగి సంగటి- నాటు కోడి

## లెమన్ వెజిటబుల్ క్లియర్ సూప్‌తో వర్షాకాలాన్ని ఆనందించండి



**విజయవాడ,జులై 10( ఆంధ్రపత్రిక ):** వర్షాకాలం ముంచెత్తడం తో, భారతదేశ అతిపెద్ద రైలు నేపథ్య రెస్టారెంట్ అయిన ప్లాట్ ఫామ్ 65, మాన్సూన్ స్పెషల్స్ మెనూని ఆవిష్కరించింది. ఈ మెనూలో మాన్సూన్ స్పెషల్ లెమన్ వెజిటబుల్ క్లియర్ సూప్ మరియు రాగిసంగటి- నాటుకోడి కూర హైలైట్‌గా ఉంటాయి. ఇవి ఆరోగ్యం, రుచి సంపూర్ణ సమ్మేళనాన్ని వాగ్దానం చేస్తాయి. ఈ సీజనల్ ఆనందాలను రుచి చూడాలనుకునే వినియోగదారుల కోసం, ఈ వర్షాకాలం అంతా కూడా లెమన్ వెజిటబుల్ క్లియర్ సూప్, రాగిసంగటి–నాటుకోడి కూర ప్లాట్‌ఫామ్ 65లోని మొత్తం 11 బ్రాంచ్‌లలో ప్రత్యేకంగా అందు బాటులో ఉంటాయి. తేలికపాటి ఆకలిని చల్లార్చుకోవాలన్నీ లేదా సుష్ఠుగా భోజనాన్ని ఆస్వాదించాలనుకున్నా, ఈ వంటకాలు మీ మనస్సులపై చెరిగిపోని శాశ్వత ముద్ర వేయడం ఖాయం. ప్లాట్‌ఫామ్ 65లో కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ చెఫ్ చెఫ్ వీహెచ్ సురేష్ తాజాదనం అందించేలా, వెచ్చదనం కలి గించేలా, రెండింటి సమ్మేళనంగా లెమన్ వెజిటబుల్ క్లియర్ సూప్ మరియు రాగిసంగటి– నాటుకోడి కూర ను చక్కగా రూపొందించారు. లెమన్ వెజిటబుల్ క్లియర్ సూప్ అనేది సువాసనతో కూడిన 4 కప్పుల వెజి టబుల్ బ్రోత్ ను బాగా మరిగించడంతో మొదలవుతుంది. సన్నగా పొడువుగా కట్ చేసిన 1 తాజా క్యారెట్, 1 చిన్న బెల్ పెప్పర్ (క్యాప్సికమ్),౾ కప్పు తరిగిన పచ్చి బఠానీలు, 2 వెల్లుల్లి రెబ్బలు, 2 టేబుల్ స్పూన్ల నిమ్మరసం,౾ కప్పు సన్నగా తరిగిన క్యాబేజీలను జోడించి, సిమ్ లో బాగా ఉడికిస్తారు. ఆ తరువాత సూప్ రుచిగా ఉండేందుకు ఉప్పు, మిరియాలు జోడిస్తారు. నాటుకోడి కూరతో కూడిన రాగిసంగటి అనేది సంప్రదాయ కోడి కూరతో కూడిన రాగి (ఫింగర్ మిల్లెట్) మరి యు అన్నం సరైన మిశ్రమంతో రూపొందించబడిన జావ వంటి వంటకం. ఈ సంప్రదాయ వంటకం 1 కప్పు రాగి, 1 కప్పు బియ్యాన్ని విడిగా నానబెట్టి, తర్వాత వాటిని కాస్తంత కచ్చపచ్చగా గ్రైండ్ చేసుకోవడంతో ప్రారంభమవుతుంది. ఈ మిశ్రమాన్ని కచ్చితమైన నీటి కొలతతో రుచికి ఉప్పు జోడించి తక్కువ వేడితో వం డుతారు. ఇది సౌకర్యవంతమైన ఆహారంగా, క్రీమ్ తరహాలో ఉంటుంది. అధిక కాల్షియం, ఐరన్, ఫైబర్ కంటెం ట్‌కు ప్రసిద్ధి చెందిన రాగి వర్షాకాల వాతావరణానికి పూర్తిగా అనువైంది.

# ఏపీ గ్రామ వార్డు సచివాలయ శాఖ సమస్యలపై వినతిపత్రం



**కలిదిండి జులై 10( ఆంధ్ర పత్రిక ):** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం డెమోక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ గ్రామ వార్డు సచి వాలయ ఉద్యోగుల సంఘం ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్ , పరిశ్రమల మంత్రి నారా లోకేష్ ని, మరియు ఏపీ గ్రామ వార్డు సచివాలయ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామిను మంగళవారం సెక్రటరీయట్ లో కలిసి విడిగా సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చామని డెమోక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపా రు. ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులం దరికీ శాఖా పరమైన ప్రమోషన్లు, ప్రకటించుట, అన్ని రకాలైన బదిలీ లకు త్వరితగతిన అవకాశం కల్పించుట, ఐదు సంవత్సరములు సర్వీస్ పూర్తయిన ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులందరికీ 29 వేల రూపాయలు బేసిక్ పే స్కేలు అమల పరుచుట కొరకు విజ్ఞప్తి చేశామని గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు సమస్యలు పరిష్కారం కొరకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి సంచలు తరగతులు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ సచివాలయ ఉద్యోగులు ఫీల్డ్ వర్కర్లకు టీఏడీఏలు ఇవ్వాలని మంత్రికి వివరంగా నిర్వహించుకు న్నారని తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు జి జోసెఫ్ కిషోర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుగుబిల్లి కిరణ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం సత్యనారాయణ, పాల్గొన్నారు. గౌరవ మంత్రి వర్యులు సంస్థలు పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ ఎం సత్యనారాయణ పత్రిక ముఖంగా తెలియజేశారు.

# ఉచిత ఇసుకతో నిర్మాణ రంగానికి ఊతం

## పొన్నూరులో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన భవన నిర్మాణ కార్మికులు- నేతల చిత్ర పటాలకు పాలాభిషేకం



**పొన్నూరు, జులై 10 (ఆంధ్రపత్రిక) :** ఉచిత ఇసుక విధానం వలన భవన నిర్మాణ రంగానికి ఊతం అని పొన్నూరు తెదేపా పట్టణ అధ్యక్షుడు పఠాన్ అహ్మద్ ఖాన్ అన్నారు.బుధవారం స్థానిక ఐలాండ్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో చెప్పిన విధంగా ప్రభుత్వం మాట నిలబెట్టుకుంది అన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు భవన నిర్మాణ రంగానికి చేయూత అం దించడం పట్ల ధన్యావాదాలు తెలిపారు.ఇసుక అందుబాటులో ఉంటేనే ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతాయన్నారు.దీని వలన కార్మికులకు చేతి నిండా పని దొరుకుతుంది అని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన నేతల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేనా, బీజేపీ తెదేపా నాయకులు,కార్యకర్తలు,కార్మికులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రికి బీరువా బహుకరణ




**నూజివీడు ,జులై 10 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సర్జికల్ వార్డ్ కి నూజివీడు పట్టణం రజకపేటకి చెందిన రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఆపిసర్ నారాయణపురపు కుమార్ శ్రీ షిర్డీ సాయి నిరుపేదల సేవ సమితి తరుపున బీరువాని బుధవారం బహుకరించారు. ఏరియా ఆసుపత్రి ప్రముఖ వైద్యధికారి ఎమ్మెస్ సర్జన్ వి శ్రీనివాస్ అందిస్తున్న ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఈ బీరు వాని బహుకరించడం జరిగిందని బహుకరణ దాత నారాయ ణపు రపు కుమార్ అన్నారు. సర్జికల్ వార్డులో రికార్డులు భద్ర పరిచే సౌల భ్యం కోసం ఈ బీరువాని అందించడం జరిగిందన్నారు. ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు అందజేత



**కైకలూరు జూలై 10( ఆంధ్రపత్రిక):** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను అందజేసిన మాజీ మంత్రివర్యులు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీని వాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభు త్వ అందించే పథకాలను సద్వినియోగం చేసుకుని మంచి ఉన్నతమైన చదువులు చదివి మంచి పేరు తెచ్చుకోవాలని విద్యార్థులను కోరారు.

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో క్యాంపైన్ నిర్వహణ

# 117 జీవో రద్దు కోసం కృషి చేస్తాం

## పిఆర్టియు జిల్లా అధ్యక్షులు పెద్దిబోయిన శ్రీనివాసరావు



**మచిలీపట్నం జూలై 10 (ఆంధ్రపత్రిక):** పి ఆర్ టి యు కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో బందరు మండలంలో పిఆర్టియు జిల్లా, మం డలా ల నాయకులు పాఠశాలలు సందర్శించి క్యాంపెయిన్ కార్యక్ర మం నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ సమస్యలు తెలుసు కున్నారు. కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తుందని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు పెద్దిబోయిన శ్రీనివాస రావు తెలిపారు. 117 జీవో రద్దు కోసం కృషి చేస్తామని అన్నారు. బందరు మండలంలో ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశా లలను గత రెండు రోజులుగా విస్తృతంగా పర్యటిస్తున్నామని ఉపాధ్యాయుల నుండి అనూహ్యమైన స్పందన లభిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా పర్యటనలు విస్తృతపరిచి ఉపాధ్యాయ సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తామని శ్రీనివాసరావు అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం, భద్రత, లక్ష్యంగా పిఆర్టియు శాఖ కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యా యులకు, ఉద్యోగులకు, పెన్షనర్లకు, ఐ . ఆర్. మంజూరుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని, అన్నారు. త్వరలో మనం శుభవార్త వింటామని ఈ సందర్భంగా తెలిపారు.అలాగే తెలుగు మీడియం, ప్రమోషన్స్ బదిలీలు తదితర అంశాలపై ప్రభుత్వంతో చర్చించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, పి ఆర్ టి యు నాయకులు పాషా, రాజు, కే ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని ప్రభావితం చేసే సామాజిక అంశాలను సినిమాలు స్పృశించాలి

## తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్



**గుంటూరు,జూలై 10 (ఆంధ్రపత్రిక):** వినోదంతో పాటు సామాజిక అంశాలను స్పృశించాలి సినిమాలు రాయాలని గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం గుంటూరు నాజ్ థియేటర్ లో భారతీయుడు 2 చిత్రం విడుదల సందర్భంగా సురేష్ ఫిలిమ్స్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సురేష్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్ జిల్లా మేనేజర్ మాదాల రత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ మాట్లాడుతూ సమాజం గురించి ఆలోచించే గొప్ప చిత్రంగా భారతీయుడు 2 విడుదల అవుతుందన్నారు. అవినీతి రహిత సమాజ స్థాపన లక్ష్యంగా సమాజానికి మంచి సందేశాన్నిస్తూ తీసిన సినిమా భారతీయుడని గతంలోనే తీసిన భారతీయుడు సినిమా అనేక మందికి స్ఫూర్తిని నిపింది అని అదే ధోరణిలో నేటి సమాజంలో జరుగుతున్న సంఘటనలకు అనుగుణంగా రూపొందిస్తున్న భారతీ యుడు 2 సినిమా కూడా సమాజానికి ఒక సందేశాత్మకంగా ఉంటుందని ఆశ భావం వ్యక్తం చేశారు. సురేష్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్ మాదాల రత్తయ్య మాట్లాడుతూ భారతీయుడు 2 చిత్రం ప్రత్యేకతను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ భారతీయుడు 2 చిత్రం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సినీనటి శోభారాణి, టిడిపి నాయకులు కనకారావు, నాజ్ థియేటర్ అధినేత లియకత్ ఆలీ, చిత్ర పంపిణీదారులు పాల్గొన్నారు.

# పేద బ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనముల కరపత్రముల ఆవిష్కరణ



**గుంటూరు,జూలై 10 (ఆంధ్రపత్రిక):** స్థానిక బ్రాడీపేట 1/13 లో ఉన్న బ్రాహ్మణ సేవా సమితి కార్యాలయంలో ఈరోజు పేద బ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనములు అందజేయుటకు కరపత్రముల ఆవిష్కరణ జరిగింది. అధ్యక్షులు లక్ష్మీపతి మాట్లాడుతూ బ్రాహ్మణ సేవా సమితి గత 40 సంవత్సరములుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని దానిలో భాగంగా ఉపకార వేతనములు కూడా అందజేస్తున్నట్లు తెలియజేశారు. 2024- 25 సంవత్సరమునకు కూడా కాలేజీలో చదువుతున్న వారికి ఉపకార వేతనములు అందజేయ సంకల్పించామని తెలియజేశారు. కావున అర్హులైన బ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులు కార్యాలయమునకు వచ్చి అప్లికేషన్ పొందవచ్చు అని తెలియజేశారు. కార్యదర్శి తుళ్లూరు ప్రకాష్ మాట్లాడుతూ కాలేజీలో చదువుతున్న ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్, సి ఏ తదితర కోర్సులు చదువుతున్న వారికి ఆగస్టు నెల 17వ తారీకు వరకు సమితి కార్యాలయంలో అప్లికేషన్లు అందజేస్తామని తెలియజేశారు. ఆగస్టు 25వ తారీఖున అప్లికేషన్లు పరిశీలన జరుగుతుందని తెలియజేశారు. సెప్టెంబర్ ఒకటో తారీఖున ఉపకార వేతనాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపకార వేతనముల చైర్మన్ జీవీఎల్ఎన్ సంజీవరావు, కోశాధికారి కర్లపాలెం బాలకృష్ణ, సభ్యులు, నందిరాజు పాండురంగారావు, ఎం. రామ్ గోపాల్ ఏ. మంగాదేవి తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరములకు ఉపకార వేతనాలు కమిటీ చైర్మన్ జి.సంజీవ్ రావు 9441655888 సంప్రదించవచ్చని కార్యదర్శి తెలియజేశారు.

# మచిలీపట్నం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకును పరిరక్షించండి

## జిల్లా కలెక్టర్‌కు మచిలీపట్నం న్యాయ వాదుల సంఘం మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ వినతి పత్రం సమర్పణ



**మచిలీపట్నం,జూలై 10 (ఆంధ్రపత్రిక):**ఎంతో ఘన చరిత్ర కలిగి నిరుపేదలకు ఆర్థికంగా సహాయ పడి న మచిలీపట్నం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లో నేడు పూర్తిగా స్తంభించిపోయిన లావాదేవీలపై తక్షణమే ప్రత్యేక అధికారిని నియమించి విచారణ చేపట్టాలని న్యాయవాదుల సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ జిల్లా కలెక్టర్ ను కోరారు. బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ నగరంలో పేదవారికి ముఖ్యంగా నగర కార్పొరేషన్ లో పనిచేసే కార్మికు ల కోసం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎంతగానో ఉపయోగపడేదని, అది నేడు అవినీతి కూపంలో మునిగి పోయిందని బాలాజీ ఆరోపించారు. మచిలీ పట్నం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో అవకతవ కలు జరుగుతున్నా జిల్లా కో ఆపరేటివ్ అధికారులు కూడా స్పందించకపోవడం విచారకరమని అన్నారు. గతంలో చార్మినార్ బ్యాంక్ లో డిపాజిట్ లు చేసి ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన అర్బన్ బ్యాంకు దరిమిలా విపరీతమైన రాజకీయ జోక్యంతో బ్యాంకు కస్టమర్లకు అందుబాటులో లేకుండా పోయిందని ఆరోపించారు.చార్మినార్ కోపరేటివ్ అర్బన్ బ్యాంకులో డిపాజిట్లు వేయవద్దని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు లేఖ ద్వారా తెలియపరిచినా కేవలం అధికారుల స్వలాభం కోసం కోట్ల రూపాయల్లో డిపాజిట్లు చేసి బ్యాంకు దివాలాకు పునాది వేసిన ఉద్యోగస్తులను నేటికీ అరెస్టు చేయకపోవడం,క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. ఫిక్స్ డిపాజిట్ల పై రుణ పథకంలో డిపాజిట్ లు లేకుండానే లక్షల రూపాయలు డ్రా చేసినా బ్యాంక్ అధికారి వ్రాతపూర్వకంగా తప్పు చేసినట్లు తెలియ వచ్చినా పాలకవర్గం కొమ్ము కాయడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. బ్యాంకు వ్యవహారం అంతా ఆరోపణ లను ఎదుర్కొం టున్న వ్యక్తికే అందజేయడం ఎంతవరకు సమంజసం? అని బాలాజీ ప్రశ్నించారు .బంగారు రుణాలకి సంబంధించి అప్పటి కో ఆపరేటివ్ అధికారి గోల్డ్ ప్యాకెట్లు తెప్పించగా రెండు గోల్డ్ లోన్ ప్యాకెట్లు తక్కువగా ఉండటం గుర్తించిన అధికారులకి బ్యాంకు అప్రైజర్ డబ్బులు కట్టడం జరిగిందని బాలాజీ తెలిపారు .గోల్డ్ లోన్ లో జరిగిన బినామీ గోల్డ్ లోన్ కి సంబంధించి అప్పటి పీరియాడికల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ రిపోర్టులో వ్రాసిన షోకాజ్ నోటీసు జారీ చేసినా నేటికీ ఎంక్వయిరీ పూర్తి చేయకుండా క్రమశిక్షణ చర్యలు అమలు చేయకుండా అడ్డుపడడం రాజకీయ ఒత్తిడి కాదా? అన్నారు. గతంలో అర్బన్ బ్యాంకు అధ్యక్షులుగా పనిచేసిన వారే వారి బంధువులను ఉద్యోగస్తులుగా ఏర్పాటు చేసుకుని బ్యాంకు నిధులను, విధులని దుర్వినియోపరచడం జరిగిందని అన్నారు.

బ్యాంక్ నిధులు పరిరకించాలని బాలాజీ డిమాండ్ చేసారు .బ్యాంకు లావాదేవీలకు సంబంధించి ఇద్దరు ఉద్యోగస్తులకు జాయింట్ గా చెక్ పవర్ ఇచ్చారని,ఒక ఉద్యోగి మెడికల్ లీవ్ లో వెళ్ళటం వలన చెక్ పవర్ లేదని రెండో ఉద్యోగి కస్టమర్లను ఇబ్బంది పెడుతున్నారని తెలియజేశారు .వృద్ధులు తమ డిపాజిట్లను బ్యాంకులో వేసుకుని తిరిగి తమ డిపాజిట్ల కోసం కాళ్లు అరిగేలాగా తిరుగుతున్నారని ఆవేదన చెందారు.ఇటీవల బ్యాంక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, కొంతమంది ఉద్యోగస్తులు సామూహి కంగా రాజీనామా చేయడానికి గల కారణాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అర్బన్ బ్యాంక్ పరిరక్షించాలని ప్రజల కోసం ఏర్పాటు చేసిన అబ్యాంక్ నిధులను అవకతవకలు లేకుండా బ్యాంకు కస్టమర్లకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కో ఆపరేటివ్ అధికారి తక్షణమే స్పందించి అర్బన్ బ్యాంక్ పై ఏసీబీ దర్యాప్తుకు ఆదేశించాలని బాలాజీ డిమాండ్ చేశారు.

అర్బన్ బ్యాంకును రాజకీయ నాయకులకు దూరంగా ఉంచాలని, బ్యాంకును నమ్ముకున్న కస్టమర్లకు న్యాయం జరిగే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను బ కోరారు.అర్బన్ బ్యాంకు డిపాజిట్ల పై సమగ్ర నివేదిక ప్రజలు కి తెలియపరిచి వెంటనే స్పెషల్ అధికారి ని నియమించి బ్యాంకుని సంరక్షించాలని డిమాండ్ చేసారు. త్వరలో రాష్ట్రహైకోర్టు ద్వారా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని బాలాజీ తెలియజేశారు.

## బాపట్ల అభివృద్ధికి

# సమిష్టిగా పని చేయాలి







### పునరుద్ఘటించిన మంత్రి గొట్టి పాటి

### నాయకులకు ఘన స్వాగతం పలికిన అధికారులు

### సుపరి పాలన అందించాలి మంత్రి అనగాని

**బాపట్ల, జులై 10 (ఆంధ్రపత్రిక) :** అందరూ కలిసికట్టుగా పని చేస్తే బాపట్ల జిల్లా అభివృద్ధి సాధ్యమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. తొలుత అధికారుల నుంచి ప్రజా ప్రతినిధులకు ఘన స్వాగతం లభించింది. అధికారులంతా ప్రజా ప్రతినిధులకు పరి చయం చేసుకున్నారు. అనంతరం జల వనరులు, వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యశాఖ, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖల పనితీరుపై సమీక్ష జరి గింది. అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి రవికు మార్ కోరారు. పరిపాలనలో సుదీర్ఘ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం పనిచేస్తున్నారని చెప్పారు. అత్యవసరమైన పనులపై అధికారులు దృష్టి సారించాల న్నారు. విద్యుత్ సరఫరాలో అంత రాయం లేకుండా అధికారులు చూడాలని, పెండింగ్ లో ఉన్న కనెక్షన్లు తక్షణమే ఇవ్వాలన్నారు. తాగునీటి కొరత ఉన్నందున పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి తాగునీరు విడుదలైతే నీటి చౌర్యం జరగకుండా అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా 90 వేల ఎకరాలకు సాగునీరు, లక్షలాది మందికి తాగునీరు అందించే గుండ్లకమ్మ నదిపై మల్లవరం డ్యాం గేట్లు లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. డ్యాంలో మత్స్య సంపదపై ఆధారపడి వేట సాగిస్తున్న రెండువేల మంది వీధిన పడ్డారని చెప్పారు. వర్షాలకు వరద నీరు వచ్చేలోగా గేట్లు ఏర్పాటు చేసి గుండ్లకమ్మకు పూర్వ వైభవం తీసుకురావాలని సూచించారు. బాపట్ల జిల్లాలో గనులు, ఆక్వా, టెక్స్ టైల్స్ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు నందిస్తుంద న్నారు. తద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తూ... నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నిర్వీర్యం అవుతున్న వ్యవస్థలను జీవంతో నింపడానికి యంత్రాం గం కలిసి పనిచేయాలని మంత్రి రవికుమార్ చెప్పారు. ఇసుక సమ స్య లేకుండా ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఈ విధానం పక్కదారి పట్టకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని తిమ్మాయపాలెం, రామాయపాలెం, దర్శి వెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జి కింద జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు అరికట్టాలని కోరారు. తాగునీటి చెరువులలో అక్రమంగా ఇసుక తవ్వకాలతో ప్రమాదం పొంచి ఉందని తెలిసినప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. పబ్లిక్ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కాల్వల కట్టలు దెబ్బతింటుంటే అధికారులు పట్టించుకోలేదని, తక్షణమే విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. గుండ్లకమ్మ నది, సింగరకొండ చెరువులో బినామి వేటగాళ్లను నియంత్రించాలన్నారు. సిపిడబ్ల్యు స్కీములు అధ్వానంగా ఉన్నాయని, గుత్తేదారులకు కోసం టెండర్లు పిలిచి పనులు చేపించే విధానం మానుకోవాలని అధికారులను హెచ్చరించారు. జిల్లాలో ఒక్క స్కీము సరిగా పనిచేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాలలో ఫిల్టర్లు మార్చకపోవడంతో నీరు శుద్ధి కావడం లేదని, నాణ్యతలేక కలుషిత నీరు వస్తుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయంతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ ప్రక్రియ తొలిరోజు 97% పురోగతి సాధించిందన్నారు. బాపట్ల జిల్లా ప్రజలకు సుపరిపాలన అందించేలా జిల్లా అధికారు లంతా కలిసికట్టుగా పనిచేయాలని ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలోనే నెంబర్ వన్ జిల్లాగా బాపట్లను అభివృద్ధి చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. నిజాంపట్నంలోని ఆక్వా పార్క్ నిర్మాణానికి అడ్డంకులన్నీ తొలగించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆక్వా రంగం మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి నీరు విడుదల గాకముందే తూటి కాడ, పూడికతీత, కాల్వల గట్లు బలోపేతం, మరమ్మత్తు పనులు నాణ్యతతో చేపట్టాలన్నారు. కాల్వలపై సరిగా గేట్లు లేవని, లస్కర్లు లేని విషయాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. తాగునీటి చెరువులలో పనులు ముందస్తు ప్రణాళికతో తొలగించాలన్నారు. తాగునీటి చెరువులలో పనులు ముందస్తు ప్రణాళికతో తొలగించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆలోచనలు కింద స్థాయి వరకు తీసుకువెళ్లాలన్నారు. ఇచ్చిన హామీలను తక్షణమే అమలులోకి తెచ్చారని ప్రశంసించారు. పింఛన్ లు రూ.4 వేలకు పెంచిన ఘనత టిడిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రజలందరినీ భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను వెనువెంటనే రద్దు చేసినట్లు వివరించారు. త్వరలో ప్రజలందరికీ కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తామన్నారు. పేదవాడు కడుపునిండా తినటానికి ఆగస్ట్ నెలలో 183 అన్నా క్యాంటీలను ప్రారంభిస్తున్నాం, మండల స్థాయిలోనూ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. యువతకు మంచి భవిష్యత్తు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ సెన్సెస్ ను చేపట్టబోతున్నామని తెలిపారు. ప్రజల ఇబ్బందులు తొలగించాలని, గ్రీవెన్స్ సెల్ లో వచ్చిన అర్జీలకు అధికారులు స్పందించి తక్షణమే పరిష్కారం చూపాలన్నారు. ఇందుకోసం అధికారులంతా టీం వర్క్ చేస్తే మంచి ఫలితం వస్తుందన్నారు. వైద్యశాఖపై ఫిర్యాదులు వస్తున్నాయని, సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రజల కోసం అందరికీ అందుబాటులో ఉంటాం, ఏ సమస్యలున్నా మా దృష్టికి తీసుకురావాలని కోరారు. జిల్లాలోని సమస్యలన్నిటిని ఆరోగ్యకరమైన వాతావరణంలో పరిష్కరించుకుందామని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అమలు చేయడానికి అధి కారులు సిద్ధంగా ఉండాలని పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ చెప్పారు. యువతలో నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. లోటు పూడ్చుకునేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు కల్పిస్తే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రాథమిక విద్యా, వైద్య, పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందన్నారు. ఆ దిశగా అధికారులు దృష్టి సారించాలన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఎంతో సహకరిస్తున్న నేపథ్యంలోబాపట్ల అభివృద్ధిలోకి వస్తుందన్నారు.

వ్యవసాయం, ఆక్వా రంగాలపై ఆధారపడిన బాపట్ల జిల్లాను అగ్రగామిగా తీసుకు వెళ్లడానికి అధికారులు, ప్రజాప్రతినిధులంతా సహకరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. 15.86 లక్షల జనాభా కలిగిన బాపట్లకు పారిశ్రామిక, పర్యాటక రంగాలలో అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. కృష్ణ, గుండ్లకమ్మ నది జలాలపై బాపట్ల ఆధారపడి ఉందన్నారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతం జల వనరులు తక్కువగా ఉండడంతో పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి నీటి విడుదలకు ఎదురుచూస్తున్నామన్నారు. 29.84 టీఎంసీల నీరు అవసరమని ప్రభుత్వానికి నివేదించామన్నారు. కాల్వల మరమ్మతుల కొరకు 126 పనులకు రూ.10.2 కోట్ల నిధులతో ప్రతిపాదనలు పంపమన్నారు. కాల్వలలో తూటికాడ, పూడికతీత పనులు చేపడతామన్నారు. ఎన్నికల కొరకు వచ్చాం, తిరిగి వెళ్ళిపోతామనే ఉద్దేశంతో పనిచేయకపోతే కుదరదని అధికారులను హెచ్చరించారు. మంచినీటి ట్యాంకులలో నీటిమట్టం తగ్గిందని, పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి నీరు విడుదలైతే అన్నిటిలో నింపుతామన్నారు. ఇందుకోసం ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యసాధనకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. బాపట్ల జిల్లాలో శాంతిభద్రతలు నెలకొ ల్పడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. గంజాయి సమస్య పూర్తిగా అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే ఉక్కు పాదం మోపామన్నారు. ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తున్నామన్నారు. బాపట్ల చీరాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. బాపట్ల జిల్లాలో అక్షరాస్యత శాతం మరింత పెరగాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు చెప్పారు. ప్రభుత్వానికి అనుగుణంగా యంత్రాంగం పనిచేయాలన్నారు. ప్రభుత్వ వ్యవస్థను సక్రమంగా నడిపించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పారదర్శకత పాటించాలని, చిత్తశుద్ధితో పనిచేస్తే జిల్లా పురోభివృద్ధిలో పయనిస్తుందన్నారు. పల్లెకోన, రాజోలులో అడ్డగోలుగా ఆక్వా చెరువులు తవ్వారని, ఫార్మింగ్ సంఘాల పేరుతో రుణాలు దోచుకున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. తక్షణమే విచారించాలన్నారు. కొల్లూరులో ఇటుక రాయి బట్టీల కొరకు జరుగుతున్న అక్రమ తవ్వకాలను అరికట్టాలన్నారు. కొల్లూరులో వ్యవసాయంపై ఆధారపడిన బాపట్లలో సాగు నీటి కాలువలు అద్వానంగా ఉన్నాయన్నారు. మరమ్మతు పనులలో గుత్తేదారులు అధిక ధరలు వేసి దోచుకోవాలని చూస్తే కుదరదని హెచ్చరించారు. అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల కోసం వచ్చామంటూ సక్రమంగా పనిచేయకుండా ఉదాసీనంగా అధికారులు ఉండడం మంచి పద్ధతి కాదన్నారు. మండల స్థాయిలో అధికారులు పద్ధతి మార్చుకోవాలన్నారు.

అధికారులంతా బాధ్యతతో పనిచేయండి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. జిల్లా అభివృద్ధిలో అధికారులంతా భాగస్వామ్యం కావాలని, స్ఫూర్తితో విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని గుర్తించి లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని, అప్పుడే ప్రజలు సంతోషిస్తారన్నారు. రైతు బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుందనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. కృష్ణ పశ్చిమ డెల్టా, సాగర్ కాల్వలని నిర్వహణ పర్యవేక్షణ లేక పూడకతీత పెరిగి, కాల్వ గట్లు దెబ్బతిన్నాయన్నారు. కాల్వపై గేట్లు, లస్కర్లు లేక అద్వానంగా ఉన్నాయన్నారు. వర్షాకాలంలో మిర్చి పంటను కాపాడుకోవడానికి రైతులకు టార్పాలిన్ పట్టలు ఇప్పించాలన్నారు. బిందు తుంపర సేద్యానికి సంబంధించిన పథకాలలో లక్ష్యాలు మరింత పెంచి ప్రణాళికలు రూపొందించాలన్నారు. జల వనరులను సంరక్షించాలన్నారు. బాపట్లను అత్యుత్తమ జిల్లాగా అభివృద్ధి చేయడానికి అధికారులంతా సహకరించాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చెప్పారు. అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజలకు అంతా మంచి జరుగుతుందన్నారు. బాపట్లలో గంజాయి వినియోగం నియంత్రించాలన్నారు.

యువత గంజాయికి బానిస గాకుండా యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి సమస్యపై పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు అధికమై మృతి చెందుతున్నారని, ప్రమాదాలు, మరణాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. కృపా నగర్, దేవాయిపేట ప్రాంతంలో కాలువలు ఆక్రమణకు గురైందని మంత్రి దృష్టికి తెచ్చారు. దీంతో బోట్లు నిలుపుకొని పరిస్థితి లేదని, తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కాల్వపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపా దనలు రూపొందించాలన్నారు. బాపట్లలోని పలు ప్రాంతాలలో ఇసుక అక్రమ తవ్వకాలు అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, అదనపు ఎస్పీ విఠలేశ్వర రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాన దారులు లైసెన్సులు రెన్యువల్ చేయించాలి



**బాపట్ల, జులై 10 (ఆంధ్రప్రత్రిక) :** బాపట్ల సబ్ డివిజన్ పరిధిలోని ఎరువుల దుకాన దారులు లైసెన్సులు రెన్యువల్ చేయించాలి అని సహాయ వ్యవసాయ సం చాలకులు ఏ .లక్ష్మి అన్నారు. బుధవారం స్తానిక వ్యవసాయ శాఖ కార్యాలయ ఆవ రణలో సబ్ డివిజన్ స్థాయి లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సీ ఈ వో లతో సమావేశం నిర్వహించుట జరిగినది. ఈ సమావేశంలో సహాయ వ్యవసా య సంచాలకులు ఏ.లక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయ మంత్రిత్వ శాఖ రైతు సంక్షే మం వారు ఇచ్చిన షరతులు ప్రకారముగా ఎరువులు నియంత్రణ చట్టమునకు అనుబంధంగా అందరూ తమ లైసెన్సులను పునరుద్ధరణ చేయించుకుని వ్యాపా రము కొనసాగించవలసినదిగా సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ సమావే శమునకు బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల నుండి సీ ఈ లు మండల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

## భారత స్కౌట్స్ ఆంధ్ర గైడ్స్ రీజియన్ పరిధి బాల మహొత్సవంలో పాల్గొన్న హై వెండ్ విద్యార్థులు

### హై వెండ్ విద్యార్థులను అభినందించిన క్యాంపు ఎల్ ఓ సి. డి ఆర్ కె శర్మ



**కర్లపాలెం,జులై 10 (ఆంధ్రప్రత్రిక) :** దక్షిణ మధ్య రైల్వే భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ రీజియన్ పరిధిలో కబ్స్, బుల్ బుల్స్ బాల మహొత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి బాపట్ల జిల్లా కర్లపాలెం హై వెండ్ హైస్కూల్ విద్యార్థులు ( కబ్స్ ) పాల్గొనడం అభినందనీయమని దక్షిణ మధ్య రైల్వే స్టేట్ కమీషనర్ క్యాంపు ఎల్ ఓ సి డి.ఆర్.కె శర్మ అన్నారు. భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ దక్షిణాది రాష్ట్రాలకు ప్రాంతీయ స్థాయిలో స్కౌట్స్ ఆంధ్ర గైడ్స్ విద్యార్థుల కోసం జులై 3 నుంచి 7 వరకు సికింద్రాబాద్ లోని లాలా గూడా రైల్వే మిక్సడ్ హైస్కూల్ లో నిర్వహించిన బాలల మహొత్సవం లో ఆంధ్రప్రదేశ్ తరపున హై వెండ్ విద్యార్థులు పాల్గొన్న పలు కార్యక్రమాలలో ప్రతిభ కనబరచినందుకు డి ఆర్ కె శర్మ ప్రశంసా పత్రాలను మెరిట్ సర్టిఫికెట్ లను అందజేసి అభినందించారు. హై వెండ్ స్కౌట్ ఆంధ్ర గైడ్స్ విద్యార్థులు ( కబ్స్ ) ఎస్.పవన్ కుమార్ రెడ్డి, ఎం.హావీష్ ,కె.షణ్ముఖ రెడ్డి ,జి.మహేష్ సాయి ,టి.విజయ్ నిస్సి ,వి.మహేంద్రారెడ్డి ,కె.ఉమానాగ చైతన్య ,శివ గోపి రాజులు బాల మహొత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగించు కొని బుధవారం పాఠశాలకు వచ్చిన తరువాత అభినందన సభ ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎంఎం కోచ్ ఏ కె రావత్ ,రైల్వే డివిజనల్ మేనేజర్ లోకేష్ విష్ణోయ్ ,రాష్ట్ర చీఫ్ కమిషనర్ పి.కిషోర్ బాబు ,కేరళకు చెందిన బి.ప్రియ ,చైర్మన్ పి.ఉదయచంద్రరారావు, ఎం డి బొడ్డు సాయి మహేంద్రబాబు ,డైరెక్టర్ పి.చాందిని ,అకడమిక్ ఇంచార్జి లక్ష్మీ ప్రసన్నలు విద్యార్థులను అభినందించారు.

## ప్రభుత్వ ఆసుపత్రి పాత ఓపి బ్లాక్ వద్ద మరో షెడ్డు నిర్మాణం

### రోగుల సహాయకుల కోసం 10 లక్షలతో షెడ్డు



**గుంటూరు : జులై 10( ఆంధ్రపత్రిక ):** ప్రభుత్వ ఆసుపత్రి లో ల్యాబ్ పరీక్ష ఫలితాల కోసం రోగులు వారి సహాయకులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి ఒకే చోట ల్యాబ్ పరీక్ష ఫలితాలను అందించేందుకు రేకుల షెడ్డును నిర్మిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. బుధవారం పాత ఓపి బ్లాక్ వద్ద 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న రేకుల షెడ్డు కు భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి లో ల్యాబ్ పరీక్షల ఫలితాల కోసం రోగుల సహాయకులు వేర్వేరు ప్రాంతాల్లో ర తీసుకుంటున్నారని ఆయన చెప్పారు. దానివల్ల రోగులు వారి సహాయకులు అనేక అవస్థలు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఒకేచోట ల్యాబ్ పరీక్ష ఫలితాలు రోగుల సహాయకులు వెంటనే అందించాలన్న సంకల్పంతో పాత ఓపి వద్ద వీటి నిర్మాణం చేస్తే బాగుటుందని వైద్యులు, వైద్య సిబ్బంది సూచనల మేరకు రేకుల షెడ్డును ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఈ నిర్మాణం పూర్తి చేసిన తర్వాత ప్రజా ప్రతినిధుల తో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాంతం లో 18 లక్షల తో 11 ఓపి కేంద్రాలను రోగుల కోసం అందుబాటులో తీసుకుని వచ్చామని ఆయన చెప్పారు. దీనివల్ల రోగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చల్లని వాతావరణం లో ఓపి స్లిప్పులను తీసుకుంటున్నారని అయన గుర్తు చేశారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటు చేయనున్న రేకుల షెడ్డు ను పూర్తి చేస్తే రోగుల సహాయకులు ఒకేచోట ల్యాబ్ పరీక్ష ఫలితాలను పొందేందుకు అవకాశం ఉంటుందని అయన తెలిపారు. ఈ కార్యక్రమం లో సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ గంగమ్మ పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరం

### ఆపరేషన్ ఈఈ కె జాన్ థామస్

### తనిఖీల్లో 132 మంది పై కేసులు గాను 6,35,000/- జరిమానా



**వేటపాలెం, జులై 10 (ఆంధ్రప్రత్రిక):** వేటపాలెం మండలంలోని రూ రల్ పరిధిలో బుధవారం విజిలెన్స్ కట్ట వెంకటేశ్వర్లు, విజిలెన్స్ సిఐ బిటి నాయక్, ఆపరేషన్ ఈఈ కె జాన్ థామస్ ఆధ్వర్యంలో విద్యుత్ సర్వీసుల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ఈ కే జాన్ థామస్ మాట్లాడుతూ చీరాల డివిజన్ నుంచి విద్యుత్ సిబ్బంది 33 బృందాలుగా ఏర్పడి సుమారు 2500 సర్వీస్ లను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో అధిక లోడు వినియోగిస్తున్న 127 మందిపై, మాల్ ప్రాక్టీస్ 4గురు,విద్యుత్ చౌర్యం 1 కేసు మొత్తంగా 132 కేసులకు గాను 6,35,000/- జరిమానా విధించడం జరిగిందన్నారు.

విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని, విద్యుత్ చౌర్యం చేస్తున్న వారి నుండి జరిమానా విధించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ దాడుల్లో వేటపాలెం డిఈఈ జె శ్రీనివాసులు, చీరాల డిఈఈ టి శ్రీనివాసరావు, పర్చూరు డిఈఈ రమేష్, వేటపాలెం రూరల్ ఏఈఈ వి.భాస్కరరావు, చీరాల డివిజన్ ఏఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

### ప్రజలు నివాస ప్రాంతాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### గుంటూరు నగర కమిషనర్ కీర్తి చేకూరి



**గుంటూరు , జులై 10( ఆంధ్రపత్రిక ):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు తమ నివాస ప్రాంతాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు అయిన మలేరియా, డెంగ్యూలు ఎక్కువ కాలం నిల్వ ఉన్న నీటిలో పెరిగే దోమలు, క్రిముల ద్వారా ప్రబలుతాయన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నగరపాలక సంస్థ మలేరియా విభాగం ఆధ్వర్యంలో 22 శానిటరీ డివిజన్ల వారిగా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్దం చేశామన్నారు. మలేరియా విభాగ సిబ్బంది నగరంలోని ప్రతి ఇంటిని సర్వే చేసి నీళ్ల ట్యాంక్ లో, నీటి తొట్టెలు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో తోక పురుగుల నివారణ మందులను చల్లడం, ఖాళీ స్థలాల్లో ఉన్న నీటిలో గంబుషియా చేపలు, ఆయిల్ బాల్స్ వదులుతారన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం వెహికిల్ మౌంటెడ్, హాండ్ ఆపరేటెడ్ మెషిన్ల ద్వారా ఫాగింగ్ చేస్తున్నారని, ఇప్పటికే నగరంలోని ప్రభుత్వ వసతి గృహాలలో దోమల నియంత్రణ కోసం ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రే మాలాతియాన్ ఫాగింగ్ పూర్తి చేశారని పేర్కొన్నారు. డెంగ్యూ, మలేరియా కేసులు నమోదు అయిన ప్రాంతాల్లో స్పెషల్ యాక్టివిటి చేపడుతున్నారన్నారు. నగర ప్రజలనుద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ ఇళ్ళల్లో పనికిరాని వస్తువుల్లో రోజుల తరబడి నీరు నిల్వచేయకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. నీటిని నిల్వ చేసే పాత్రలు, డ్రమ్ములు, తొట్టుల్లో వారానికి ఒక రోజు నీరు తొలగించి ఎండలో ఆరనివ్వాలన్నారు. ఇళ్లల్లో పనికిరాని వస్తువులను బోర్లించి ఉంచాలని, వర్షం నీరు నిల్వ ఉండకుండా చుసుకోవాలన్నారు. వ్యర్థాలను కాలువల్లో, ఖాళీ స్థలాల్లో వేయకూదని, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ దోమ తెరలను వినియోగించాలన్నారు. ఖాళీ స్తలాల్లో పిచ్చి మొక్కలు పెరగకుండా మెరక చేసుకోవాలని సూచించారు.

## వైభవంగా వివిఐటి "జగన్నాథ రథయాత్ర



**గుంటూరు , జులై 10( ఆంధ్రపత్రిక ):** విశ్వ ప్రఖ్యాత పూరీ జగన్నాథుని రథయాత్రకు సంఘీభావంగా వివా, వివిఐటి సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన వివిఐటి "జగన్నాథ రథయాత్ర" పెదకాకాని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవాలయం నుండి వివిఐటి కళాశాల వరకూ డప్పు వాయిద్యాలు, సాంప్రదాయ నృత్యాలు, భక్త బృందాల కోలాటాల నడుమ వైభవంగా సాగింది. వివా వివిఐటి సంస్థల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, అరుణప్రియ దంపతులు సుభద్ర, బలభద్ర, సమేత జగన్నాథ రధాన్ని బంగారు చీపురుతో చెరాపహరా శుభ్రపరచి రథయాత్రను ప్రారంభించారు. వేలాది మంది భక్తులు, విద్యార్థులు, ఇస్కాన్ సభ్యుల భక్తిశ్రద్దలతో, విదేశీ భక్తుల సంకీర్తనలు " జై జగన్నాథ" నినాదాలతో ఈ వేడుక శోభాయమానంగా ముందుకు సాగింది. అనంతరం ఇస్కాన్ సభ్యులు వివిఐటి కళాశాల వద్ద దేవతామూర్తుల విగ్రహాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మహా హారతి నిర్వహించి, విద్యార్థులు, భక్తులకు తీర్థప్రసాదాలు అందించి రథయాత్రను దిగ్విజయం చేశారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా 6 కి.మి శ్రీ జగన్నాథ రథయాత్ర నిర్వహిసున్న ఏకైక విద్యాసంస్థ వివా, వివిఐటి అని గుర్తిస్తూ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ వారు ఇండియన్ వరల్డ్ రికార్డ్ పురస్కారాన్ని వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో వివా, వివిఐటి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఇస్కాన్ ముంగళగిరి ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విడాకులు ఇచ్చినా భరణం ఇవ్వాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. దీనిని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ అగస్టీన్, జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. విడాకుల తర్వాత తమ భర్త నుంచి వారు భరణం కోరవచ్చని తీర్పునిచ్చింది. భరణానికి సంబంధించిన హక్కును కల్పించే ఆ సెక్షన్‌ను విడాకులు తీసుకున్న ముస్లిం మహిళలకు వర్తింపజేస్తున్నట్లు తెలిపింది. సెక్షన్ 125 వివాహితలకే కాకుండా మహిళలందరికీ వర్తిస్తుంది. మతంతో సంబంధం లేకుండా ఈ సెక్షన్ కింద వివాహితలు భరణం కోరవచ్చు. భరణం ఇవ్వడం అనేది దాతృత్వం కాదు. భార్య తమపై మానసికంగా, ఇతర రకాలుగా ఆధారపడి ఉంటుందనే వాస్తవాన్ని కొందరు భర్తలు గుర్తించడం లేదు. గృహిణి పాత్రను, ఆమె త్యాగాన్ని గుర్తించాల్సిన సమయం వచ్చిందని ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. ప్రతి నెలా బాధిత మహిళకు 10వేల రూపాయలు ఇవ్వాలని పిటిషనర్ ను సుప్రీంకోర్టు ఆదేశించింది. విడాకులు తీసుకున్న తన భార్యకు భరణం ఇవ్వాలన్న తెలంగాణ హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో సవాల్ చేశారు పిటిషనర్. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు తెలంగాణ హైకోర్టు తీర్పును సమర్థించింది. నిర్వహణ అనేది దాతృత్వం కాదని.. వివాహిత మహిళల హక్కు అని సుప్రీం కోర్టు తెలిపింది. గృహిణి అయిన భార్య మానసికంగా.. తమపై ఆధారపడుతుందనేది భర్తలకు తెలియదా అని, ప్రతీ పరుషుడు గృహిణి పాత్రను గుర్తించాలని జస్టిస్ నాగరత్న అన్నారు.

## బిజెపి నేతలెక్కడ..?

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతాలు నేడు వరద నీటిలో మునిగిపోయాయని ఎద్దేవా చేశారు. కాగా, అఖిలేష్ యాదవ్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. యూపీలో చిన్నపాటి వర్షాలకే దారుణ పరిస్థితులు ఎదుర్కొవాల్సి వస్తోంది. బీజేపీ నేతలు పలు పట్టణాలను స్మార్ట్ సిటీలు చేస్తామని చెప్పారు. కానీ, అవే పట్టణాలు నేడు వర్షపు నీటితో మునిగిపోయాయి. ప్రతీచోటా వరద నీరు నిలిచిపోవడంతో వ్యర్థాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్మార్ట్ సిటీల సంగతి దేవుడెగురు.. ముందుగా వరద నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## కేజ్రీవాల్‌కు దక్కని ఊరట..

(మొదటిపేజీ తరువాయి)

జూలై 15కి వాయిదా వేసింది.ఈ కేసులో కేజ్రీవాల్ ప్రతిస్పందనకు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి మరింత సమయం కావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తరపు న్యాయవాది అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు అభ్యర్థించారు. దీంతో హైకోర్టు ఈ కేసును జూలై 15కి వాయిదా వేసింది.కాగా లిక్కర్ కుంభకోణానికి సంబంధించిన ఈడీ కేసులో కేజ్రీవాల్‌కు ట్రయల్ కోర్టు వెకేషన్ బెంచ్ బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. అయితే ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది.ఢిల్లీ లిక్కర్ కుంభ కోణంలో 38 మంది నిందితులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. చార్జిషీట్‌లో అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు ఆమ్ ఆద్మీ పార్టీని నిందితుల జాబితాలో చేర్చింది. 232 పేజీల ఛార్జ్ షీట్‌లో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై ఈడీ తీవ్ర ఆరోపణలు చేసింది.ఈ కేసులో కేజ్రీవాల్‌ను కింగ్‌పిన్‌గా, కుట్రదారుడిగా ఈడీ అభివర్ణించింది. లిక్కర్ స్కాంలో పొందిన డబ్బును గోవా ఎన్నికల్లో ఆప్ ఉపయోగించిందని ఆరోపించింది. కేజ్రీవాల్, వినోద్ చౌహాన్‌తో వాట్సాప్ చాట్‌లను ఈడీ చార్జిషీట్‌లో ప్రస్తావించింది.లిక్కర్ కేసులో కేజ్రీవాల్‌పై ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో కవిత పేరును కూడా ప్రస్తావించింది. కవిత మాజీ పీఏ అశోక్ కౌశిక్ ద్వారా రూ. 25 కోట్ల లావాదేవిలు జరిగినట్లు ఈడీ తెలిపింది. కవిత దగ్గర నుంచి రెండు బైకుల్లో నగదు తీసుకెళ్ళి దినేష్ అరోరాకు అప్పగించారు. ఢిల్లీలోని వినోద్ చౌహాన్ దగ్గర అశోక్, దినేష్ అరారోలు కలుసుకున్నారు.

## ఆహార సరఫరాకు టెండర్లు..!

(మొదటిపేజీ తరువాయి)

చేస్తోంది. ఇప్పటికే గతంలో అన్న క్యాంటీన్లు నడిచిన భవనాల రిపేర్లు పూర్తి చేయడంతో పాటు కొత్తగా నిర్మాణాలు చేపడుతోంది. ఇప్పుడు తాజాగా ఈ క్యాంటీన్లలో సరఫరా చేసే ఆహార టెండర్లను కూడా పిలుస్తోంది. ఆగస్టు 15 కల్లా రాష్ట్రవ్యాప్తంగా క్యాంటీన్లు తెరుచుకోనున్నాయి. ఆగస్టు 15న తొలి విడతగా 183 క్యాంటీన్లను తెరిచే అవకాశముంది. అనంతరం మిగిలిన క్యాంటీన్లు కూడా అందుబాటులోకి రానున్నాయి. గతంలో నడిచిన అన్న క్యాంటీన్లను తిరిగి తెరిచే బాధ్యతను పట్టణ స్దానిక సంస్థలకు అప్పగించారు. వీటి కోసం రూ.20 కోట్ల నిధుల్ని కూడా కేటాయించారు. దీంతో ఆయా సంస్థలు వీటి రిపేర్లు, ఇతర పనులకు టెండర్లు పిలుస్తున్నాయి. అలాగే క్యాంటీన్లలో సాంకేతిక పరికరాల ఏర్పాటు కోసం మరో 7 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. మరోవైపు క్యాంటీన్లలో ఆహార సరఫరాకు కూడా ప్రభుత్వం టెండర్లు పిలుస్తోంది. తొలిదశలో ప్రారంభించే 183 క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేసే సంస్థల నంచి టెండర్లు ఆహ్వానించారు. ఈ నెల 22 లోగా వీరు టెండర్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. నెలాఖరులోకా వీటిని ఖరారు చేసి సరఫరా కాంట్రాక్టులు అప్పగిస్తారు. అలాగే క్యాంటీన్లను నిర్వహించేందుకు దాతల నుంచి ఆదాయపు పన్ను మినహాయింపుతో విరాళాలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్దమవుతోంది. త్వరలో దీనిపై అధికారికంగా ఉత్తర్వులు ఇవ్వబోతోంది.

## ఎన్టీఆర్ హయాంలో సాగునీటికి అత్యంత ప్రాధాన్యం

(మొదటిపేజీ తరువాయి)

ఉండవల్లి వద్ద డెల్టా ప్రధాన రెగ్యులేటర్ వద్ద కృష్ణమ్మకు పూజలు చేశారు. అనంతరం రెగ్యులేటర్ గేట్లు తెరిచి 500 క్యూసెక్కుల నీటిని విడు దల చేశారు. ఈ సందర్భంగా నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. జగన్ హయాంలో ఇరిగేషన్ శాఖ 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. పట్టిసీమను వట్టిసమన్న జగన్.. రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో సాగునీటికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఒకే రోజు 4 ఎత్తిపోతల పథకాలు ప్రారంభించామన్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి తూర్పు, పశ్చిమ డెల్టాలకు నీటిని విడుదల చేసినట్లు వివరించారు.చింతలపూడి ప్రాజెక్టును వైకాపా నాయకులు నిర్లక్ష్యం చేశారని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. ఐదేళ్లు పూడిక తీయకపోవడంతో రైతులకు అన్యాయం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంతో పులి చింతల ఎండిపోయిందని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 40 టీఎంసీలు ఉండాల్సిన చోట అర టీఎంసీ కూడా నీటి నిల్వ లేదని చెప్పారు. చివరి ఎకరాకు నీళ్లిచ్చే వరకు తమ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వివరించారు.

## సమగ్ర విచారణ జరపాలి

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. ట్రిపుల్ ఐటీలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం ఆయన్ను కలిశారు. తమ పిల్లల్ని అక్కడ చేర్పించి నష్టపోతున్నామంటూ వాపోయారు. క్యాంపస్ మొత్తం గంజాయికి అడ్డాగా మారిందని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన లోకేశ్.. సమస్యను పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తు కాపాడతానని హామీ ఇచ్చారు. గంజాయిని ప్రోత్సహించే స్థానిక రాజకీయ నాయకులపైనా కఠిన చర్యలకు ఆదేశించారు. విద్యాలయాల్లో వాటి ఆనవాళ్లు లేకుండా నిర్మూలిస్తామని తల్లిదండ్రులకు ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికే ప్రభుత్వం ఆ దిశగా కఠిన చర్యలు చేపట్టిందని లోకేశ్ వివరించారు.మరోవైపు క్యాంపస్లో సిబ్బంది నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు మార్కుల పరంగా ఫెయిల్ అవుతున్నారని తల్లిదండ్రులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పదో తరగతిలో తమ పిల్లలు 90 శాతం పైగా మార్కులు సాధించారని.. కానీ ఇంటర్లో సిబ్బంది ఇంటర్నల్ మార్కుల విషయంలో ఉద్దేశపూర్వకంగా ఫెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. సమస్యను తప్పక పరిష్కరిం చి విద్యార్థుల భవిష్యత్తు కాపాడతానని లోకేశ్ హామీ ఇచ్చారు..

## కొత్త పాలకమండళ్లను నియమిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

అంశాలపై సమీక్ష చేస్తున్నట్లు ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి తెలిపారు. విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న అమ్మవారిని కుటుంబసమేతంగా ఆయన దర్శించుకు న్నారు. ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనులపై అధికారులు మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. త్వరలోనే అన్ని ఆలయాలకు కొత్త పాలకమండళ్లు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు."ప్రభుత్వం మారిన తర్వాత అప్పటి వరకు కొనసాగిన పాలకమండళ్ల సభ్యులు తమ పదవీకాలంతో సంబంధం లేకుండా రాజీనామాలు చేయడం నైతిక విలువలు పాటించడం అవు తుంది. లేని పక్షంలో ప్రభుత్వమే తగిన చర్యలు తీసుకుంటుంది. త్వరలోనే సీఎం చంద్రబాబు దేవాదాయశాఖపై సమీక్ష చేస్తారు. ఆయన సూచనల మేరకు ముందడుగు వేస్తాం. కొత్త పాలకమండళ్లను నియమిస్తాం. హిందూ ధర్మంలో ప్రతి ఒక్కరినీ గౌరవించడం మన సంప్రదాయం. ఆలయాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం తగిన చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.

## యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం

**లక్నో,జూలై10 :** ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉన్నావ్ జిల్లాలో బుధవారం తెల్లవారుజామున ఆగ్రా-లక్నో ఎక్స్‌ప్రెస్‌వేపై స్లీపర్ బస్సు, పాల ట్యాంకర్‌ను ఢీకొనడంతో 18 మంది మృతి చెందగా, 19 మందికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. ఉన్నావ్ జిల్లా బంగార్‌మౌ ప్రాంతంలోని జోజికోట్ గ్రామ సమీపంలోని బెహతా ముజావర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించామని, వారి పరిస్థితి నిలకడగా ఉందని పోలీసులు చెప్పారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారుజామున 5.15 గంటలకు బీహార్ నుంచి ఢిల్లీ వెళ్తున్న డబుల్ డెక్కర్ బస్సు పాల ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులందరినీ బయటకు తీసి చికిత్స నిమిత్తం సిహెచ్‌సి బంగార్మావుకు తరలించారు. కాగా, ప్రాథమిక విచారణలో బస్సు అతి వేగంగా దూసుకురావడంతో ప్రమాదం జరిగినట్లు అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఎపి అన్నివిధాల దివాళ..!

(మొదటిపేజీ తరువాయి)

శాఖల వారీగా ఆర్థిక శాఖ వివరాలు కోరింది. రాష్ట్రానికి వస్తున్న ఆదాయాలు.. కేంద్రం నుంచి రాబట్టాల్సిన నిధులపై చంద్రబాబు ఫోకస్ పెట్టారు. త్వరలో శ్వేతపత్రం విడుదల చేయనున్న నేపథ్యంలో అప్పులు, ఆదాయాలపై అధికారులను ఆరా తీశారు. పెండింగ్ బిల్లులు ఎంత ఉన్నాయనే అంశంపైనా సీఎం చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే దీనిపై శాఖల వారీగా వివరాలు కోరినట్లు అధికారులు తెలిపారు. పూర్తి స్థాయి బడ్జెట్ కాకుండా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెట్టాలని ఆర్థిక శాఖ ప్రతిపాదించింది. ఓటాన్ అకౌంట్ పెట్టే అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ నెల 22వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఐదు రోజుల పాటు నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తారు. రెండో రోజు గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం జరుగుతుంది. ఈ సమావేశాల్లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం లేని కారణంగా మరో మూడు నెలలపాటు తాత్కాలిక బడ్జెట్ కోసం ఈ సమావేశాల్లో ఆర్డినెన్స్ తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది. అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టే అంశంపై ఆర్థిక శాఖ తర్జన భర్జన పడుతోంది. దీంతో ప్రస్తుతం ఉన్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌నే కొనసాగిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశంపై ప్రతిపాదనలు చేసే ఛాన్స్ ఉంది. మరో 4 నెలల పాటు ఓటాన్ అకౌంట్ కోసం ఆర్డినెన్స్ తీసుకురావాలని ఆర్థిక శాఖ భావిస్తున్నట్టు సమాచారం. కొంచెం ఆర్థిక వెసులు బాటు, వివిధ శాఖల్లోని ఆర్థిక పరిస్థితిపై స్పష్టత రావడానికి మరికొంత సమయం పడుతుందని ఆర్థిక శాఖ అంచనా వేస్తోంది. వాటిపై స్పష్టత వచ్చాక సెప్టెంబరులో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక శాఖ ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. కాగా ఆర్డినెన్స్ పెట్టాలనే ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం కోసం ఆర్థిక శాఖ ఎదురు చూస్తోంది.

# మరోమారు విజృంభిస్తున్న డెంగ్యూ

**విజయవాడ, జూలై 10 (ఆంధ్రపత్రిక):** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో డెంగ్యూ కేసులు పెరుగు తున్నాయి. ప్రైవేట్, ప్రభుత్వ ఆస్పత్రులు అన్న తేడా లేకుండా కేసులు పెరుగుతున్నాయి. డెంగ్యూ కేసుల న మోదును తెలయి పర్చాలని ఆరోగ్య శాఖ కూడా ఆదేశించినట్లు సమచారం. వర్షా కాలం కావడంతో పాటు ఎక్కడపడితే అక్కడ నీళ్లు నిల్వ ఉంటున్నాయి. అవే ఇప్పుడు.. దోమలకు ఆవాసాలుగా మారనున్నాయి. ముఖ్యంగా డెంగ్యూ దోమలు గుడ్లు పెట్టేందుకు ఇదే సరైన సమయం. నిలిచిన నీరు, అధిక తేమ ఏడిస్ దోమ వృద్ధికి కారణమవుతాయి. ఇంటి పరిసరాల్లో ఎక్కడా నీరు నిలబడకుండా జాగ్రత్తపడాల్సిందే. దీనికితోడు పారిశుద్ధ్యం సక్రమంగా సాగడం లేదు. కాలం మారుతోన్న కొద్ది డెంగ్యూ కూడా మరింతగా బలోపేతం అవుతోదని, మరింత ప్రమాదకరంగా మారుతోందని డాక్టర్లు చెబుతున్నారు. డెంగ్యూ వస్తే జ్వరం ముదిరి రక్తంలో క్రమేనా ప్లేట్‌లెట్స్ పడిపోవడం మొదలవుతుంది. వెంటనే హాస్పిటల్‌లో జాయిన్ కానట్లయితే.. ప్రాణాలకే ముప్పు. అయితే, ఈ వైరల్ ఫీవర్ మనకు తెలియకుండానే మరో నష్టాన్ని కలిగిస్తోంది. నరాల సంబంధిత సమస్యలను కలిగిస్తోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు కేరళ, కర్ణాటక, ఢిల్లీ, ఒడిశా, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో కేసులు ఎక్కువగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. వైద్య నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం.. డెంగ్యూ సాధారణ ఫ్లూ లక్షణాలను కలిగి ఉన్నా.. అది నాడీ సంబంధిత సమస్యలను కలిగిస్తుంది. ఎన్సెఫాలిటిస్, మెనింజైటిస్, మైలిటిస్.. మెదడు, వెన్నుపాము వాపుకు కారణమవుతాయి. ఫలితంగా డెంగ్యూ రోగులు తరచు తలనొప్పితో బాధపడతారు. అలాగే వారి మానసిక స్థితిలో కూడా మార్పులు వస్తాయి.

# విద్యార్థులకు స్టూడెంట్ కిట్ల పంపిణీ

### రాజానగరం నియోజకవర్గంలో పాఠశాలల విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ బత్తుల వెంకటలక్ష్మిచే పంపిణీ

**కోరుకొండ, జూలై 10 (ఆంధ్రపత్రిక) :** రాజానగరం నియోజకవర్గంలో వివిధ పాఠశాలల్లో బుధవారం ఎమ్మెల్యే సతీమణి, జనసేన పార్టీ నా సేన కోసం నావంతు కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి విద్యార్థులకు యూనిఫారం, బెల్ట్, షూస్, స్కూల్ బ్యాగ్స్‌తో కూడిన స్టూడెంట్ కిట్స్ అందజేశారు. సీతానగరం మండలం రాజంపేట, వెదురుపల్లి, సీతానగరం, రఘుదేవపురం, కోరుకొండ మండలం కోరుకొండ, గాదరాడ గ్రామాల్లో ఉన్న పాఠశాలలో నిర్వహించిన "స్టూడెంట్ కిట్ల పంపిణీ " కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ఆమె కిట్స్ అందజేశారు. సీతానగరం మండలం, రఘుదేవపురం గ్రామంలో కూటమి నాయకులతో కలిసి పర్యావరణాన్ని పరిరక్షించడానికి మొక్కలు బత్తుల వెంకటలక్ష్మి నాటారు. ఈకార్యక్రమంలో బత్తుల వెంట ఆయా గ్రామాల స్థానిక జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు , కార్యకర్తలు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పోలవరం ప్రాజెక్టుకు భారీగా వరద

(మొదటిపేజీ తరువాయి)

గేట్లు తెరిచి కిందకు విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ సుందర దృశ్యాలు కనిపిస్తు న్నాయి. రాష్టంలో తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని తిరిగి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. తెలంగాణతో పాటు ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరిలో వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. దీంతో ఎగువ నుంచి వస్తున్న వరదతో పోలవరం ప్రాజెక్టు వద్ద జలకళ సంతరించుకుంది. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టులో 48 గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు స్పిల్ వే ఎగువన 26.700 మీటర్లు, స్పిల్‌వే దిగువన 16.720 మీటర్లు, కాఫర్ డ్యామ్ కు ఎగువన 26.800 మీటర్లు, కాఫర్ డ్యాంకి దిగువన 15.690 మీటర్లు నీటిమట్టం కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 6.018 క్యూసెక్కుల గోదావరి వరద జలాలను పోలవరం ప్రాజెక్టు కుడి కాలువకు విడుదల చేసినట్లు జలవనరుల శాఖ అధికారులు చెప్తున్నారు. పట్టిసీమలో గోదావరి నీటిమట్టం 14.802 మీటర్లకు చేరుకోవడంతో, 17 పంపులు 17 మోటార్లతో నీటిని విడుదల చేసినట్లు వారు తెలిపారు. ఈ నెలలో ఇప్పటి వరకూ 2.4060 టీఎంసీల నీటిని విడుదల చేశారు.

# కరువా ఉగ్రదాడి..

(మొదటిపేజీ తరువాయి)

తమ వాహనంపై సాయుధ మూకలు దాడి మొదలు పెట్టిన వెంటనే స్పందించిన భారత సైన్యం.. ప్రతిదాడులతో విరుచుకుపడింది. గాయపడిన సైనికులను రక్షించుకోవడంతోపాటు మరింత ప్రాణనష్టం జరగకుండా ఉండేం దుకు తీవ్రంగా శ్రమించింది. ఈ క్రమంలో భారత సైన్యంలోని 122 గఢ్వాల్ రెజిమెంట్' దాదాపు 5189 రౌండ్ల కాల్పులు జరిపినట్లు వెల్లడైంది. దాంతో తోకముడిచిన ఉగ్రమూకలు సమీప అడవుల్లోకి పారిపోయినట్లు తెలిసింది.కరువాకు 150కి.మీ దూరంలో ఉన్న బద్నోతా గ్రామ సమీపంలోని మాచెడీ – కిండీ- మల్దార్ రోడ్డులో రెండు సైనిక వాహనాలపై ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. వెంటనే అప్రమత్తమైన జవాను వారిని దీటుగా ఎదుర్కొనేందుకు ఎదురు కాల్పులు జరిపారు. అప్పటికే ఐదుగురు సైనికులు ప్రాణాలు కోల్పోవడంతో తీవ్ర ఒత్తిడిలో ఉన్న జవాను.. మరింత ప్రాణనష్టం జరగకుండా నిరోధిం చడంతోపాటు ఆయుధాలను ఎత్తుకెళ్లిపోకుండా ఉండేం దుకు తీవ్రంగా ప్రతిఘటించారు. అదనపు బలగాలు అక్కడకు చేరుకునే వరకు నిరంతరంగా కాల్పులు కొనసాగించారు. ఓ సైనికుడి చేతికి తీవ్రంగా గాయమైనప్పటికీ తన ఆయుధం జామ్ అయ్యేవరకు ఒక్క చేతితోనే కాల్పులు కొనసాగించడం గమనార్హం.దాడికి సంబంధించి అసలు అక్కడ ఏం జరిగిందనే విషయంపై ఉన్నతాధికారులు ఆరా తీశారు. ఘటనాస్థలంలో రక్తంతో తడిసిన హెల్మెట్లు, పగిలిన వాహనాల టైరు, రక్షణ కవచాలను పరిశీలించారు. వాటిని చూసి ఏస్థాయిలో పోరు జరిగిందో స్పష్టంగా అర్థమవుతుందని ఓ అధికారి పేర్కొన్నారు. ఇలా ఉగ్రవాదులకు– జవాన్లకు మధ్య రెండు గంటలకు పైగా కాల్పులు.. జరిగాయన్నారు. ముగ్గురు ఉగ్రవాదులు వేర్వేరు ప్రదేశాల్లో దాక్కొని సైనిక వాహనాలు, బలగాలే, లక్ష్యంగా దాడులకు తెగబడినట్లు అనుమానిస్తున్నామని చెప్పారు. ఇలా కరువాలో సైనిక వాహనంపై భీకర దాడుల ఘటనను భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. సైనికుల త్యాగాలు వృధాకావని, ఘాతుకానికి పాల్పడినవారి అంతు చూస్తామని రక్షణ శాఖ పేర్కొంది. తగినరీతిలో ప్రతీకారం తీర్చుకుంటామని ప్రతినబూనింది..

# అండగా ఉంటాం..

(మొదటిపేజీ తరువాయి)

అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం జాతీయ మత్స్యశాఖ దినోత్సవరం సందర్భంగా మత్స్యకారుల అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తాను బాధ్యతలు తీసుకున్న తరువాత మొదటి సారిగా సమీక్ష నిర్వహించానని తెలిపారు. అత్యంత సుదీర్ఘ సాగరతీరం ఉన్న రాష్ట్రం ఏపీ అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఈ శాఖ ఉందా అనే విధంగా తయారు చేశారని మండిపడ్డారు. నాలుగు హార్బర్లు ఉన్నాయని.. అందులో రెండు పని చేస్తున్నాయి, రెండు పని చేయటం లేదన్నారు. హార్బర్లు ఎక్కువగా ఉంటే మత్స్య సంపద అభివృద్ధి చెందుతుందని తెలిపారు. హార్బర్స్ పూర్తిగా నిర్వీర్యం అయ్యాయన్నారు.వైసీపీ ప్రభుత్వం మొదటి ప్యాకేజిలో 5 హార్బర్లకు కాంట్రాక్టు పిలిచి సొంత వారికి కట్టబెట్టారని ఆరోపించారు. రెండవ పేజ్‌లో 4 హార్బర్లకు టెండర్లు పిలిచారన్నారు. 2014-19 వరకు మత్స్య శాఖ అభివృద్ధి చెందిందని చెప్పుకొచ్చారు. చంద్రబాబు పాలనలో మత్స్యకారులకు మళ్ళీ పూర్వ వైభవం తీసుకువస్తామని స్పష్టం చేశారు. మత్స్యకారులకు ఇచ్చే సబ్సిడీని టీడీపీ సానుభూతి పరులకు ఇవ్వకుండా వైసీపీ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి అయితే సబ్సిడీ అందలేదో వారి గురించి పూర్తి వివరాలు తెలియజేయాలని అధికారులను కోరానన్నారు. టీడీపీ పార్టీ ఆవిర్భావం నుంచి మత్స్యకారులు అండగా అండగా ఉంటామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# ఆగస్టు 15 నాటికి మోరంపూడి ఫ్లైఓవర్ పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ... మోరంపూడి ఫ్లైవోవర్ వంతెన నిర్మాణం కోసం మాజీ ఎంపీ మురళీమోహన్ కృషి చేశారు అని గుర్తుచేశారు. గత ఎంపీ మార్గాని భరత్ కృషి చేసినట్టు అబద్ధ ప్రచారం చేసుకున్నారని పేర్కొన్నారు. ప్రచారం కోసం భరత్ శిలాఫలకం ఏర్పాటు చేసుకుని ప్రజలను తప్పుదోవ పట్టించారని ఎద్దేవా చేశారు. ఆగస్టు 15 నాటికి మోరంపూడి ఫ్లైవోవర్ పనులను పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకు వస్తామని ఎంపీ పురంధేశ్వరి పేర్కొన్నారు.

**వంతెన కోసం ఎంతో కృషి చేశా: మురళీ మోహన్**

"నేను ఎంపీగా ఉన్నప్పుడే మోరంపూడి ఫ్లైవోవర్ వంతెన కోసం కృషి చేశాను. మోరంపూడి సెంటర్లో జరిగిన ప్రమాదాలను అప్పటి కేంద్రం మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకువెళ్ళి వంతెననిర్మాణ పనులు చేయించాను. వైసీపీ ఎంపీ మార్గాని భరత్ వంతెన నిర్మాణ పనులు ఆయనే



ఇచ్చినట్టు ప్రచారం చేసుకోవటం సరికాదు. వంతెన నిర్మాణ పనులు నేను చేయించిన విషయం కేంద్ర మంత్రికి, రాజమండ్రి ప్రజలకు తెలుసు" అని మాజీ ఎంపీ మురళీ మోహన్ అన్నారు.

## తెలంగాణ డిజిపిగా జితేందర్ నియామకం

### - ప్రభుత్వం ఉత్తర్వులు..వెంటనే బాధ్యతలు స్వీకరణ
### - సిఎంతో మర్యాదపూర్వక భేటీ



**హైదరాబాద్,జూలై10 (ఆంధ్రపత్రిక):** తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి జితేందర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు డీజీపీగా ఉన్న రవి గుప్తాను హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. బుధవారమే ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం హోంశాఖ ముఖ్యకార్యదర్శిగా ఆయన ఉన్నారు. విజిలెన్స్ అండ్ ఇన్ఫోర్స్మెంట్ డీజీగా అదనపు బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు. నూతన డీజీపీగా నియమితులైన జితేందర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లో రైతు కుటుంబంలో జన్మించిన జితేందర్ 1992 ఐపీఎస్ బ్యాచ్ అధికారి. ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు ఎంపికయ్యారు. తొలుత నిర్మల్ ఏఎస్పీగా పనిచేసిన అనంతరం బెల్లంపల్లి అదనపు ఎస్పీగా విధులు నిర్వర్తించారు. అప్పట్లో నక్సల్స్ ప్రభావం ఎక్కువగా ఉన్న మహబూబ్‌నగర్, గుంటూరు జిల్లాల ఎస్పీగా ఉన్నారు. తర్వాత ఢిల్లీ సీబీఐలో.., 2004-06 వరకు గ్రేహౌండ్స్‌లో పనిచేశారు. అనంతరం డీఐజీగా పదోన్నతి పొంది విశాఖపట్నం రేంజ్‌లో బాధ్యతలు నిర్వర్తించారు. అప్పాలో కొంతకాలం పనిచేసి తెలంగాణ ఉద్యమం సమయంలో వరంగల్ రేంజ్ డీఐజీగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ సీఐడీ, ఎంక్వయిరీ కమిషన్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో బాధ్యతలు నిర్వర్తించిన అనంతరం హైదరాబాద్ కమిషనరేట్‌లో ట్రాఫిక్ అదనపు కమిషనర్‌గా పనిచేశారు. తర్వాత తెలంగాణ శాంతిభద్రతల విభాగం అదనపు డీజీపీగా, జైళ్లశాఖ డీజీగా పనిచేశారు.

## ఎపిలో 70 వేల కోట్ల పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి)

సాన్ చౌ, ఆ సంస్థ ప్రతినిధులు సీఎం చంద్రబాబుతో చర్చలు జరిపారు. విన్ ఫాస్ట్ కంపెనీకి అనువైన భూములను పరిశీలించాల్సిందిగా పరిశ్రమల శాఖను ఆదేశించానని వివరించారు. విన్ ఫాస్ట్ సంస్థతో విజయవంతమైన భాగస్వామ్యం కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. విన్ ఫాస్ట్... వియత్నాంకు చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీల తయారీ సంస్థ ఏపీలో విద్యుత్ ఆధారిత వాహనాలు, బ్యాటరీల తయారీ పరిశ్రమ స్థాపించాలని విన్ ఫాస్ట్ సంస్థ ఆసక్తిగా ఉంది. విన్ ఫాస్ట్ నిజానికి తమిళనాడులో ప్లాంట్ పెట్టాలనుకుంది. తుత్తుకూడిలో శంకుస్థాపన కూడా చేశారు. కానీ తర్వాత నిర్మాణం ముందుకు సాగలేదు. ఈవీ వాహనాల తయారీలో ఎంతో పేరెన్నిక గన్న విన్ ఫాస్ట్ భారత్ మార్కెట్ పై చాలా కాలంగా కసరత్తు జరుపుతోంది. ఇప్పటికే విన్ ఫాస్ట్ బ్రాండ్ కార్లను ఇండియాలో టెస్టింగ్ చేస్తున్నారు. ఈ కంపెనీ మిడ్-సైజ్ ఎస్‌యూవీ ఇండియాలో టెస్టింగ్ చేస్తున్నట్లుగా కొన్ని ఆటోమొబైల్ న్యూస్ పోర్టళ్లు రిపోర్టు చేశాయి. ప్రస్తుతం వియత్నాం ,ఇండోనేషియాలో విన్ ఫాస్ట్ ఈవీలు ఎక్కువగా అమ్ముడవుతున్నాయి. ఈ కార్లు కేవలం 9 సెకన్లలో 0-100కెఎంపిహెచ్ వేగాన్ని అందుకుంటాయి. ఈవీల్లో ఇది అత్యుత్తమైన సామర్థ్యమని అనుకోవచ్చు. కియా సెల్టోస్, హ్యుందాయ్ క్రెటా, మారుతి గ్రాండ్ విటారా, టయోటా అర్బన్ క్రూజర్ హైరైడర్, హోండా ఎలివేట్ , ఎంజి ఆస్టర్ వంటి మోడల్స్ తో పోటీ పడేలా కార్లను సిద్ధం చేస్తుంది. ఆటోమొబైల్ రంగంలో ఆంధ్రప్రదేశ్ కు మంచి బ్రాండ్ నేమ్ ఉంది. కియా కంపెనీ ఉత్పత్తిని రికార్డు స్థాయిలో ప్రారంభమ య్యేలా చేయడంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపించింది. ఈ క్రమంలో విన్ ఫాస్ట్ తో కూడా చర్చలు ఫలప్రదంగా ముగిస్తే.. ప్లాంట్ నిర్మాణానికి ముందుకు వచ్చే అవకాశాలు ఉంటాయని భావిస్తున్నారు.

## మోదీతో చర్చలు చారిత్రాత్మకం

(మొదటిపేజీ తరువాయి)

పర్యటనను గేమ్ ఛేంజర్గా అభివర్ణించింది. ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా రష్యా సైన్యంలో ఉన్న భారతీయులను వెనక్కి రప్పించడంతోపాటు పలు కీలకాంశాలపై పుతిన్-మోదీలు ప్రధానంగా దృష్టి సారించినట్లు భారత్లోని రష్యా రాయబార కార్యాలయం వెల్లడించింది.ఎ ప్రస్తుతం అంతర్జాతీయంగా ఘర్షణ పూరిత భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో మాస్కోలో పర్యటించి, పుతిన్తో వార్షిక శిఖరాగ్ర చర్చలు జరపడం చరిత్రాత్మకమని, ఈ పరిణామం గేమ్ ఛేంజర్ అని భారత్లోని రష్యా దౌత్యవేత్త రోమన్ బాబుష్కిన్ పేర్కొన్నారు. మోదీ పర్యటనను యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా గమనించిందన్న ఆయన.. ఇరుదేశాల మధ్య వాణిజ్య విస్తరణ, స్థానిక కరెన్సీలో చెల్లింపులపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చలు జరిపారన్నారు. తమ సైన్యంలో పనిచేస్తున్న భారతీయులను వెనక్కి పంపించే అంశంపై ఇరుదేశాలు ఒకేలా ఆలోచిస్తున్నాయని అన్నారు. దీనికి త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మంచినీటి సమస్యపై
# ఖాళీబిందెలతో సిపిఎం నిరసన




**విజయవాడ పశ్చిమ, జూలై 10, (ఆంధ్రపత్రిక):** మంచినీటి కొరతను నివారించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. మంచినీటి సమస్యలు పరిష్కారం కోరుతూ సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో స్థానిక మహిళలు ఖాళీ బిందెలతో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కొత్తపేటలోని సిపిఎం పార్టీ కార్యాలయమైన మోటూరి హనుమంతురావు శ్రామిక భవన్ వద్ద నుండి ప్రారంభమైన ఈ నిరసన ర్యాలీ గొల్లపాలెం గట్టు, నన్నే సాహెబ్ వీధి, పలు వీధుల గుండా సాగింది. మంచినీటి ఇబ్బందులను తొలగించాలంటూ ఖాళీ బిందెలతో మహిళలు వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బోయి సత్యబాబు మాట్లాడుతూ కృష్ణా నది పక్కనే నివసిస్తున్న పశ్చిమ నగర వాసులకు మంచినీటి ఇబ్బందులు ఏర్పడటం బాధాకరమన్నారు. గత రెండు నెలలుగా స్థానిక కొండ ప్రాంత వాసులకు నీటి సరఫరా గాకపోవటంతో చాలా ఇక్కట్లకు గురవుతున్నారని తెలిపారు. మంచినీటి విభాగం విఎంసి అధికారులు వాటర్ ట్యాంక్‌లు నింపాలని, నీటి కొరత తీర్చాలని, రంగు నీరు సరఫరా గాకుండా మంచినీరు ఇవ్వాలని బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. అలాగే కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని, కొత్త వాటర్ పైపులైన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దుర్వాసనకు తోడు బురదనీరు సరఫరా కావటంతో ఇప్పటికే డయేరియా బారిన పడి మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విఎంసి అధికారులు మంచినీటి ఇబ్బందులు తొలగించాలని సత్యబాబు విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు పి. రాజు, ఎన్. గురప్ప, రమణ, సిహెచ్ వరలక్ష్మి, దుర్గ, మహేష్ పలువురు మహిళలు పాల్గొన్నారు.

## కెఎల్‌రావు నగర్‌లో మంచినీటి సమస్యను పరిష్కరించిన
# ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ, జూలై 10 (ఆంధ్రపత్రిక):** పశ్చిమ నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలని కార్పొరేషన్ అధికారులకు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలు జారీ చేశారు. గత కొన్ని రోజులుగా తాము త్రాగు నీరు సమస్యతో కొట్టుమిట్టాడుతున్నామని,తమకు త్రాగునీరు అందించే విధంగా చేయాలని కోరుతూ కె ఎల్ రావు నగర్ ప్రాంత వాసులు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకువెళ్లారు. అసలు త్రాగునీరు సమస్య ఎందుకు వచ్చిందనీ, సరఫరా నిలిచిపోవడానికి గల కారణాలు పూర్తి వివరాలు తెలియజేయాలని సుజనా చౌదరి కార్పొరేషన్ త్రాగునీరు సరఫరాకు సంబంధించిన అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు. కేఎల్ రావు నగర్ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా త్రాగునీరు అందక ఈ ప్రాంతంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక టిడిపి డివిజన్ ప్రధాన కార్యదర్శి మక్కెన భాస్కర్ కుమార్, నమ్మి భాను ప్రకాష్ యాదవ్ కు తెలియచేయగా వారు తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం ఎస్. బేగ్ కు వివరించగా ఎన్డీఏ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కు సమస్య తెలియజేశారు. కెయల్ రావు నగర్ ప్రాంతపు ఏఈ రాజేష్‌కు వెంటనే సమస్య పరిష్కరించాలని సూచించారు. కె ఎల్ రావు ప్రాంతంలో ప్రాంతంలో త్రాగునీటి సమస్య పరిష్కరించిన విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరికి స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నారా లోకేష్‌తో
# పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్ భేటీ



**ఐరాల, జూలై, 10 ఆంధ్రపత్రిక:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి మోహన్ భేటీ అయ్యారు. ఉండవల్లి లోని సీఎం చంద్రబాబు నాయుడు నివాసంలో నారా లోకేష్‌ను ఎమ్మెల్యే మురళి మోహన్ మర్యాదలు పూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం నారా లోకేష్ కి కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన తర్వాత నారా లోకేష్‌తో పూతలపట్టు అభివృద్ధిపై చర్చించారు. నియోజ కవర్గంలో ఉన్న సమస్యలను నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్ళడంతో పాటుగా, ఐటీ పరిశ్రమలు, ఇతర పెట్టుబడులపై చర్చించారు. నియోజకవర్గంలో వెనుకబడిన పాఠశాల పునరుద్ధరణ, హాస్టల్స్ ఏర్పాటు వంటి అంశాలపై నారా లోకేష్‌తో ఎమ్మెల్యే మురళి మోహన్ చర్చించారు.

## కాణిపాకం స్వామివారిని దర్శించుకున్న
# ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు



**ఐరాల, జూలై 10 (ఆంధ్రపత్రిక):** ఐరాల మండలంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గు మళ్ళ ప్రసాద్ రావు. బుధవారం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి నీ దర్శించుకున్న చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు చే ఆశీర్వాదం చేయించి స్వామివారి తీర్థ ప్రసాదాలు చిత్రపటం అందజేసిన ఆలయ ఏఈ ఓ విద్యాసాగర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండయ్య యాదవ్, దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, ఐరాల మాజీ జెడ్పిటిసి ఎం లత బాబు నాయుడు, పూర్ణచంద్రరావు, హేమాద్రి నాయుడు, ప్రహల్లాద నాయుడు, జిల్లా నియోజకవర్గ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక విధానంపై
# ఓర్వలేకే వైసీపీ దుష్ప్రచారం




**విజయవాడ పశ్చిమ, జూలై 10(ఆంధ్రపత్రిక):** ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానాన్ని ఓర్వలేని వైసిపి నాయకుల దుష్ప్రచారాన్ని చేస్తున్నారని జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష ఆగ్రహం వ్యక్తంచేసారు. బుధవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతు ఎన్డీయే కూటమి చెప్పిన విధంగానే ఉచిత ఇసుక విధానాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిందని, అది జీర్ణించుకోలేని వైసిపి నాయకులు సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాన్ని చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం లోడింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ చార్జీలు చెల్లించుకుని ఇసుక తీసుకు వెళ్ళమని క్లియర్‌గా చెప్పినా కొంతమంది వైసీపీ నాయకులు ఈ ఉచిత ఇసుక విధానాన్ని తప్పు అని ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టినట్టు మా కూటమి ప్రభుత్వం చేయదని అన్నారు. అధికారంలోకి రావడానికి గతంలో అనేక అబద్ధాలను ప్రజలకు చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం తర్వాత ఒక్కటి కూడా అమలు చేయలేదని, అటువంటివారికి మా కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని అనూష మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం 2000 నుంచి పెన్షన్ 3000 పెంచడానికి ఐదు సంవత్సరాలు కాలం పట్టిందని, అయితే మా ఎన్డీయే కూటమి ప్రభుత్వం వచ్చిన నెల రోజుల వ్యవధిలోనే 3000 నుంచి 4000 చేసి పెన్షన్ లబ్ధిదారులకు అందజేసిన విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి ఆయాజ్, పసుపు లేటి నాగ కృష్ణ, తంగా రవి, దాసి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి కుండలతో మానవ
# జీవితం పెనవేసుకొని వుంది

-మల్కాజిగిరి 'ఎంపి' ఈటెల రాజేందర్





**గోల్కొండ,జూలై 10 (ఆంధ్రపత్రిక):** కుమ్మర్లు ఆది నుండి శ్రమ జీవులని అద్భుతమైన కళాకారులని నాగరికతకు కుమ్మరి తొలి మెట్టు కుండ ఆయువు పట్టు అని మల్కాజిగిరి 'ఎం'పి' ఈటెల రాజేందర్ అన్నా రు. తెలంగాణ కుమ్మర్ల గోల్కొం డ బోనాల ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గోల్కొండలో ఆదివారం (జూలై 7వతేది) నాడు నిర్వహించిన కుమ్మరుల తొలి బోనం పండుగ ఉత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కుండ' కుమ్మర వృత్తి ఉత్పత్తులు మెసపోటేమియ' సింధూ నాగరికత 'చరిత్ర 'సంస్కృతి సామాజిక వారసత్వ నిర్ధారణకు చరిత్ర కారులకు ఉపయోగపడే పరిశోధక సాధనం అని అన్నారు. కుమ్మర్ల తొలి బోనం పండుగ ఉత్సవంలో ప్రత్యేక అతిథిగా హాజరైన తెలంగాణ ఎకనామిక్ ఫోరం' తెలంగాణ కుమ్మర సంఘం880/ 2014 రాష్ట్ర శాఖ అధ్యక్షులు నేదునూరి కనకయ్య మాట్లాడుతూ కుమ్మర వృత్తి కళా నైపుణ్యాలకు అద్దం పడుతుందని మానవుని పుట్టుక నుంచి చావు వరకు మట్టి కుండలతో మానవ జీవితం పెనవేసుకొని వుంది. కుమ్మర వృత్తికి ప్రకృతికి మట్టికి విడదీయరానిసంబంధం ఉందని కుమ్మర వృత్తి పర్యావరణ పరిరక్షణకు ప్రజారోగ్య సంరక్షణకు దోహద పుడుతుందని అన్నారు. తెలంగాణ ప్రజాపతికుంభాకార్ సంఘ్ యువజన విభాగం అధ్యక్షులు 'సిల్వేరి 'శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం కుమ్మర వృత్తి పరిరక్షణకు కుమ్మర్ల సమస్యలపై ప్రభుత్వం అధ్యయనం జరపాలని అన్నారు. తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాల ఉత్సవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి' తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ' ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మర వృత్తిని సిరామిక్ ఉత్పత్తులను వొకేషనల్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశపెట్టీ యువతకు ఉద్యోగ స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ ఉత్సవకమిటీరాష్ట్రకోశాధికారి ధామ సత్యనారాయణ మాట్లాడుతూ కుమ్మర. వృత్తి పునర్జీవనానికి ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించి ఆర్థికంగా చేయూత నిచ్చి కుమ్మర్ల జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు. బెస్ట్ ఆర్టిస్ట్ అవార్డ్ గ్రహీత నేదునూరి సరిత కుమారి మాట్లాడుతూ సామాజిక 'సాంస్కృతిక ఆధ్యాత్మిక 'ఉత్సవాలు ఐక్యత ' ఆత్మగౌరవాన్ని సంకల్ప శక్తిని ఇనుమడింప చేయడానికి వేదికలుగా నిలుస్తాయని అన్నారు. తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాల ఉత్సవ సమితి రాష్ట్ర అధ్యక్షులు' ఆర్' విజయ్ కుమార్' ఉపాధ్యక్షులు'ఆర్ ప్రకాష్' కుమ్మరి' నర్సింహులు శ్రీ ఎస్' లాలయ్య 'చెలిమిల్ల ప్రేమ కుమార్' కాకులారం శంకర్' ఆర్గనైజింగ్ కార్యదర్శి కాకులారం' కృష్ణ 'సహాయ కార్యదర్శి 'కుమ్మరి రామచంద్రయ్య 'ఎక్స్క్యూటివ్ మెంబెర్స్' ఆర్' చంద్రమోహన్ ఆర్' రాంకుమార్' దామా నంద కుమార్ 'తదితరులు పాల్గొన్నారు.

## డానియేలు సేవలు
# మరువలేనివి

ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ,జులై 10 (ఆంధ్రపత్రిక):** పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేసి తెలుగుదేశం పార్టీలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చికున్న వ్యక్తి డానియేలని, డానియేలు పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆటోనగర్లోని జిల్లా టిడిపి కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఇస్త్రం డానియేలు మొదటి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై డానియేలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపును ఇచ్చినా వెంటనే స్పందించి ఇస్త్రం డానియేలు నిర్వహించేవారని చెప్పారు. నియోజకవర్గ స్థాయి కార్యక్రమాల్లో తానే ముందుండి నడిపించడంతో పాటుగా చక్కటి వాగ్ధాటితో పార్టీ కార్యకర్తలు, నాయకులను ఆకట్టుకునే వారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ గెలిచి అధికారం చేపట్టే సమయంలో ఆయన ఉండి ఉంటే చాలా సంతోషించేవారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఇస్త్రం డానియేలు చేసిన కృషి మరువలేనిదని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఎస్సీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు సొంగా సంజయ్వర్మ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటు చేస్తూ, దళితులకు ఏ కష్టం వచ్చినా వాటి పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తి డానియేలు అన్నారు. నిరంతరం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలనే తపనతో పనిచేశారన్నారు. విధిరాతను ఎవరూ మార్చలేనిరని డానియేలు మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నుపాటి గాంధీ, గొల్లపూడి నాగేశ్వరరావు, దోమకొండ రవికుమార్, నందిపాటి దేవానంద్, మల్లెల రామకృష్ణ, పుట్ల రమణ, పరిశపోగు విజయ్, కోనేరు రాజేష్, కోడూరు ఆంజనేయ వాసు, కొలసాని నాగమణి, పామర్తి కిషోర్, దేవేంద్ర, జమిలి సురేష్, పరసా క్లైవ్, భద్ర, దైదా మహేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్‌ను కలిసిన కర్రిగౌరి



**విజయవాడ పశ్చిమ, జూలై 10, (ఆంధ్రపత్రిక):** మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహనరెడ్డిని తాడేపల్లిలోని ఆయన నివాసంలో కాపునాడు విజయవాడ పశ్చిమ అధ్యక్షులు కర్రి గౌరి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కర్రి గౌరి మాట్లాడుతు రానున్న 2029 ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. తాము పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ పార్టీని బలోపేతం చేసేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు.ప్రజలు కూడా మళ్లీ వైసీపీ వైపు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# శ్రావణికి పలువురు నాయకుల నివాళి



**విజయవాడ పశ్చిమ, జూలై 10 (ఆంధ్రపత్రిక):** అత్తింటివారి ఆరళ్లకు బలైపోయిన నాగులవంచ శ్రావణికి పలువురు నాయకులు నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలిగించాలని భగవంతుడిని ప్రార్థించారు. బుధవారం శ్రావణి సంస్మరణ కార్యక్రమం బంగారయ్యకొట్టు సందులోని ఆమె స్వగృహం వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతు శ్రావణి సంఘటనలో ఆమెకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకునేలా కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, అత్తులూరి పెద్దబాబు, తెలుగుదేశం రాష్ట్ర నాయకులు నాగుల్‌మీరా, 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ, తెలుగుదేశం నాయకులు నాగోతి రామారావు, బంకా నాగమణి, బిజెపి నాయకులు బి. శివకుమార్ పట్నాయక్,విద్యావేత్తలు ఎన్.సూర్యారావు, ఎన్వి. రావు, ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణుల సంఘం నాయకులు నవిరి మహేష్, ద్రాక్షారపు రాము, ఉప్పాడి రాము, వేముల వెంకట్రావు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మా డిమాండ్లు తీర్చండి: ఎం.ఈ.ఓకి
# వినతిపత్రం అందజేసిన కాంట్రాక్టు ఉద్యోగులు



**కొయ్యలగూడెం,జూలై 10 (ఆంధ్రపత్రిక):** కొయ్యలగూడెం మండలం విద్యాశాఖ అధికారి సురేష్ బాబుకు వినతి పత్రం అందజేసిన కాంట్రాక్టు ఉద్యోగులు. ఎంఈఓ కార్యాలయంలో ఆయనకు వినతి పత్రం సమర్పించారు. పాఠశాలలో విద్య సమగ్ర శిక్ష అభియాన్ లో కాంట్రాక్టు విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ కోరికలు పరిష్కరించాల్సిందిగా ఎంఈఓ సురేష్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఎంఈఓ కార్యాలయం వద్ద బుధవారం ఉద్యోగులంతా సమావేశమై తమ డిమాండ్లను ప్రభుత్వానికి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ పంతొమ్మిది నుంచి జనవరి తొమ్మిది 2024 సంవత్సరం వరకు 22 రోజులపాటు సమ్మె నిర్వహించి ఉన్నామన్నారు.ఈ నేపథ్యంలో ఎన్నికల సందర్భంగా కూటమి నాయకులు తమ ప్రభుత్వం పాలనలోకి వస్తే సమ్మె కాలానికి సంబంధించి జీతభత్యాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా ప్రస్తుతం మే,జూన్ నెలలకు సంబంధించి జీతాలను చెల్లించాలని కోరారు.కార్యక్రమంలో ఏ సత్యనారాయణ,ఎస్.దుర్గా,యం.వీరస్వామి, ఎం.పుల్లారావు ఎం,జ్యోతి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఆణిముత్యాలకు నగదు బహుమతి పురస్కారం

## ముఖ్యఅతిథిగా కాగిత కృష్ణ ప్రసాద్



**బంటుమిల్లి, జూలై 10 (ఆంధ్రపత్రిక):** ఈ నాగరిక సమాజంలో దొంగలు కూడా దొంగిలించలేని ఆస్తి విద్య ఒక్కటేనని ప్రతి ఒక్కరూ విద్యావంతులై అభివృద్ధి సాధించాలని పెడన శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం సాయంత్రం బంటుమిల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏపీ ఎస్సీ సంక్షేమ సంఘం పెడన నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో 2023- 24 సంవత్సరంలో బంటుమిల్లి కృత్తివెన్ను మండలాల్లో పదవ తరగతి ఫలితాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన పదో తరగతి దళిత విద్యార్థులకు సన్మానము, నగదు బహుమతి కార్యక్రమంలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలననే స్థానిక సంస్థలు ఎన్నికలు గాని, రాజకీయంగా పదవులు పొందడంలో గాని, ఉద్యోగాలు సాధించడంలో గాని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల బడుగు బలహీన వర్గాలకు గుర్తింపు, అవకాశాలు లభిస్తోందని ఆయన అన్నారు. సమాజంలో స్వేచ్ఛగా మాట్లాడటం, జీవించ గలగడం అంబేద్కర్ చలవెనన్నారు. విద్యార్థులు పట్టుదల క్రమశిక్షణతో చదువుకొని సమాజంలో ముందుకు వెళ్లాలని, అంబేద్కర్ ఆశయాల సాధనకు అందరూ నడుంబించాలని కాగిత పిలుపునిచ్చారు. సమాజంలో అనేక సమస్యలను పోరాటం ద్వారా పరిష్కారానికి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అలాగే ఎస్సీ యూనియన్లు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో బంటుమిల్లి కృత్తివెన్ను మండలాల్లో పదో తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానం సాధించిన కృత్తివేను మండలం లక్ష్మీపురం జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థి జి ప్రవీణ్ కు ఈదా మేరీ ప్రకటించిన 15000 రూపాయల నగదు బహుమతిని, అలాగే ద్వితీయ స్థానం సాధించిన బి ఐశ్వర్య జడ్.పి.హెచ్.ఎస్ అర్తమూరు కు దండే వెంకటరత్నం ప్రకటించిన పదివేల రూపాయలు నగదు బహుమతిని అలాగే తృతీయ స్థానం సాధించిన కృత్తివెన్ను మండలం సంగమూడి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ఎం మహాలక్ష్మికి గంట చిన్న వెంకటేశ్వరరావు ప్రకటించిన 5000 రూపాయలు నగదు బహుమతిని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా అసోసియేషన్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమాని జిల్లా ఎస్సీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కోన సునీల్ కుమార్, వేము కోటేశ్వరరావు ,ఇదా మేరీ, ధండే వెంకటరత్నం ,బట్టు శ్యాం ప్రసాద్, జి చిన్న వెంకటేశ్వరరావు, పెడన నియోజకవర్గం ఎస్సీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తోకల మోహన్ రావు , రవికుమార్, తదితరులు అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బంటుమిల్లి కృత్తివెన్ను మండల విద్యాశాఖ అధికారులు బి.త్రిపుర సుందరి దేవి,ఏ వెంకటేశ్వరరావు, ప్రసాదరావు జడ్పిటిసి మలిశెట్టి వెంకటరమణ,మాజీ జడ్పిటిసి దాసరి కరుణ జ్యోతి ,మాజీ మండల టిడిపి అధ్యక్షులు ఇల్లూరి లీలా కృష్ణ, అంగర రంగనాథ్, బొర్రా కాశీ విశ్వేశ్వరరావు ,రేవు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోరుకొండలో లక్ష మట్టి శివలింగాలు రెడీ







**కోరుకొండ, జూలై 10 (ఆంధ్రపత్రిక):** శ్రీ భోగలింగేశ్వర ధార్మిక సేవా సమితి చేపట్టిన కోటి మట్టి శివలింగాల సిద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కోరుకొండలో సుమారు లక్ష శివ లింగాలు సిద్ధం చేశారు. ఈకార్యక్రమం గత పది రోజు లుగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. రాజమహేంద్రవరం శ్రీ భోగలింగేశ్వర ధార్మిక సేవా సమితి వారికి అందించడం కోసం కోరుకొండ గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మీ సరోజ వీర గణేష్ దంపతులు, జనసేన పార్టీ నాయకులు బదిరెడ్డి దొర తులసీ దంప తుల సమక్షంలో హరే రామ్ నగర్ సమాజం మందిరం నందు బంక మట్టితో కోటి శివలింగాల తయారు కార్యక్రమం జరిగింది. ఇప్పటి వరకు లక్ష శివలింగాలు కోరుకొండలో తయారు చేయటం జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు. కోరుకొండ శివాలయం సెంటర్ నుండి శనివారం శివలింగాలను భారీ ఊరేగింపుగా తీసువె ళ్లి ధార్మిక సేవా సమితికి అందిం చడం జరుగుతుందన్నారు. శివలింగాల తయారు చేయడం కోసం శర్మ, అపర్ణ కిషోర్, పాలు దొర, గ్రామ సర్పంచి దంపతులు, బద్దిరెడ్డి తులసి దొర దంపతు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మట్టి శివలింగాలను ధార్మిక సేవా సమితికి అప్పగించేందుకు పట్టబోయే ఊరేగింపు కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జె లావణ్య కోరారు. ఈకార్యక్రమంలో కటకం శేషు, బడగల్లపాటి శ్రీనివాస్, వెంకీ పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## నిడదవోలు కేంద్రంగా
# టెంపుల్ టూరిజం, ఇకో టూరిజం

**అభివృద్ధికి నూతన బస్సు సర్వీసులు ఏర్పాటు చేయనున్నాం.....**

**ఆర్టీసీ అధికారులు పీపుల్స్ ఫ్రెండ్స్ అనే విధానాన్ని పాటించాలి.**

**నిడదవోలు - విశాఖపట్నం వెళ్ళే సూపర్ లగ్జరీ నూతన బస్సు సర్వీస్.**

**ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్.....**





**రాజమహేంద్రవరం, జూలై 10(ఆంధ్రపత్రిక):** మారుమూల గ్రామీణ ప్రాంతాలతో పాటు దూర ప్రాంత ప్రజలకు అన్నివేళలా బస్సు సర్వీస్ సౌకర్యం కల్పించే విధంగా రోడ్డు రవాణా సంస్థ అధికారులు బస్ సర్వీసులను పునరుద్ధరింపచేసి పూర్వవైభవాన్ని తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర పర్యటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక నిడదవోలు బస్టాండ్ ఆవరణలో నిడదవోలు వయా పంగిడి, రాజమహేంద్రవరం మీదుగా విశాఖపట్నం వెళ్ళే సూపర్ లగ్జరీ నూతన బస్సు సర్వీస్ మంత్రి కందుల దుర్గేష్ స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు నుంచి విశాఖపట్నం వెళ్లే నూతన బస్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నిడదవోలు బస్ డిపో ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంతాలతో పాటు ఇతర దూర ప్రాంతాల కూడా ప్రజలకు రవాణా సౌకర్యం కల్పిస్తుందన్నారు. ప్రజలు గ్రామీణ ప్రాంతాలకు ప్రయాణం చేసేందుకు ఆర్టీసీ బస్సులు ఎంతో సురక్షితమైనవని అన్నారు. ఆర్టీసీ అధికారులు అన్ని మారుమూల ప్రాంతాలకు బస్ సర్వీసులను పునరుద్ధరించాలన్నారు. ఆర్టీసీ డ్రైవర్ క్వాలిఫైడ్ డ్రైవర్లు అయినందున బస్సు ప్రయాణం ఎంతో సురక్షితమైనదిగా పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తదుపరి హైదరాబాద్ వెళ్లే సర్వీసులను తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలు నిర్ణయం తీసుకొని ఆ దిశగా సర్వీసులు నడుపుతున్నారన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ లో బ్లీచింగ్ చేస్తూ అభివృద్ధి చేసే దిశగా ఆర్టీసీ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. ఆర్టీసీ అధికారులు పీపుల్స్ ఫ్రెండ్స్ అనే విధానాన్ని పాటించాలన్నారు. అదేవిధంగా ఈ డిపో నుండి ఎక్కువ రూట్స్ బస్సు సర్వీసు అందించి ప్రయాణికులకు మరింత సౌకర్యాన్ని కల్పించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు.

**పర్యాటక రంగ అభివృద్ధి దిశగా చర్యలు చేపడతాం.. మంత్రి దుర్గేష్**

టెంపుల్ టూరిజం, ఇకో టూరిజం పర్యాటక రంగంలో బాగా అభివృద్ధి చెందిందని, నిడదవోలును కేంద్రంగా తీసుకొని ఈ ప్రాంతంలో ఉన్న అన్ని దేవాలయాలకు, ఇతర పర్యాటక స్థలాలకు తీసుకు వెళ్లే విధంగా ప్రత్యేకమైన ప్యాకేజీ ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈ పర్యాటక ప్రాంతాలకు నిడదవోలు డిపో ద్వారా బస్ సర్వీసులను అందించే దిశగా ప్రత్యేకమైన ప్రణాళిక రూపొందించాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కు సూచించడం జరిగిందని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాలకు పల్లె వెలుగు బస్సులతో పాటు దూరప్రాంతాలకు సూపర్ లగ్జరీ డీలక్స్ బస్సులను పెంపొందిస్తూ నిడదవోలు డిపోకు పూర్వపు వైభవాన్ని తీసుకువచ్చే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజారవాణా అధికారి షర్మిల అశోక్, నిడదవోలు డిపో మేనేజర్, స్థానిక నాయకులు రంగా రమేష్ కొమ్మన వెంకటేశ్వరరావు అధికారులు పాల్గొన్నారు.

## స్టాక్ పాయింట్‌లో ఉన్న
# ఇసుక వివరాలు ప్రదర్శించాలి

**వినియోగదారులకు కచ్చితంగా ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకూ మాత్రమే లావాదేవీలు నిర్వహించాలి**

**ఇసుక పాలసీ యొక్క సమర్థవంతమైన నిర్వహణ వ్యవస్థ ఉండాలి: కలెక్టర్ పి.ప్రశాంతి**




**రాజమహేంద్రవరం, జూలై 10 (ఆంధ్రపత్రిక):** వినియోగదారునికి ఇసుక ఎంత ధరకు అందుబాటులో ఉంది అన్న వివరాలు పూర్తి పారదర్శకంగా ప్రదర్శించే ఏర్పాట్లు చేపట్టాలని, అధికారులు సిబ్బంది విధులు-బాధ్యతల విషయంలో ఖచ్చితత్వం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, ఎస్పీ పి జగదీష్ ఇన్చార్జి జెసి కే.దినేష్ కుమార్ సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, సమన్వయ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ, ఇసుక స్టాక్ పాయింట్ వద్ద ఏరోజుకారోజు ఏ మేరకు స్టాకు నిలువ ఉన్నది ఎంత వినియోగం జరిగినది తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ఉచిత ఇసుక పాలసీకి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో 43 అనుసరించి నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. సంబంధిత వ్యక్తుల పూర్తి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇరిగేషన్ అధికారులు డి-సిల్టేషన్ రిజర్వాయర్లు, ట్యాంకు బండ్స్ ను గుర్తించాలని కలెక్టర్ ప్రశాంతి తెలియ చేశారు. అందుకు అనుగుణంగా కార్యకలాపాలు నిర్వహించేలా క్లియరెన్స్ ధృవీకరణ పొందాల్సి ఉందన్నారు. త్రవ్వకాల విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మైన్స్, ఇరిగేషన్ సమన్వయంతో పనిచేయాల్సి ఉందన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి జగదీష్ మాట్లాడుతూ సేబ్, పంచాయతీ రాజ్, పోలీసు, రెవెన్యూ శాఖ లు ఆధ్వర్యంలో సమీకృత చెక్ పోస్టులను నిర్వహించాజ్ ఉంటుందని తెలిపారు. ట్రక్ షీట్స్ జారీ చేసే సమయంలో లోడింగ్ పాయింట్ సమయము కచ్చితంగా ఉండాలని ఆ మేరకు మాత్రమే వాహనాలను అనుమతిస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో సాయంత్రం ఆరు తర్వాత ఇసుక రవాణా జరగకుండా స్టాక్ పాయింట్ల వద్ద ముందే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ కే దినేష్ కుమార్ మాట్లాడుతూ ఇసుక లావాదేవీలు సంబంధించి పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ విధానం అమలు చేయాల్సింది అన్నారు. డిపిసి ఆమోదించిన ధరల ప్రకారం వినియోదారులకు ఇసుక లభ్యత రవాణా ఖర్చులుపై చర్య తీసుకోవాలన్నారు. ప్రతి పాయింట్ వద్ద ఖచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు పరిరక్షణ నిఘా వ్యవస్థ పటిష్ఠం చేయాలన్నారు. ఇసుక కోరే వినియోగదారుల ఆధార్, ఫోన్ నెంబర్, అధికారిక ఇంటి ప్లాన్, లేదా సంబంధిత పట్టణ ప్లానింగ్ విభాగం అధికారి / గ్రామ పంచాయతీ కార్యదర్శి ధ్రువపత్రాలు తప్పని సరి అన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ శ్రీవాత్సవ, జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, మైన్స్ సహాయ సంచాలకులు ఎం సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఈ ఈ జి.కాశీ విశ్వేశ్వర రావు, ఆర్టీవో కెవి.కృష్ణారావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ డి.బాల శంకర రావు, డిపిఓ డి .రాంబాబు, ఇరిగేషన్ డి ఈ.రమేష్, తహసీల్దార్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు సనాతన ధర్మ సమితి సత్కారం



**గోకవరం/జగ్గంపేట, జూలై 10 (ఆంధ్రపత్రిక):** గోకవరం మండలంతో పాటు పరిసర అనేక ప్రాంతాల్లో హిందూ ధర్మ పరిరక్షణ ప్రధాన ధ్యేయంగా నిర్విరామంగా కృషి చేస్తున్న సుప్రసిద్ధ ధార్మిక సంస్థ సనాతన ధర్మ ప్రబోధనా స్వచ్ఛంద సమితి సభ్యులు మర్యాదపూర్వకంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఎమ్మెల్యే నెహ్రూకు భాగవత గ్రంధాన్ని అందజేశారు. ఈసందర్భంగా నెహ్రూ సమితి సభ్యులను ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆప్యాయతతో పలకరించి, చక్కటి ఆదరాభిమానాలు చూపించి, సమితి అభివృద్ధికి కావలసిన తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో తన స్వగ్రామమైన ఇరిపాకలో బృహత్తర భక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్టుగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా, ఉపాధ్యక్షులు అక్షింతల రాజా, ప్రధాన కార్యదర్శి దోసపాటి సుబ్బారావు, సమితి సభ్యులు కొత్తపల్లి సత్యనారాయణ, కరిబండి వెంకటేశ్వరరావు, కొరిపిల్లి అప్పలస్వామి, నంగినీడి రాంబాబు, సిద్ధా వాసు, అడబాల నూకరాజు, మార్నిడి రంగబాబు, గుర్రాల వెంకటేశ్వరరావు, కాంద్రేగుల కుమార్, పెదిరెడ్ల సత్యనారాయణ, వలసాల చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ టీవీ నారాయణ, డాక్టర్ జి.సుమలతలకు ఐపిఎ అవార్డ్

**కోరుకొండ, జూలై 10 (ఆంధ్రపత్రిక):** హైదరాబాద్‌లో ఈనెల 5,6,7 తేదీలలో జరిగిన 73వ ఐపిసి (ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్) సమావేశాలలో ఫార్మసీ విద్యా రంగానికి చేసిన సేవలకు గాను, ఇండియన్ ఫార్మాస్యూ టికల్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ తన్నీరు వెంకటనారాయణకు ప్రతిష్టాత్మక ఎంఎల్ ష్రాఫ్ అవార్డు, అదే విధంగా ఐహెచ్‌పిఏ అవార్డు, వికాస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.సుమలతకు ఐపిఏ ఫెలోషిప్ అవార్డు ప్రధానం చేశారు. 2023 సంవత్సర ఉత్తమ ఐపిఎ ప్రాంతీయశాఖ అవార్డును వికాస్ ఫార్మసీ కళాశాలలో ఉన్న ఈశాఖకు బహుకరించారు. ఈ సమావేశములలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐపిసి అధ్యక్షులు హెటిరో కంపెనీ చైర్మన్ బి.పార్థసారథిరెడ్డి తదితరులు పాల్గొన్నట్టు తెలిపారు.

## ఆదిత్య తక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు
# విద్యార్థుల ప్రమాణ స్వీకరణ




**రాజమహేంద్రవరం, జూలై 10 (ఆంధ్రపత్రిక):** విద్యార్థులు చదువుతోపాటు నాయకులు అలవర చుకుంటూ సమాజంలో ధైర్యంగా మెలగడం, వారు అనుకున్న రంగాలలో అడుగులు వేస్తూనే ఉపాధ్యాయుల సలహాల ద్వారా ముందుకు సాగుతారు. మనదేశం ప్రజాస్వామ్య దేశం. మనమందరం మనదేశంలో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో, సమానత్వంతో, సోదరభావంతో ఎలా మెలుగుతున్నామో అదే పాఠశాలలోని విద్యార్థులందరు క్రమశిక్షణతో మెలగాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలో కొంత మంది ప్రతిభ గల విద్యార్థిని విద్యార్థులను ఎన్నుకుని వారికి తగు భాధ్యతలను కేటాయించారు. హౌస్ కెప్టెన్లు, క్రీడలలోను, చదువులో నైపుణ్యత కనబరుస్తున్న విద్యార్థులకు ముఖ్య నాయకత్వ భాధ్యతను అందించారు. ప్రభుత్వ ప్రధమ పౌరుడిని ఎలా ఎన్నుకుంటున్నారో అదే విధంగా ప్రధమ బాలుడు, ప్రధమ బాలికగా ఇద్దరు విద్యార్థులను, ప్రతి తరగతికి ఒక నాయకుడిని స్కూల్ కౌన్సిల్ ద్వారా ఎన్నుకుని వారికి భాధ్యతలు అప్పగించారు. ఈ ముఖ్య అతిధులుగా రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో జైలర్గా బాధ్యతలు పొందిన కె.దుర్గా రమేష్ డిప్యూటి జైలర్ ఆర్.వీరబాబు విచ్చేసి విద్యార్థులకు నాయకత్వ గుర్తింపు బ్యాడ్జిలను ప్రధానం చేసి, వారి చేత ప్రమాణాస్వీకారం చేయించి పాఠశాలను క్రమశిక్షణా మార్గంలో నడిపించాలనే దిశను నిర్దేశించారు. ఎన్నికైన విద్యార్థులందరిని ఆదిత్య తక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ శృతిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు లీసా బర్ధన్ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమం నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడమే.

# నెరవేరనున్న పేదల సొంతింటి కల

**ఊపందుకోనున్న నిర్మాణరంగం**

**ఉచిత ఇసుక పాలసీ రాష్ట్ర ప్రగతికి బాట**

**పేదవర్గాలకు తెలుగుదేశం ఎన్డీఏ ప్రభుత్వం అండ**

**టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వెల్లడి**



**కోరుకొండ, జూలై 10 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి తీసుకువచ్చిన ఉచిత ఇసుక పాలసీ రాష్ట్ర ప్రగతికి బాట వేస్తుందని, పేదల సొంతింటి కల నెరవేరనుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు తనకాల నాగేశ్వరరావు, కంటే నాగకేశవరావు, గంగిశెట్టి చంటిబాబు వెల్లడించారు. బూరుగుపూడిలో ఉన్న రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇసుక పాలసీని అమలు చేస్తుందని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు అందజేసిందని వెల్లడించారు. ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఉచిత ఇసుక పాలసీ వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించిందని తెలియజేశారు. అధికారంలోకి వచ్చిన నెల రోజుల లోపే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని అమలు చేశారని తెలియజేశారు. జీవో నెంబర్ 43 ద్వారా ఇసుక పాలసీ అమలు చేయడంతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందన్నారు. నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే తెలుగుదేశం విధానమన్నారు. పారదర్శకత, ముందుచూపుతో ఉచిత ఇసుక పాలసీని రూపొందినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం హయాంలో ఇసుక మాఫియా కోట్లు కొల్లగొట్టిందని ఆరోపించారు. పేదలు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు ఖర్చు అయితే అందులో ఇసుక కొనటానికి కేవలం 3 లక్షల రూపాయలు ఖర్చు అయ్యే పరిస్థితి ఉండేదని తెలియజేశారు. గృహ నిర్మాణ శాఖ సరఫరా పేరుతో 98 లక్షల టన్నుల ఇసుక మింగేసారని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులు గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలియజేశారు. గత వైస్సార్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని వివరించారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈవిధానంతో భవన నిర్మాణ కార్మికులు ఎంతో సంతోషంగా ఉన్నారని వెల్లడించారు. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తూ, పేదవర్గాల్లో పండగ వాతా వరణం తీసుకు వచ్చిందన్నారు. ఇసుక పాలసీ అమల్లో నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల ప్రగతే ద్యేయంగా అక్రమ ఇసుక తవ్వకాలను నిరోధిస్తూ, నిరంతరం విజిలెన్స్ పర్యవేక్షణ ఉంటుందని తెలియజేశారు.

సుప్రీంకోర్టు, హైకోర్టు, ఎన్జీటీ నిబంధనలు కనుగుణంగా పర్యావరణ పరిరక్షణ దెబ్బ తినకుండా ఉచిత ఇసుక అందిస్తారని వెల్లడించారు. జిల్లాస్థాయిలో శాండ్ కమిటీలు ఏర్పాటు చేసి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు, మైనింగ్ అధికారులు పర్యవేక్షిస్తారని తెలియజేశారు.

ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయ మన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్య క్షులు పురందరేశ్వరి, ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు అడపా వీరబాబు, మాధబోయిన అప్పారావు, మాజీ సర్పంచ్ బుడ్డిగ వీర వెంకట సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## భూమి కౌలు హక్కు బహిరంగవేలంపాట ప్రకటన

తూ//గో// జిల్లా నందు కోరుకొండ - గోకవరం మండలాలలో గల ఈ క్రింద ఉదహరించిన షెడ్యూల దాఖలా భూములను 3 సం//ల కాలపరిమితికి గాను అనగా 2024-25 నుండి 2026-27 వరకు మాత్రం శ్రీ తనిఖీదారు, దేవదాయశాఖ, రాజమహేంద్రవరం వారి సమక్షమున - ఆలయ కార్యనిర్వహణాధికారి వారిచే బహిరంగవేలంపాటలు నిర్వహించబడును. ఆశక్తిగలవారు పాల్గొనుటకు వీలుగా ఈ ప్రకటన జారీచేయడమైనది.

### షెడ్యూలు

| వ. నెం. | దేవస్థానం పేరు ఎడ్రస్సు | భూమి వివరములు | | | పాట జరుగు తేది / సమయం | పాట జరుగు ప్రదేశము |
|---|---|---|---|---|---|---|
| | | గ్రామం | ఆర్.ఎస్.నెం. | విస్తీర్ణం యం.నెం | | |
| 1. | శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం కోరుకొండ గ్రామం కోరుకొండ మండలం తూ//గో// జిల్లా | తంటికొండ | 157/2 | 1-87 | 8.20-7-2024 శనివారం ఉదయం 10-00 గం..లకు | దేవస్థానం వద్ద |
| | | తిరుమలాయిపాలెం | 300,301/4 వగైరాలు 5 ప్రతులుగా | 22-90 | | |
| | | గాదెలపాలెం | 313 | 2-08 | | |
| | | గుమళ్ళదొడ్డి | 42/2 వగైరాలలో 3 ప్రతులుగా | 4-93 | | |
| | | జంబూపట్నం | 72 | 1-76 | | |
| | | కాపవరం | 110 | 1-56 | | |
| | | కోటికేశవరం | 89/1 | 1-59 | | |
| | | | | 36-69 | | |

షరా : పూర్తి వివరములు ఆయా గ్రామ రెవిన్యూ కార్యాలయముల నోటీసు బోర్డునందు ప్రకటన కొరకు ఉంచిన కరపత్రములు ద్వారా తెలుసుకొనవలెను.

8.5-7-2024
కోరుకొండ

కార్యనిర్వహణాధికారి

## తిరుపతి అభివృద్ధికి

# కలిసి పని చేద్దాము

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు
అభివృద్ధి అంశాలకు కౌన్సిల్ ఆమోదం
మేయర్ శిరీష, కమిషనర్ అదితిసింగ్
తిరుపతిని అభివృద్ధి వైపుకు తీసుకెలుదాము
ఎంపి గురుమూర్తి, ఎమ్మెల్సి సిపాయి సుబ్రమణ్యం



**తిరుపతి,జులై 10 ఆంధ్రపత్రిక :** తిరుపతి అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది అందరు కలిసి పని చేద్దామని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో కోరారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం బుధవారం ఎస్వీ యూనివర్సిటీ సెనెట్ హాల్లో మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన, కమిషనర్ అదితి సింగ్ అజెండాను ప్రవేశ పెట్టడం జరిగింది. కౌన్సిల్ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తిరుపతి ఎం.పి డాక్టర్ మద్దిల గురుమూర్తి, ఎమ్మెల్సి సిపాయి సుబ్రమణ్యం హాజరవగా డిప్యూటీ మేయర్ ముద్రనారా యణ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు కౌన్సిల్ సమావేశం లో అజెండా అంశాలపై చర్చించి ఆమోదించారు. సమా వేశంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతి అభివృ ద్ధి కోసం ఎంపి, ఎమ్మెల్సి, మేయర్, కార్పొరేటర్లు, అధికా రులు అందరి సహకారంతో పని చేద్దామన్నారు. తిరుపతిలో అండర్ డ్రైనే జి సిస్టం పాతది అయిపోవడం, కొత్తగా యుడిఎస్ ఏర్పాటు చేసుకో వల్సిన అవసరం ఉందన్నారు. శానిటేషన్ మెరుగు పరుచుకోవల్సిన అవసరం వుందని, త్రాగునీరును సాఫీగా సరఫర జరిగేలా చూడాలని, ఇన్నర్ రహదారులను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. టిడిఆర్ బాండ్లపై వస్తున్న ఆరోపణలపై ఒక నిజనిర్ధారణ కమిటి ఏర్పాటు చేయాలన్నారు. ఆగస్టు 15 లోపు అన్న, డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ మన కౌన్సిల్ ఆహ్వానితులుగా నియమితులైన ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సిల సహకారంతో తిరుపతిని అభివృద్ధి చేసుకుందమాన్నారు. నగర అభివృద్ధి కోసం అధికారుల సహకారంతో కార్పొరేటర్లు అందరం కృషి చేద్దామన్నారు. కమిషనర్ అదితిసింగ్ మాట్లాడుతూ అభివృద్ధి అంశాలపై కౌన్సిల్ సమావేశంలో చర్చించి ఆమోదించడం జరిగిందన్నారు. కార్పొరేటర్లు తెలియజేసే సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ ఎప్పుడో 30 సంవత్సరాల ముందు ఏర్పాటు చేసుకున్న యుడిఎస్ సిస్టం మొత్తాన్ని నూతనంగా నిర్మించుకోవాలని సూచిస్తూ ఇందుకోసం ఎంపిగా పూర్తిగా సహకరిస్తానని తెలిపారు. తిరుపతిలో ఆర్టీసి బస్టాండ్, రైల్వే స్టేషన్ల అభివృద్ధికి, ముఖ్యంగ తిరుపతి ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్సి సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ తిరుపతిని అందరి సమన్వయంతో కలిసికట్టుగా అభివృద్ధి వైపుగా తీసుకెలుదామన్నారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మాట్లాడుతూ అన్ని డివిజన్లలో అభివృద్ధి చేయాల్సిన పనులు వున్నాయని, వాటిపై దృష్టి సారించాలని సూచించారు. అజెండాలోని తీర్మానించిన ముఖ్య అంశాల్లో లక్ష్మీపురం సర్కిల్, రామానుజుచార్య సర్కిల్, ఆర్టీసి బస్టాండ్ సర్కిల్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు కొరకు 55.89 లక్షలను కేటాయించడం జరిగింది. ఒక సంవత్సరానికి 23 అద్దె వాహనములు ఏర్పాటు చేసుకొనుటకు 1,03,20,000లను ఆమోదించడం జరిగింది. తూకివాకం డ్రైవేస్ట్ షెడ్ కు మిషనరి, ఫౌండేషన్, లైటింగ్ కోసం 39,85,000 ఆమోదం. 11వ వార్డులో పెద్దకాపు లేఔట్ ప్రదేశములో సిసి రోడ్డు, కాలువల నిర్మాణానికి 37.80 లక్షలకు ఆమోదం. హెల్త్, ఇంజనీరింగ్, యుడిఎస్ కార్మికులకు, సిబ్బందికి యూనిఫారం, చెప్పులు, సోపులు, కొబ్బరినూనె తెప్పించుటకు 87,10,000 ఆమోదం. 35వ వార్డులో పాత యుడిఎస్ పైప్ లైన్లు మార్చుటకు, రోడ్లు డ్యామేజ్ అయిన చోట్ల కొత్త సిసి రోడ్లు వేయుటకు 40,70,000 ఆమోదం. 1 నుండి 50 వార్డుల్లో యుడిఎస్ లైన్లు నందు బ్లాక్ తీయుటకు కావల్సిన వస్తువులు, మిషనరి కోసం 41,55,000 ఆమోదం.

జోన్ 1,3,4 వార్డుల్లో 49.35 లక్షలు, అదేవిధంగా 5,6,7 వార్డుల్లో పెద్ద కాలువల్లో పూడికలు తీయించుటకు 49.80 లక్షలకు ఆమోదం. వీధి కుక్కలకు శస్త్ర చికిత్సలు చేసి, యాంటీ రాబీస్ వ్యాక్సిన్లు వేయుటకు ఒకొక్క కుక్కకు 1200 చొప్పున అనిమల్ కేర్ ల్యాండ్ వారికి సంవత్సరానికి అయ్యే ఖర్చు 48.6 లక్షలు చెల్లించేందుకు ఆమోదం. నగరంలోని 4 అన్నా క్యాంటీన్లను ప్రైవేటు వారికి కేటాయించిన లీజులను రద్దు పరుస్తూ, త్వరలోనే అన్నా క్యాంటీన్లు ఏర్పాటుకు, తిరుపతి నగరంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.

## అన్నప్రసాద విభాగంలో ఇటీవల తీసుకున్న చర్యల వల్ల

# నాణ్యత పెరిగింది

**– అన్నప్రసాద కేంద్రాన్ని తనిఖీ చేసిన టీటీడీ ఇఓ జె.శ్యామలరావు**

**తిరుమల,జులై 10 (ఆంధ్రపత్రిక) :** దేశ విదేశాల నుండి ప్రతి రోజు శ్రీవారి దర్శనానికి విచ్చేసి వేలాది మంది భక్తులకు మరింత రుచికరమైన అన్న ప్రసాదాలు అందించేందుకు ఇటీవల తీసుకున్న చర్యల వల్ల నాణ్యత బాగా పెరిగిందని టీటీడీ ఇఓ జె.శ్యామలరావు చెప్పారు. తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రాన్ని టీటీడీ ఇఓ జెఇఓ వీరబ్రహ్మంతో కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇఓ మీడియాతో మాట్లాడుతూ, తిరుమలలో ప్రతిరోజు 2 లక్షల మందికి టీటీడీ అన్నప్రసాదాలు అందిస్తోందని తెలిపారు. భక్తులకు మరింత నాణ్యమైన, రుచికరమైన అన్న ప్రసాదాలు అందించేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా అన్నప్రసాద భవనంలో అధునాతనమైన శాస్త్ర, సాంకేతిక పద్ధతిలో కూరగాయలు, ముడి సరుకుల నిల్వ, పారిశుద్ధ్యము, ఆహార పదార్థాలను తనిఖీ చేసేందుకు నిపుణులైన అధికారులను నియమించడం, 10 – 15 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన అన్నపసాద తయారీ యంత్రాలను మార్చి కొత్త యంత్రాలను ఏర్పాటు చేయడం, పెరిగిన భక్తుల సంఖ్యకు అనుగుణంగా మార్పులు చేయవలసిన అవసరం ఉందన్నారు. అన్నప్రసాద విభాగంలో పనిచేస్తున్న సిబ్బందిని పెంచనున్నట్లు ఆయన చెప్పారు. ఇందుకోసం దేశంలోని ప్రముఖ చెఫ్‌లు, క్యాటరింగ్ నిపుణులతో ఏర్పాటు చేసిన కమిటీ సమగ్ర నివేదిక సమర్పించిందన్నారు. ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకోనున్నట్లు ఈవో వివరించారు. అన్నప్రసాద విభాగంలో టీటీడీ ఉద్యోగులు చాలా బాగా సేవలందిస్తున్నారని ఇఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నగదు జమకాక పోతే తమ దృష్టికి తీసుకురండి

**– మండల వ్యవసాయ అధికారి రమేష్**



**గూడూరు,జులై10(ఆంధ్రపత్రిక):**గూడూరు మండలంలోని రైతులు పీఎం కిసాన్ ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని లబ్ధి పొందుతూ ఏ కారణం చేతనైనా బ్యాంక్ ఖాతాలో నగదు జమకాక పోతే శుక్రవారం పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వెంట పొలం పట్టాదారు పాస్ బుక్ నకలు, ఆధార్ కార్డు నకలు బ్యాంక్ అకౌంట్ నకలు, తీసుకొని తమ కార్యాలయానికి రావాలన్నారు. ఈ అవకాశాన్ని రైతు లందరూ వినియోగించు కోవాలన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో

# ఫల సరుకులు పంపిణీ




**గూడూరు, జులై 10 (ఆంధ్రపత్రిక):**గూడూరు పట్టణంలోని రోటరీ భవనంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 26 మంది వృద్దులకు ఫల సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా క్లబ్ ఆధ్వర్యంలో ఫల సరుకులు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పధాన్ని అలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో, కార్యదర్శి జి.జి.నాయుడు, మాజీ అసిస్టెంట్ గవర్నర్లు దశరథరామిరెడ్డి,బి.శ్యామసుందరరావు, రవీంద్ర రెడ్డి,కిరణ్ చక్రవర్తి, రవికుమార్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పిన స్కూలు బస్సు

# తప్పిన పెను ప్రమాదం




**వి.కోట, జూలై 10(ఆంధ్రపత్రిక):** పట్టణంలోని ఓ ప్రముఖ కార్పోరేట్ ప్రవేట్ పాఠశాల బస్సు అదుపు తప్పడంతో త్రుటిలో ఘోరప్రమాదం తప్పింది. బుధవారం సాయంత్రం మండల పరిధిలోని కే.నక్కనపల్లి సమీపంలో మరో బస్సును అధిగమించే క్రమంలో 30 మంది విద్యార్థులు గల బస్సు పక్కకు వాలిందని స్థానికులు తెలిపారు. స్కూల్ బస్సులను పరీక్షిం చడంలో రవాణాశాఖ అధికారుల వైఫల్యం కారణంతోనే ఇంతటి ప్రమాదం జరిగిందని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. మరోవైపు బస్సు నడిపే సమయంలో డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు.

# గ్రామాలలో పారిశుధ్యం పనులు



**ఐరాల, జూలై 10 (ఆంధ్రపత్రిక):** ఐరాల మండలంలో అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని నాగం వాండ్లపల్లి, గుండ్లపల్లి, ముదిగోళం ,పి ఎర్రెపల్లి పంచాయతీలో గల గ్రామాల్లో రోడ్లకు ఇరువైపుల ఉన్నటువంటి పిచ్చి మొక్కలు మరియు పేడ దిబ్బలు డ్రైనేజీ కాలువలు,శుభ్ర చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని అందరూ పంచాయతీ కార్యదర్శులు మరియు సచి వాలయం సిబ్బంది మరియు గ్రీన్ అంబాసిడర్లులతో కలిసి పని చేయడం జరిగింది వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా గ్రామాల్లో పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్ర మంలో మండల అభివృద్ధి అధికారి డాక్టర్ వెంకటేష్ విస్తరణ అధికారి కుసుమ కుమారి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృధి చేస్తాం..



**హిందూపురం, జులై 10 (ఆంధ్రపత్రిక):** హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు మెడికల్ సూపరిటెండెంట్ రోహిల్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు తదితర అంశాలపై టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ జేఈ వెంకటస్వామి లతో కలిసి మెడికల్ సూపరిటెండెంట్ రోహిల్ కుమార్ వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్ని రకాలైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు తప్పనిసరిగా వారి వద్ద ఉన్న ఆరోగ్యశ్రీ కార్డు తీసుకొని వస్తే ఒక్క పైసా కూడా ఖర్చు లేకుండా శస్త్ర చికిత్సలు సైతం చేయడం జరుగుతుందన్నారు. ఆసుపత్రిలో అన్ని సేవలు ఉచితంగా ఇస్తామన్నారు. అయితే ఆసుపత్రిలోని కొన్ని విభాగాల్లో రోగుల నుంచి కొంతమంది డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రాథమిక సమాచారం ఉందన్నారు. ఎవరైనా అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులను అనవసరంగా ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేస్తే, రెఫర్ చేసిన వైద్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. రెఫర్ చేసిన రోగుల వివరాలను ప్రత్యేక బుక్ లో నమోదు చేసుకుని, వారికి ఫోన్ చేసి రెఫర్‌కు గల కారణాలు అడిగి తెలుసుకుంటామన్నారు. నిజమని తెలిస్తే అలాంటి వైద్యులకు వెంటనే షోకాజ్ నోటీసు ఇవ్వడమే కాకుండా వివరణ తీసుకోవడం జరుగుతుందన్నారు. సరైన వివరణ ఇవ్వకపోతే వారిపై చర్యలు తీసుకోవడానికి ఉన్నత అధికారులకు సిఫార్సు చేస్తామన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులను వైద్యులు వారు నిర్వహించే ఆసుపత్రులకు తీసుకు వెళితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి వెనకాడమన్నారు. సిటీ స్కాన్ సేవలు అందుబాటులో లేక చాలామంది రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఉన్నత అధికారులకు వివరించామని వారు సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం జరిగిందన్నారు. త్వరలో ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. కోవిడ్ సమయంలో ప్రభుత్వాల నుంచి వెంటిలేటర్లు రావడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 78 వెంటిలేటర్లు అందుబాటులో ఉన్నాయని, వీటి నిర్వహణ కోసం తగిన సిబ్బందిని నియమించాలని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. బాలకృష్ణ సహకారంతో తగిన సిబ్బందిని నియమించి వెంటిలేటర్లను సైతం అందుబాటులోకి తెస్తామన్నారు. ఇప్పటికే క్రిటికల్ కేర్ యూనిట్ పనులు ప్రారంభించడం జరిగిందని, పనులు పూర్తి అయిన వెంటనే ఈ యూనిట్‌ను సైతం ప్రారంభిస్తామన్నారు. దీంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని సైతం కాపాడుకోవడానికి సాధ్యమవుతుందన్నారు. ఈ ఎన్ టి విభాగానికి సంబంధించి మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ఈ సేవలను సైతం విస్తృతంగా చేపడతామన్నారు. దాతలను సంప్రదించగా పాలసముద్రం వద్ద ఉన్న ఎస్ ఎల్ ఎ పి సంస్థ వారు రూ. 28 లక్షలు విలువచేసే ఈ ఎన్ టి మైక్రో ఎండోస్కోపీ యంత్రం, మరో 12 లక్షలు విలువ చేసే 134 బెడ్లు, 74 మంచాలు, 1820 బెడ్ షీట్లు తదితర వాటిని అందించారన్నారు. ఇలాగే మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే మరిన్ని సేవలు విస్తరిస్తామన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. దీనికి స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని, ఆయన సహకారంతో మెరుగైన సేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకువస్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్ ఎం ఓ డేవిడ్ రాజు, ఇతర వైద్యులు, టిడిపి పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులతో

# ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



**ఎమ్మిగనూరు, జూలై 10(ఆంధ్రపత్రిక):** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం భవనం నందు బుదవారం ఏర్పాటు చేసిన మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొందరి చేతుల్లో ఇసుక రీచ్ లు ఉండి దోపిడీ చేశారన్నారు. ఇసుక మాఫియాతో ఇష్టా రాజ్యాంగ ఉన్న ఇసుకను సరళతరం చేస్తూ అన్ని రంగాల వారికి సులభతరంగా అందే విధంగా అందుబాటులో కి తెచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే ఘనత దక్కిందన్నారు.ఇసుక రీచ్ దగ్గర కేవలం టాక్స్ రూపంలో ఉన్న రూ 335/– లుఎక్సువేషన్ కాస్ట్ చెల్లించి ఇసుకను వినియోగదారుడు తెచ్చుకున్న వాహనంలో ఉచితంగా తీసుకుని పోవచ్చునన్నారు. కేవలం ఉచిత ఇసుకను రీచ్ నుండి వినియోగదారుడు వారి గమ్యస్థానానికి తీసుకుని పోవుటకు మాత్రం బాడుగను వినియోగదారుడు ఖర్చును పెట్టుకోవాల్సి వస్తుందన్నారు. ఉచిత ఇసుక ను వైసిపి నాయకులు అవాస్తవాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అలాగే పట్టణానికి శాశ్వత తాగు నీటి అవసరాల కోసం గాజులదిన్నె ప్రాజెక్టు నుండి అప్పటి టీడీపీ ప్రభుత్వంలో నిధులు తీసుకొని వస్తే, వాటిని గత వైసిపి ప్రభుత్వంలో దుర్వినియోగం చేసి గాజులదిన్నె ప్రాజెక్టును పనికిరాకుండా చేశారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేగా చంద్రబాబు ఆశీస్సులతో మళ్ళీ పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పట్టణం లోని శివన్నగర్ , మైనారిటీ కాలనీ, మిలట్రీ కాలనీ లలో కొంతమంది భూ ఆక్రమణదారులు అన్యాక్రాంతం అవుతున్న పట్టాలపై విచారణ చేయించి ఎంతటి వారైనా సరే బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేదల అస్థి పేదలకే చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నగర ప్రజలకు పరిశుభ్రమైన

# నీటిని సరఫరా చేయండి

ప్రతిరోజూ నీటి సాంద్రత పరీక్షలు
నిర్వహించండి
కమిషనర్ అదితి సింగ్



**తిరుపతి,జులై 10 (ఆంధ్రపత్రిక) :** తిరుపతి నగరంలో అన్ని ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు పరిశుభ్రమైన నీరు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. రోజువారీ తనిఖీల్లో భాగంగా బుధవారం మంగళం,అలిపిరి వద్ద గల వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌లను, మునిసిపల్ పార్కు, లీలా మహల్ సమీపంలో గల నీటి సరఫరా ట్యాంకులను ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. కళ్యాణి డ్యాం నుండి నీటి పంపింగ్ చేసి ఫిల్టర్ చేసి, ట్యాంకులను సరఫరా చేసే విధానాన్ని, అక్కడ నుండి నగరంలో నీటి సరఫరా విధానాన్ని ఇంజినీరింగ్ అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి రోజూ నీటి సాంద్రత పరీక్షలు తప్పకుండా నిర్వహించాలని అన్నారు. అలాగే అన్ని ట్యాంకులను నిర్ణీత సమయంలో శుభ్రం చేసి నీటిని నింపి సరఫరా చేయాలన్నారు. వీటన్నింటిని కూడా రికార్డ్ చేయాలని అన్నారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఎక్కడా కూడా నీరు కలుషితం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా త్రాగునీరు సరఫరా అయ్యే పైప్ లైన్ పక్కన డ్రెయినేజీ కాలువలు, పైప్ లైన్ లేకుండా చూడాలన్నారు. ట్యాంకుల్లో క్లోరినేషన్ సక్రమంగా జరిగేలా అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది, నీటి సరఫరా చేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఒక నిర్ణీత సమయంలో నగరంలో నీటి సరఫరా జరిగేలా చూడాలని అన్నారు. ఎక్కడైనా ప్రజలకు నీరు సకాలంలో సరఫరా కాలేదని తన దృష్టికి వస్తె అక్కడి అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనర్ సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, డి. ఈ.లు శ్రావణి, తేజస్విని, తదితరులు ఉన్నారు.

## స్వామివారి నిత్య అన్నదాన

# ట్రస్ట్‌కి 1,00,116/-విరాళం



**ఐరాల, జులై10 ఆంధ్రపత్రిక:** చిత్తూరు జిల్లా ఐరాల మండలంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్ట్‌కి విరాళం అందజేశారు. బుధవారం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నందు నిర్వహిస్తున్న నిత్య అన్నదాన ట్రస్ట్‌కి 1,00, 116 రూపాయలు విరాళము అందజేశారు. దాత పల్లేరు దినకర నాయుడు తవనం పల్లి మండలం కొండ రాజు కాలువ వాస్తవ్యులు ఆలయ అధికారులకు అందజేశారు. వీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపర్డెంట్ కోదండపాణి, టెంపర్ ఇన్స్పెక్టర్ విగ్నేష్, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సీఎం దృష్టికి పంచగ్రామాల భూసమస్య

## గురుకుల విద్యాలయం ఆకస్మిక తనిఖీ
## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, జులై 10 (ఆంధ్రపత్రిక):**రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సింహాచలం పంచగ్రామాల భూ సమస్యను విశాఖలో జరగబోయే సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సింహాచలం మహాత్మ జ్యోతిబా పూలే సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని గంటా శ్రీనివాసరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలోని వంటగది, భోజనశాలలో పరిస్థితులను చూశారు. విద్యార్థులకు వడ్డించే అన్నం, పప్పు, రసం, మజ్జిగ వంటి వంట పదార్థాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం రుచి బాగున్నా, మెనూలో పేర్కొన్న విధంగా పదార్థాలు పెట్టకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. వంకాయ కూర మెనూలో రాసి, ఆనపకాయ వండడం లాంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. వచ్చే నెలలో మరోసారి వస్తానని, నిర్వహణలో ఉన్న లోటుపాట్లను సరి చేసుకుని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందని, తగినంత మంది ఉపాధ్యాయులు లేకుండా నాణ్యమైన విద్యను అందించడం సాధ్యం కాదని అందుకే మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి సంతకం చేశారని తెలిపారు. వెనకబడిన తరగతుల వారి అభ్యున్నతి కోసం స్వర్గీయ నందమూరి



తారకరామారావు ప్రారంభించిన గురుకుల విద్యాలయాలు అత్యద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని ఈ తరహా 106 విద్యాలయాల్లో 40 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, అధ్వాన్న స్థితిలో ఉన్న ఈ విద్యాలయానికి 2014-19 మధ్య మానవవనరుల శాఖ మంత్రిగా రూ.25 కోట్లు మంజూరు చేసి, సౌకర్యాలను మెరుగుపరిచామని గుర్తు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చిక్కాల విజయ్ బాబు, కోరాడ రాజబాబు, స్థానిక వార్డు సభ్యుడు పి.వి.నరసింహం, పార్టీ వార్డు అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పది లక్షలతో కళ్యాణ్ మండపం రిపేర్లకు శంకుస్థాపన



**అనకాపల్లి, జూలై 10 (ఆంధ్రపత్రిక):**తుమ్మపాల మేజర్ గ్రామ పంచాయతీ ఇందిరానగర్ (ఎస్సీ కాలనీ)లో కళ్యాణ్ మండపము ఉంది ఈ కళ్యాణ్ మండపం శిథిలా వ్యవస్థలో ఉంది మరియు ప్లంబింగ్ లేదు, వాటర్ సప్లై లేదు త్రాగునీరు లేదు వాటర్ ట్యాంక్ లేదు సీలింగు లేదు లావెట్రీస్ లేవు ఏ సౌకర్యాలు లేవు ఇవన్నీ రిపేర్లు చేయుటకు (రీనోవేషన్ వర్క్స్) గౌరవ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు ద్వారా 10 లక్షలు రూపాయలు మండల గ్రాంట్ మం జూరు చేసి ఉన్నారు ఈ నిధులు ఎలక్షన్ ముందు రావడం వలన ఎలక్షన్ కోడ్ వల్ల చేయలేకపోయి నాము గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు ఆధ్వర్యంలో భూమి పూజ జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, సభ రిజిస్టర్ బంగారు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ వద్దాది భారతి అశోక్, వార్డు మెంబర్లు రవ్వ భవాని శ్రీను, తత్ర సత్య రావు ముత్యాల అప్పారావు, కోన గాంధీ, కోనా దుర్గ, కసింకోట అప్పల కొండ, బంగారు పోతురాజు, బంగారు అప్పారావు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.




## వర్కర్స్‌ను గవర్నమెంట్ ఉద్యోగులుగా గుర్తించాలి

**కె.కోటపాడు, జులై 10 (ఆంధ్రపత్రిక):** స్కీం వర్కర్లలందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సి.ఐ.టి.యు.అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ఆర్.శంకరరావు డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త కోర్కెలు దినం (డిమాండ్స్ డే) సందర్భంగా అంగన్వాడి వర్కర్స్, యానిమేటర్స్, ఆశా కార్యకర్తలు తమ డిమాండ్స్ నెరవేర్చాలని కోరుతూ ఇక్కడి ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్టుసిడిపిఒ మంగతాయారు, డిప్యూటీ తహశీల్దార్ డి.రమేష్ బాబు, ఐకెపి ఎ.పి.ఎం.లక్ష్మికి వేర్వేరుగా "సిటు" నాయకుల ద్వారా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అంగన్వాడి వర్క్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శేషు మాట్లాడుతూ కనీస వేతనాలు రూ.26,000లు చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు గండి నాయనబాబు మాట్లాడుతూ రాజకీయ వేధింపులు ఆపాలని విజ్ఞప్తి చేశారు. మండల ప్రజా సంఘాల కన్వీనరు యర్రా దేవుడు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందరికీ వర్తింప చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమాల్లో అంగన్వాడీ యూనియన్ నాయకులు కుమారి, భవానీ, సాయిలక్ష్మీ, కార్యకర్తలు రమా, గౌతమి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## పోతనవలసలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు

**కె.కోటపాడు, జులై 10 (ఆంధ్రపత్రిక):** ఒళ్ళంత దద్దుర్లు, నొప్పులతోపాటు జ్వరం డెంగ్యూ లక్షణాలు, అలాగే విపరీతంగా తలబాధ, కీళ్ళ,ఎముకల నొప్పులు, తీవ్రమైన జ్వరం చికున్ గున్యా లక్షణాలు కావచ్చని మండలంలోని లంకవానిపాలెం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ జావ్వాది సన్యాసిరావు (చిన్న) అన్నారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా మండలంలోని పోతనవలస గ్రామంలో పి.హెచ్.సి. వైద్యాధికారిణి డాక్టరు శైలజసురేష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ



నిర్వహించారు. అలాగే ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ డెంగ్యూ, చికెన్ గున్యా జ్వరాలకు కారకమైన దోమల నుండి రక్షణయే ఉత్తమ మార్గం అని అన్నారు. ఇళ్ళు, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే డయేరియా రాకుండా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని హెచ్.ఎస్.సన్యాసిరావు సూచించారు. ఈ కార్యక్రమాల్లో హెల్త్ అసిస్టెంట్ రెడ్డి గంగాధర్, ఎ.ఎన్.ఎం. రాము,ఆశ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలులో హెల్మెట్ ధరించండి

### వాహన దారులు ప్రాణాలకు రక్షణ




**అనకాపల్లి,జూలై 10 (ఆంధ్రపత్రిక):**పట్టణం, జూలై 10. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, అనకాపల్లి 10వ అదనపు జిల్లా జడ్జిఎన్.శ్రీవిద్య, XII ఎం.ఎంకోర్టు మెజిస్ట్రేట్ బి.వి.విజయలక్ష్మి, XI ఏ.ఎం.ఎం కోర్టు మెజిస్ట్రేట్ ఏ.రమేష్ వారి ఆధ్వర్యంలో అనకాపల్లి కోర్టు కాంప్లెక్స్ నుండి రింగ్ రోడ్ వరకు తిరిగి కోర్ట్ కాంప్లెక్స్ ప్లకార్డులతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోర్టుకు సమర్పించిన యాక్షిడెంట్ డేటా ఆధారంగా ఎపీలో 3703 కేసులలో 3042 మంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలలో చనిపోయారని వీరందరూ కేవలం హెల్మెట్ దరించకపోవడం వలన ఇంతమంది పౌరులు చనిపోయారని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రజలు ప్రమాదల తీవ్రత గుర్తించి ముఖ్యంగా యువత, విద్యార్దులు ద్విచక్ర వాహనంపై వెళుతున్నప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించి, సురక్షితంగా ఇంటికి చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు, అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శంకర రావు, పట్టణ నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే విద్యార్థుల ప్రగతి



**అనకాపల్లి,జూలై 10 (ఆంధ్రపత్రిక):**గవరపాలెం 81వ డివిజన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశాలతో విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు మల్ల సురేంద్ర, కొణతాల అప్పలరాజు, విల్లూరి హరి చేతుల మీదుగా విద్యార్థులు తల్లిదండ్రుల సమక్షంలో స్టూడెంట్స్‌కి అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర మాట్లాడుతూ విద్యతోనే విద్యార్థుల ప్రగతికీ, భవితకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఉన్నతమైన చదువుతోనే విద్యార్థులు ప్రగతి సాధించగలరని అందువల్ల ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా, పాఠశాలకు రావాలని, మనం భవిష్యత్తు లక్ష్యాలను సాధించుకోగలమని, తద్వారా సమాజంలో ఉన్నతమైన స్థానంలో నిలిచేందుకు విద్య ఎంతో తోడ్పాటు నిస్తుందని, సమాజంలో ఏ ప్రాంతానికి వెళ్లిన వారి అభిప్రాయాలను భావాలను అర్థం చేసుకొని వ్యక్తిగత ఎదుగుదలకు చదువు ఎంతో ఉపయోగపడుతుందని, గత ప్రభుత్వంలో చదువుతున్న విద్యార్థి ఇంటికి ఒక్కరికే అమ్మ ఒడి సొమ్ము ఇచ్చే వారిని, నేడు కూటమి ప్రభుత్వం అమ్మకు వందనం కార్యక్రమం ద్వారా ఇంట్లో చదువుతున్న పిల్లలు అందరికీ తల్లులు ఖాతాలో సొమ్ము జమ చేయడం జరుగుతుందని, విద్యార్థులకు బ్యాగ్, షూ, టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్, బెల్ట్, అన్నీ కలిసిన కిట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ తులసి మేడం, వెంకట్ మాస్టర్, కూటమి నాయకులు పీలా రాముడు, కాండ్రేగుల జోగేంద్ర, పొలమరశెట్టి చందు, పెంటకోట శివరాం, బుద్ధ భూలోక నాయుడు, పిడి ప్రసాద్, బుద్ధ జోగు నాయుడు, జొన్నాడ సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం



**వేపాడ, జూలై 10 (ఆంధ్రపత్రిక):**మండల కేంద్రంలో గల వెలుగు సమాఖ్య కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి అలాగే మండల సమాఖ్య సిబ్బందికి బుధవారం ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన పలు కృత్యాలను చేసి చూపించారు.ఇందులో భాగంగా బీజామృతం తయారీ విధానం, దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. విత్తనాలు వేసే ముందు విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేయాలని తెలిపారు.విత్తన శుద్ధి వల్ల పంటకు హానికరమైన తెగుళ్ళు సోకవని తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతుకు కలిగే మేలును వివరిస్తూ గ్రామాల్లో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఎల్ ప్రకాష్,ఆర్టీవో హం సుందర్, ఆర్.వై.ఎస్.ఎస్ రమాప్రభ, వెలుగు కోఆర్డినే టర్ ఆదయ్య, ఏపీఎం వెంకట్రావు, మండల సమైక్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి,ఎన్. ఎప్.ఏ.శంకర్,మాష్టర్ ట్రైనర్ సన్యాసమ్మ, ఈశ్వర్, యూనిట్ ఇన్చార్జ్ రాము, నారా యణ మ్మ, ఈశ్వరమ్మ, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజున రెండు వందల మొక్కలతో ఆరోగ్యప్రద వనం ఏర్పాటు

**వేపాడ, జూలై 10 (ఆంధ్రపత్రిక):**గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో)స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెదఖండేపల్లి రహదారిలో గల శ్రీ గురు వానప్రస్థంలో పుట్టిన రోజున పది మొక్కలు నాటుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు.బొబ్బిలి లాస్య శ్రీ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని టెక్నో విలేజ్ వ్యవస్థాపకుడు చదరం గణేష్ ప్రారంభించారు. కొబ్బరి,మామిడి, పనస,చింత, నేరేడు, పారిజాతం మొదలగు ఫల, పుష్ప,వృక్ష జాతి రెండు వందల మొక్కలను జీవ వైవిధ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ తో పాటు ఆరోగ్య ప్రద వనం ఏర్పాటు లక్ష్యంగా నాటారు. ఆరోగ్యానికి, ఆధ్యాత్మిక సాధనకు సమీప భవిష్యత్తులో ఇటువంటి సామాజిక వనాలు ఎంతగానో ఉపయోగపడతాయని, పుట్టినరోజున పది మొక్కలు నాటడాన్ని సాంప్రదాయంగా అందరమూ పాటిద్దామని జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ అన్నారు. కార్యక్రమంలో సిమ్ డైరెక్టర్




వై.విజయలక్ష్మి, బి.హృషీకేశ్, మాజీ వార్డు సభ్యుడు బొబ్బిలి అప్పారావు, ఇంటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరము ఆధ్యాత్మిక సంస్థ సేవకు ఐదువేల రూపాయలను వి.నాగేశ్వరరావుకు విరాళంగా అందజేశారు.

## కార్మికుల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో డిమాండ్స్ డే




**అనకాపల్లి. జూలై 10 (ఆంధ్రపత్రిక):**కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై సిఐటియు అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా డిమాండ్స్ డే. (కోర్కెల దినం) ఈరోజు అనకాపల్లి ఆర్డిఓ కార్యాలయం వద్ద జరిగింది. కార్మికులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్లపై నినదించారు. ఈ డిమాండ్స్ డే ఆందోళన సందర్భంగా ఆర్డీవో ఆఫీస్ వద్ద సిఐటియు జిల్లా కోశాధికారి వి.వి. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకరరావు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు కనీస వేతనాలతో పాటు బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మి నెంట్ చేయాలని కోరారు. ముఠా కార్మికులకు సమగ్ర చట్టంతో పాటు పెన్షన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. వెలుగు వివోఏలకు కాల్ పరిమిత సర్కులర్ రద్దు చేసి రాజకీయ వేధింపులు చేయొద్దని డిమాండ్ చేశారు. దేశంలో మూడో సారి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపడం ప్రారంభించిందని ఇప్పటికే మొబైల్ రీచార్జ్ లను విపరీ తంగా పెంచిదన్నారు. న్యాయ చట్టాలను తెచ్చి సామాన్య లకు ముఖ్యంగా రవాణా రంగ కార్మికులకు గొడ్డలిపెట్టుగా మారిందన్నారు. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ విధానాలకు స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఠా కార్మిక సంఘం నాయకులు బీసెంట్ అప్పారావు కే.అప్పారావు పంచాయతీ కార్మికులు యూనియన్ నాయకులు ఎం.అప్పలరాజు చెన్నారావు సంధ్య వివోఎల్ యూనియన్ నాయకులు మల్ల లక్ష్మి రాము బిల్డింగ్ యూనియన్ నాయకులు లక్ష్మణ్ శంకర్రావు నాయకుడు పరమేశ్వరరావు తదితరులు నాయకత్వం వహించారు అనంతరం ఆర్డీవో చిన్నికృష్ణకి తమ డిమాండ్ల పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ డిమాండ్ పత్రాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తామని ఆర్డిఓ చిన్ని కృష్ణ నాయకులు తెలియజేశారు.




వృక్ష సంయుత వ్యవసాయంను ప్రోత్సాహిస్తున్న

## ఐటీసీ బంగారు భవిష్యత్తు

**ఎటపాక, జూలై 10 (ఆంధ్రపత్రిక):**అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్మీపురం గ్రామంలోని రైతులకు వృక్ష సంయుత వ్యవసాయం పట్ల రైతులకు అవగాహన కల్పిస్తూ ఉన్న భూమిలో ఏక పంటకు బదులుగా రెండు పంటలను పండించుకుంటే రెండు పంటల నుండి ఆదాయం పొందవచ్చు అని వివరిస్తూ జామాయిల్ మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ వృక్ష సంయుత వ్యవసాయం వలన ఏక కాలంలో ద్వి పంటల నుండీ ఫలసాయం పొందవచ్చు తద్వారా రైతుకు అధిక ఆదాయాలు వస్తాయి అవి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సొసైటీ పర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ సతీష్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గణేష్ కమ్యూనిటీ ఆర్గనైజర్స్ నాగేశ్వరరావు, రాజాక్ రావు మరియు రైతులు వాసంశెట్టి కిట్టయ్య పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై హోంగార్డు మృతి

### - సంతాపం తెలిపిన సహచర ఉద్యోగులు



**వేపాడ, జూలై 10 (ఆంధ్రపత్రిక):**మండలంలోని బొద్దాం గ్రామానికి చెందిన హెూంగార్డు గిడుతూరి వెంకటసత్యం(48)బుధవారం ఉదయం ఇంటివద్ద విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు.కొత్తవలస పోలీస్ స్టేషన్లో దిశా వాహనం డ్రైవరుగా పనిచేస్తున్న హెూంగార్డు వెంకట సత్యం విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలను కోల్పోవడంతో పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎస్.కోట ఏరియా ఆస్పత్రికి తరలించారు.పోస్టు మార్టం అనంతరం మృతదేహాన్ని మృతుడి కుటుంబానికి అప్పగించగా బొద్దాం గ్రామంలో అంత్యక్రియలు నిర్వ హించారు. మృతుడికి భార్య పార్వతి, బాబు, పాప ఉన్నారు.కాగా మృతుడి కుటుంబాన్ని ఎస్. కోట రూరల్ సి.ఐ ఉపేంద్ర,హెడ్ క్వార్టర్స్ నుంచి ఏ.ఆర్ ఎస్సై తదితరులు గ్రామానికి విచ్చేసి పరామర్శించి ఓదార్చారు.ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమాన్ని బాధిత కుటుంబానికి తెలియజేశారు.

## స్టూడెంట్స్ కిట్స్‌ను సద్వినియోగపర్చుకోవాలి

### - వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు



**వేపాడ, జూలై 10 (ఆంధ్రపత్రిక):**విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అందిస్తున్న స్టూడెంట్స్ కిట్స్ ను సద్వినియోగ పార్చుకోవాలని వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు కోరారు.మండలంలోని ఆకుల సీతంపేట ప్రాథమిక పాఠశాలలో బుదవారం స్టూడెంట్స్ కిట్స్ ను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కారు బడుల్లో ఉపాధ్యాయులు గునాత్మక విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దడంలో విశేష కృషి చేస్తున్నారన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రవేట్ స్కూళ్లకు పంపించకుండా సర్కారు బడులకే పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకరి రమణమ్మ, మాజీ సర్పంచ్ మంచిన అప్పలసూరి,ఉపసర్పంచ్ పెంటారావు గ్రామ పెద్దలు కోలా ఈశ్వరరావు, అప్పల సత్యం, పాఠశాల ఉపాధ్యాయులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థకు గురైన రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



**అనకాపల్లి, జూలై 10 (ఆంధ్రపత్రిక):**నక్కపల్లి కమ్యూనిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో సిపిటాక్సిం ఇంజిక్షన్ వికటించి తీవ్రమైన అస్వస్థకు గురైన 23 మంది రోగులక మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు డిమాండ్ చేశారు. అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను బుధవారం ఉదయం సిపిఎం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెల్కెన్ బాటిల్ ఇంజెక్షన్ చేసిన తరువాత ఒకే రకమైన తీవ్రమైన చలి జ్వరంతో పాటు వనుకు కూడిన లక్షణంతో బాధపడి అస్వస్థకు గురైన రోగులను అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి మంగళవారం రాత్రి తరలించారు. నక్కపల్లి ఆసుపత్రిలో రోగులకు చేసిన ఇంజెక్షన్ సెల్కెన్ బాటిల్స్ వినియోగాన్ని తక్షణమే నిలిపివేసి వాటి పనితీరుపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వాటి పనితీరుపై డ్రగ్ ఇన్‌స్పెక్షన్ చేసి నివేదిక వచ్చే వరకు వాటి వినియోగాన్ని ఆపాలని కోరారు. రోగులు పూర్తిస్థాయి ఆరోగ్యస్థులు అయ్యేవరకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతంలో అతిసార, డయోరియా జ్వరాలతో బాధపడుతున్న రోగుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నాయి. సబ్ సెంటర్స్ స్థాయిలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని, జిల్లా అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.

# శ్రద్ధాంజలి



## క్రీ. శే. వల్లభదాసు రాఘవరావు గారు

జననం
28-6-1956

మరణం
29-06-2024

మంచితనానికి మారుపేరుగా కల్మషం ఎరుగని మంచి మనసుతో ఆప్యాయత,
అనురాగాలతో ఎల్లప్పుడూ ఎదుటివారి మొహంలో చిరునవ్వులు పూయిస్తూ..
అందరి హృదయాలలో నిలిచిన మీరు భౌతికంగా మా నుండి దూరమైన మీ మధురస్మృతులు మా మదిలో సదా పదిలం..

**మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ....**

### కుటుంబ సభ్యులు....

భార్య : వల్లభదాసు దుర్గ
కొడుకులు : వల్లభదాసు కిరణ్‌కుమార్ - కోడలు : మహాలక్ష్మి - మనవరాళ్లు
: వల్లభదాసు పవన్ కుమార్- కోడలు : అనూష - మనవళ్లు
అన్నయ్య : వల్లభదాసు దుర్గారావు - వదిన : సత్యవతి
కొడుకు : ప్రతాప్ - కోడలు : ఉష
మరదలు : వల్లభదాసు వాణి కొడుకు : కళ్యాణ్ - కోడలు : లావణ్య
కొడుకు : హరీష్ - కోడలు : బబిత
తమ్ముడు : వల్లభదాసు మాధవరావు - మరదలు : విజయలక్ష్మి కొడుకు : కిరణ్‌కుమార్ కోడలు : హిమబిందు
కూతురు : సాయి సుప్రియ
బావ : దండాబత్తుల రాంబాబు - చెల్లెలు : కనకదుర్గ
బావ : రావుల ప్రసాద్ చెల్లెలు : శ్రీలత
అక్కలు : పసుపులేటి కుమారి - యిప్పే శారద
భావమరుదులు, మేనల్లుళ్లు, మేనకోడళ్లు, మనవళ్లు, మనవరాళ్లు

**పెద్దకర్మ : 11-7-2024**
**నవత ట్రాన్స్‌పోర్ట్ రోడ్డు, కానూరు, విజయవాడ - 7**

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com